వాణిజ్య గత వారంరోజుల పై ఔషధాల

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

13-9-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 226 పేజీలు: 10+4 వెల: 6.50



రూ. 25 వేల కోట్ల ట్రేడింగ్ స్కాం.. నటి అరెస్టు 5

63% వీక్షకులు కమలా హ్యారిస్‌కే మద్దతు 7


# 'విస్తరణ' లేనట్లేనా?



## ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన సిఎం రేవంత్

## కెసి వేణుగోపాల్‌తో చర్చలు, తుది నిర్ణయాలు వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్12:** రాష్ట్రమంత్రివర్గ విస్తరణ ఉంటుందని ఆశించిన ఎమ్మెల్యేలకు నిరాశే మిగిలింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లినప్పుడల్లా మంత్రివర్గ విస్తరణ చర్చ ఉంటుందని పలువురు నేతలు భావించినప్పటికీ ఉత్తి అంశంగానే మారింది. రాష్ట్ర కేబినెట్ విస్తరణ చేస్తే మంత్రి పదవి ఆశించి రాని ఎమ్మెల్యేల నుంచి అసంతృప్తి వ్యక్తం అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. దీంతో అధిష్ఠానం కూడా మంత్రివర్గ విస్తరణపై తొందర పడటం లేదని తెలుస్తోంది. ఆశించిన వారిని సంతృప్తి పరచలేమని, ఇంకొంత కాలం ఆగుదామని ఢిల్లీ పెద్దలు సిఎం రేవంత్‌కు సూచిస్తున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీలో పర్యటించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను కలిశారు. రాష్ట్ర రాజకీయాలు, మంత్రివర్గ విస్తరణ వంటి పలు అంశాలపై చర్చించి నప్పటికీ ఏ నిర్ణయం తీసుకోలేదు. వర్షాలు,వరదలపైనా ఇరువురు మాట్లాడుకున్నట్లు తెలిసింది. కేసీ వేణుగోపాల్‌తో భేటీ అనంతరం రేవంత్‌రెడ్డి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాతో భేటీఅవ్వాలని మొదట భావించినప్పటికీ, అప్పాయింట్‌మెంట్ కుదరకపోవడంతో ఆయన కలువ లేదు. సాయంత్రం తిరిగి హైదరాబాద్‌కు చేరుకున్నారు. మరోవైపు మంత్రివర్గంలో స్థానం కోసం ఎఐసిసి కోటా కింద మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి,మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు, మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్,చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామితో పాటు మరికొంత మంది ఎమ్మెల్యేలు పోటీ పడుతున్నారు. అయితే ఆరు మంత్రి పదవులు భర్తీచేసే అవకాశం ఉన్నా,నాలుగు మాత్రమే ఇప్పుడు >>2

### కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలపై కెసిఆర్ కుటుంబం

## సమాధానం చెప్పాలి

### ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో సిఎం రేవంత్ చిట్‌చాట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్12:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో గురువారం బిజీబిజీగా గడిపారు. ఈ సందర్భంగా ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో ఆయన చిట్‌చాట్ చేశారు. రాష్ట్రంలో చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలపై మాట్లాడారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్ పదవి ప్రతిపక్షానికే ఇచ్చామని, అసెంబ్లీ చివరి రోజు బిఆర్ఎస్ సభ్యుల సంఖ్యను ప్రకటించిందని, 38మందిగా ప్రకటించినప్పుడు ఆ పార్టీ ఎందుకు అభ్యంతరం చెప్పలేదని ప్రశ్నించారు. పిఏసి కమిటీ ఛైర్మన్ పోస్టును తాము ప్రతిపక్షానికే ఇచ్చామన్నారురర. బిఆర్ఎస్ హయాంలో కాంగ్రెస్ ప్రతిపక్షంగా ఉంటే కాంగ్రెస్‌కు కాకుండా ఎంఐఎంకు పిఏసీ ఛైర్మన్ ఎలా ఇచ్చారని, 2019 నుంచి అక్బరుద్దీన్ పిఏసి ఛైర్మన్‌గా ఎలా ఉంటారు? అని ప్రశ్నించారు. బతకడానికి వచ్చినోళ్ల ఓట్లు కావాలి కానీ,వాళ్లకు టిక్కెట్లుఇవ్వొద్దా? అనిఅడిగారు. బతకడానికి వచ్చినోళ్లు అని అరికెపూడి గాంధీని >>2



## మార్క్సిస్టు మేధావి, సిపిఎం అగ్రనేత

# ఏచూరి ఇకలేరు

### అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఎయిమ్స్‌లో కన్నుమూత

పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా చిరకాలం సేవలు

**రాజ్యసభ సభ్యునిగా, ఆర్థికవేత్తగా బహుముఖ ప్రశంసలందుకున్న నేత**

ఎయిమ్స్‌కు అప్పగించనున్న ఏచూరి భౌతికకాయం

ప్రధాన మంత్రి మోడీ, సిఎం మమత, పలువురు కేంద్ర మంత్రుల సంతాపం

**హైదరాబాద్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** సీనియర్ రాజకీయ నేత, మార్క్సిస్టు యోధుడిగా పేరున్న భారతకమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సీపీఐఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి కన్నుమూశారు. గత కొద్ది రోజులుగా ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్‌తో ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఏచూరి గురువారం మధ్యాహ్నం 3.15 మరణించారు. 72 సంవత్సరాల సీతారాం ఏచూరి విద్యార్థి నాయకుడి నుంచి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎదిగారు. చిన్నప్పటి నుంచి ప్రశ్నించేతత్వం ఉన్న ఏచూరి విద్యార్థి దశలో భారత విద్యార్థి ఫెడరేషన్‌లో చేరి విద్యార్థి నాయకుడిగా ఎదిగారు. ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడిగా, జాతీయ కార్యదర్శిగా పనిచేశారు. ఎస్ఎఫ్ఐలో పచేస్తున్న క్రమంలోనే సీపీఎం పార్టీలో చేరిన ఏచూరి అంచలంచెలుగా ఎదుగుతూ కేంద్ర కమిటీ సభ్యుడిగా, పొలిట్‌బ్యూరో సభ్యుడిగా.. >>2

## త్వరలో విద్యుత్ మోత!



### యూనిట్‌కు 50 పైసల నుంచి రూపాయి పెంపు!

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** తెలంగాణలో హెచ్‌టి (హైటెన్షన్) విద్యుత్‌కు సంబంధించి చార్జీలు త్వరలో పెరగనున్నాయి. హెటి కేటగిరీని బట్టి యూనిట్‌కు 50 పైసల నుండి 1 రూపాయి వరకూ పెరిగే అవకాశాలు ఉన్నాయి. అయితే గృహాలు, పరిశ్రమలు, వాణిజ్యం, వ్యవసాయ తదితర వాటికి వినియోగించే లో టెన్షన్ (ఎల్‌టి) విద్యుత్‌కు మాత్రం చార్జీల పెంపు లేదు. ఈ మేరకు వీటికి సంబంధించి విద్యుత్ పంపిణీ సంస్థలు చేసిన ప్రతిపాదనలను రాష్ట్ర సర్కార్ కూడా ఆమోదించినట్లు తెలియవచ్చింది. ఇంత వరకూ హెచ్‌టి కింద 11, 33, 132 కేవీతో పాటు, ఆపై సామర్థ్యం కలిగిన విద్యుత్ వినియోగానికి గాను మూడు రకాలుగా వేర్వేరు చార్జీలు వసూలు చేస్తున్నాయి. వీటిని రెండు కేటగిరీలుగా అంటే 33, 132 కేవీ, ఆపై సామర్థ్యం కలిగిన విద్యుత్ వినియోగానికి గాను 11 కేవీ చార్జీలతో సమానంగా పెంచనున్నాయి. ఈ నేపథ్యంలో 33 కేవీ కేటగిరీ విద్యుత్ వినియోగంపై 50 పైసలు, 132 కేవీ, ఆపై సామర్థ్యం కలిగిన వినియోగానికి యూనిట్‌కు రూపాయి పెంచనుంది. ఈ హెచ్‌టి కేటగిరీ కింద విద్యుత్ వినియోగించే వాటిల్లో రైల్వే, బస్ స్టేషన్లు, ఎయిర్ పోర్టులు, కోళ్ల ఫారాలు, సాధారణ పరిశ్రమలు తదితరాలు ఉన్నాయి.



### ఆసియా పసిఫిక్ సభ్యదేశాల ఛైర్మన్‌గా

## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12:** ఆసియా పసిఫిక్ సభ్యదేశాల ఛైర్మన్‌గా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఎన్నికయ్యారు. ఢిల్లీలో జరుగుతున్న రెండవ ఆసియా, పసిఫిక్ మంత్రుల స్థాయి సదస్సులో ఆయన ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. రామ్మోహన్ నాయుడి పేరును సింగపూర్ ప్రతిపాదించగా భూటాన్ బలపరిచింది. మిగతా సభ్యదేశాలన్నీ ఆమోదం తెలపడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం తరఫున దక్కిన ఈ గౌరవాన్ని తాను బాధ్యతగా స్వీకరిస్తానని పేర్కొన్నారు. విమానయానరంగాన్ని సాధారణ ప్రజలకు మరింత అందు బాటులోకి తీసుకురావడంతో పాటు సభ్యదేశాల మధ్య రాకపోకలను సులభతరం చేసేందుకు తనవంతు కృషి చేస్తానని చెప్పారు.

# హక్కుల్ని హరిస్తున్న కేంద్రం

### రాష్ట్రాల అభివృద్ధి, సంక్షేమాన్ని అడ్డుకుంటోంది..

**సెస్, సర్ ఛార్జీల నుంచి రాష్ట్రాలకు కూడా వాటా ఇవ్వాలి**

**కేరళలో ఆర్థిక మంత్రుల సమావేశంలో డిప్యూటీ సిఎం భట్టి**



తిరువనంతపురం ఆర్థికమంత్రుల సమావేశంలో కేరళ సిఎం పినరయితో డి.సిఎం భట్టి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్12:** రాష్ట్రాల సమూహమే యూనియన్ అనే సహకార సమాఖ్య స్ఫూర్తిని కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని,రాజ్యాంగం ప్రకారం రాష్ట్రాలకు లభించే హక్కుల్ని హరిస్తున్నదని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్థికంగా రాష్ట్రాలకు అన్యాయం చేయడమే కాకుండా వాటి అభివృద్ధిని,సంక్షేమాన్ని అడ్డుకునేలా వ్యవహరిస్తున్నదని,ఇది పురోభివృద్ధికి ప్రతిబంధకంగా మారిందన్నారు. కేరళలోని తిరువనంతపురంలో గురువారం జరిగిన విపక్ష పాలిత రాష్ట్రాల ఆర్థిక మంత్రుల కాంక్లేవ్‌కు హాజరైన తెలంగాణ డిప్యూటీ సిఎం (ఆర్థిక మంత్రి) మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ... కేంద్రానికి రాష్ట్రానికి మధ్య ఆర్థిక సంబంధాలు టెక్నికల్ అంశం మాత్రమే కాదని, సమానత్వం,స్వయం ప్రతిపత్తి,సమర్థత సూత్రాల ప్రాతిపదికన రాజ్యాంగ స్ఫూర్తిని అమలు చేయడమని అన్నారు. ఈ సూత్రాలను పాటించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని, ఫెడరల్ స్ట్రక్చర్‌కు విఘాతం కలిగిస్తున్నదని,రాష్ట్రాల అభివృద్ధిని అడ్డుకుంటున్నదని,అంతిమంగా రాష్ట్రాల మధ్య అనైక్యతకు,అసమానతకు కారణమవుతున్నదని ఆరోపించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వాటి పరిధిలో బలంగా ఉండాలన్నది రాజ్యాంగ మౌలిక సూత్రమని,రాష్ట్రాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకునే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కేంద్ర అధికారాలను పరిమితం చేశారని డిప్యూటీ సిఎం గుర్తు చేశారు. రాష్ట్రాలకు స్వయంప్రతిపత్తి ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారని నొక్కి చెప్పారు. అది విఫలమైతే రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం చేయడానికి దారి తీస్తుందని గుర్తు చేశారు. ఇప్పుడు రాష్ట్రాల ఆర్థిక అధికారాలను కేంద్రం కబ్జా చేయడంతో అవసరమైనన్ని నిధుల్లేక అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతున్నదని వివరించారు. కేంద్రానికి రాష్ట్రాలు వసూలు చేసి ఇస్తున్న పన్నుల్లో 13వ ఫైనాన్స్ కమిషన్ సమయానికి 32శాతం >>2

### ఎస్సీ వర్గీకరణపై

## ఉత్తమ్ కమిటీ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్12:** ఎస్సీ వర్గీకరణ విషయంలో ఇటీవల సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. వర్గీకరణపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి కో-ఛైర్మన్‌గా మంత్రి దామోదర రాజనర్సింహ వ్యవహరించనున్నారు. సభ్యులుగా ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు,రావాణా,బీసీ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క,ఎంపీ మల్లు రవి ఉంటారు. ఎస్సీ వర్గీకరణ విషయంతో ముడిపడి ఉన్న అంశాలను ఈ కమిట అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నది.ఈ నివేదికను పరిశీలించాక వర్గీకరణ విషయంలో ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకోనున్నది.

# కామాంధునికి ఉరిశిక్ష



### గత సంవత్సరం ఐదేళ్ల బాలికపై అత్యాచారం, హత్య చేసిన మేస్త్రీ గఫాఫర్

### 27 యేళ్ల తరువాత సంగారెడ్డి జిల్లాలో మరణ శిక్ష

**పటాన్‌చెరు, సెప్టెంబర్12 ప్రభాతవార్త:** మైనర్ బాలిక అత్యాచారం, హత్య కేసులో నిందితుడికి మరణ శిక్ష పడింది. 27 సంవత్సరాల తరువాత జిల్లాలో మరణ శిక్ష విధించడం ఇదే తొలిసారి. ఈ మేరకు గురువారం జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ వివరాలు వెల్లడించారు. బీడీఎల్ భానూర్ పోలీస్ స్టేషన్ ఫిర్యాదిదారు చింతల శ్రీనివాసరావు ఆదిత్రి కన్‌స్ట్రక్షన్ కంపెనీలో లేబర్ మేస్త్రీగా పనిచేస్తున్నాడు. ఇతని వద్ద పనిచేసే శంకర్, అతని భార్య ఉమాదేవిలను తేదీ 16-10-2023 రోజును చైతన్య కంపెనీ లోకి పనికి పంపించగా వీరి మనుమరాలు వీరి మనుమరాలు (5 సంవత్సరాలు)ను సెక్యూరిటీ గార్డ్ వద్ద ఉంచి, చైతన్య కంపెనీ లోనికి పనికి వెళ్లాగా. వీరి లేబర్ రూమ్ ప్రక్క రూమ్‌లో ఉండే, నేరస్థుగడు గఫాఫర్ తేదీ 16-10-2023 నాడు పనికి వెళ్లకుడా మద్యం సేవించి తిరుగుతుండగా సుమారు 11 గంటల సమయంలో >>2



### వైద్య ఆరోగ్య శాఖలో

## 4000 పోస్టులు

### ఈ నెలలోనే నోటిఫికేషన్లు

**హైదరాబాద్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా వైద్య, ఆరోగ్య శాఖలో ఈనెలలోనే దాదాపు 4 వేల పోస్టుల భర్తీకి సంబంధించి నోటిఫికేషన్లు విడుదల చేయనున్నారు. వైద్య శాఖలోని స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫారాసిస్టుల పోస్టులకు సెప్టెంబర్ నెలలో నోటిఫికేషన్లు విడుదల చేస్తామని ప్రభుత్వం గతంలో ప్రకటించింది.ఈ పోస్టుల భర్తీకి సంబంధించి ఇప్పటికే ఆర్థిక శాఖ ఆమోదముద్ర లభించింది. దీంతో 2030 మంది స్టాఫ్ నర్సు పోస్టుల భర్తీకి పది రోజుల్లో నోటిఫికేషన్ వెలువడనుంది. అలాగే, ఈ నెలాఖరుకల్లా ఫార్మాసిస్టుల సెలక్షన్‌కు సంబంధించి కూడా నోటిఫికేషన్ విడుదల కానుంది. ఇదిలా ఉండగా, 1284 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్ ఇప్పటికే వెలువడగా ఈనెల 21 నుంచి అక్టోబర్ 5 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. దరఖాస్తుల్లో ఏమైనా పొరపాట్లు ఉంటే అక్టోబర్ 5 న ఉంచి 7వ తేదీ మధ్య ఎడిట్ చేసుకునే అవకాశం కల్పించారు. నవంబరు 10న (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్) సీబీటీ పద్దతిలో పరీక్ష నిర్వహిస్తారు. కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ వారికి వెయిటేజ్ లభించనుంది. అయితే, వారు ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేసిన అనుభవం ఉన్నట్లు ధృవపత్రాన్ని జత చేయాల్సి ఉంటుంది. అలాగే, అభ్యర్థులు తెలంగాణ పారా మెడికల్ బోర్డులో తమ విద్యార్హత పత్రాలను రిజిస్ట్రేషన్ చేసుకోవడం తప్పటినసరిగా నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. ప్రజారోగ్య శాఖ సంచాలకుల విభాగంలో అత్యధికంగా 1088 పోస్టులు భర్తీ కానున్నాయి.



కౌశిక్‌రెడ్డి నివాసం లోపలికి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

### సవాళ్లు.. ప్రతి సవాళ్లు

# దాడులు..

## గాంధీ X కౌశిక్

### రణరంగంగా శేరిలింగంపల్లి



**ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి చేసిన ఎమ్మెల్యే గాంధీ వర్గీయులు, అరెస్టు**

**పగిలిన ఇంటి అద్దాలు - పరస్పరం కోడిగుడ్లు, టమాటాలతో దాడి**

**బిఆర్ఎస్ భవన్ వద్ద మహిళా కాంగ్రెస్ ధర్నా**

**హైదరాబాద్ (గచ్చిబౌలి), సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే ఆరెకపూడిగాంధీని తెలంగాణ ప్రజా పద్దుల కమిటీ(పిఏసి) ఛైర్మన్‌గా రాష్ట్ర ప్రభుత్వం నియమించడంతో మొదలైన మాటల యుద్ధం ఇళ్ల మీద దాడులకు దారి >>7

హరీష్ ఆందోళన, అరెస్టు 3



గురువారం హైదరాబాద్‌లో డిజిపి జితేందర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందిస్తున్న 'వార్త' సిఎండి గిరీష్ కుమార్ సంఘీ

### కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలపై కెసిఆర్ కుటుంబం

# సమాధానం చెప్పాలి

>> ఉద్దేశించి కౌశిక్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు సరికాదని హితవు పలికారు. కౌశిక్‌రెడ్డి మాటలపై కెసిఆర్ కుటుంబం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పార్టీ ఫిరాయింపులపై చట్టం కఠినంగా ఉంటే మంచిదేనని, కోర్టుల నిర్ణయాలు తమకే మేలు చేస్తాయని పేర్కొన్నారు. తమ ఎమ్మెల్యేలు చేజారకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం బలంగానే ఉంటుందని రేవంత్‌రెడ్డి అన్నారు. మా ప్రభుత్వాన్ని కూల్చుతామంటేనే ఫిరాయింపులు మొదలయ్యాయని, ఫిరాయింపులపై కోరు ఏ ఆదేశాలు ఇచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వ స్థిరత్వానికి ఇది మంచిదేనన్నారు. ఇదిలా ఉండగా, జర్నలిస్టుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలకు ఢిల్లీ తెలుగు జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు. సిఎంతో జరిగిన ఆత్మీయ సమావేశంలో పాత్రికేయుల ఇండ్లు, హెల్త్‌కార్డ్స్, అక్రిడేషన్ల గురించి చర్చించారు. ముఖ్యంగా తెలంగాణ మీడియా అకాడమీకి రూ.10 కోట్లు ప్రకటించినందుకు జర్నలిస్టుల ప్రతినిధి బృందం హర్షం వ్యక్తం చేసింది. జర్నలిస్టుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని సిఎం పునరుద్ఘాటించారు. జర్నలిస్టుల సంక్షేమం, భద్రత కోసం తగిన చర్యలు తీసుకుంటామని సిఎం హామీ ఇచ్చారు. వ్యవస్థలో జర్నలిస్టులు కీలకమని, బాధ్యతాయుతమైన రిపోర్టింగ్‌కు తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# 'విస్తరణ' లేనట్లేనా?

>> భర్తీ చేసే యోచన ఉందని ఇటీవల ప్రచారం అయినప్పటికీ, ఇప్పుడు ఆ ప్రతిపాదనను కూడా వాయిదా వేసినట్లు సమాచారం. ఒకటి మైనారిటీల కోసం పక్కన పెడుతున్న రాష్ట్ర నాయకత్వం, మరొకటి కూడా పక్కన పెడుతున్నట్లు పార్టీ వర్గాలతు పేర్కొన్నాయి. కాగా, టిపిసిసి అధ్యక్షుడిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన మహేశ్‌కుమార్‌గౌడ్‌ను ఎంపిక చేసిన నేపథ్యంలో కేబినెట్ విస్తరణలో బీసీ సామాజిక వర్గానికి ఒక్కరికే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. టీపిసిసి అధ్యక్ష పదవి తర్వాత కీలక పోస్టులలో ఒక ఓసీ,, మైనారిటీ, ఎస్సీ, ఎస్టీలకు పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ లభించే అవకాశం ఉందని అంటున్నారు. విశ్వసీనయ వర్గాల సమాచారం మేరకు భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. మధుయాష్కీ, బలరం నాయక్‌లలో ఒకరికి వర్కింగ్ ప్రెసిడెంట్ లభించే అవకాశం ఉందని అంటున్నారు.

# అగ్రనేత ఏచూరి ఇకలేరు

>> చివరికి పార్టీ అత్యున్నత పదవి అయిన జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 2015లో సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఏచూరి.. మరణించే వరకు అదే పదవిలో కొనసాగారు. ఏచూరి పార్థివ దేహాన్ని ఈ నెల 14న ఢిల్లీలోని పార్టీ జాతీయ కార్యాలయం ఏకేజీ భవన్‌లో ప్రజల సందర్శనార్థం ఉంచనున్నారు. అనంతరం ఆయన దేహాన్ని పరిశోధనల కోసం ఎయిమ్స్ ఆసుపత్రికి అందజేయనున్నారు. సీతారాం ఏచూరి పార్థివ దేహానికి అంత్య క్రియలు ఉండవని పార్టీ ప్రకటించింది.

**1952లో చెన్నైలో పుట్టిన ఏచూరి..**

సీతారాం ఏచూరి 1952, ఆగస్టు 12న చెన్నైలో జన్మించారు. ఆయన తండ్రి సర్వేశ్వర సోమయాజుల ఏచూరి .. తల్లి కల్పకం ఏచూరి, తండ్రి ఆర్‌టీసీలో ఇంజనీర్‌గా పనిచేయగా.. తల్లి ప్రభుత్వ ఉద్యోగిగా చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన మోహన్ కందా ఐఏఎస్ సీతారాం ఏచూరి మేనమామ. ఏచూరి బాల్యం హైదరాబాద్‌లోనే కొనసాగింది. హైదరాబాద్‌లోని ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో మెట్రిక్యులేషన్‌ను పూర్తి చేశారు ఏచూరి, అనంతరం 1970 ఢిల్లీ వెళ్లి అక్కడి ప్రెసిడెంట్స్ ఎస్టేట్ స్కూల్‌లో చేరి.. సీబీఎస్‌సీ హయ్యర్ సెకండరీ పరీక్షల్లో జాతీయస్థాయిలో ర్యాంకర్‌గా నిలిచారు. ఆ తరువాత సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో అర్థశాస్త్రంలో బీఏను పూర్తి చేసిన ఏచూరి .. అక్కడి నుంచి ఎంఏ చదవడానికి జేఎన్‌యూలో చేరారు. పీహెచ్‌డీలో చేరినప్పటికీ ఎమర్జెన్సీ సమయంలో అతను అరెస్టు కావడంతో.. పీహెచ్‌డీని పూర్తి చేయలేకపోయారు సీతారాం ఏచూరి.

**1974లో ఎస్ఎఫ్ఐలో చేరిక**

భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ)లో 1974లో చేరి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. 1975లో జేఎన్‌యూలో జరిగిన విద్యార్థి ఎన్నికల్లో విజయం సాధించారు. వరసుగా మూడుసార్లు జేఎన్‌యూ విద్యార్థి సంఘం ఎన్నికల్లో అధ్యక్షుడిగా విజయం సాధించారు. ఈ సమయంలోనే సీపీఎం పార్టీ సిద్ధాంతాలకి ఆకర్షితుడైన ఏచూరి సీపీఎం పార్టీలో సభ్యత్వం తీసుకున్నారు. ఎస్ఎఫ్ఐలో చేరిన ఏచూరి అంచెలంచెలుగా ఎదుగుతూ జాతీయ అధ్యక్షుడిగా ఆ తరువాత జాతీయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. సీపీఎంలో కొనసాగుతున్న సీతారం ఏచూరి 1984లో పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. అనంతరం 8 సంవత్సరాల తరువాత 1992లో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులుగా ఎన్నికయ్యారు. 2015లో విశాఖపట్నంలో జరిగిన 21వ జాతీయ మహాసభల్లో జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. మరణించే వరకు ఆయన పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. 2005 నుంచి 17 వరకు 12 సంవత్సరాలపాటు అంటే రెండు దఫాలు పశ్చిమబెంగాల్ నుంచి రాజ్యసభ్యుడిగా కొనసాగారు.

**ఏచూరి కుటుంబం..**

సీతారం ఏచూరి మొదటి భార్య వీణా మంజుదార్ కూతరు ఇంద్రాణి మంజుదార్. వారికి ఇద్దరు సంతానం. ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. కుమారుడు ఆశిష్ 2021లో కొవిడ్‌తో మరణించాడు. రెండో భార్య సీమా చిస్తి. గతంలో ఆమె బీబీసీ హిందీ ఢిల్లీ ఎడిటర్‌గా పనిచేశారు. కుమార్తె ప్రొఫెసర్‌గా పనిచేస్తుండగా.. ఒక కుమారుడు జర్నలిస్టుగా కొనసాగుతున్నారు.

**ప్రజా సమస్యలే ఏజెండాగా..**

పుట్టిన సామాజికవర్గానికి కాకుండా తాను నమ్ముకున్న శ్రామిక వర్గానికి నిత్య అండగా నిలబడ్డారు సీతారాం ఏచూరి. ఎప్పుడు పేద ప్రజల తరపునే ఉంటూ .. తన జీవిత కాలం పేదల సమస్యల పరిష్కారానికి అంకితమిచ్చారు. ప్రజా సమస్యలతోపాటు.. ఇతర అంశాలపై పార్లమెంట్‌లోనూ తన గళం విప్పారు సీతారాం ఏచూరి. 2005 నుంచి 2017 వరకు 12 సంవత్సరాల పాటు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు. 1996లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం హయాంలో కామన్ మినిమమ్ ప్రోగ్రామ్(సీఎంపీ)ని రూపొందించడంలో ఏచూరి మాజీ కేంద్ర మంత్రి పి చిదంబరంతో కలిసి కీలకంగా వ్యవహారించారు. ఈ సమయంలో ఉపాధి హామీ పథకం ప్రారంభమైంది. ఆ తరువాత 2004లో యునైటెడ్ ప్రొగ్రెసివ్ అలయన్స్(యూపీఏ) సంకీర్ణ ప్రభుత్వం నిర్మాణంలోనూ సీతారాం ఏచూరి కీలక పాత్ర పోషించారు. సీతారాం ఏచూరి 8 బాషల్లో అనర్ఘళంగా మాట్లాడగలరు.

**ఏయిమ్స్‌కి ఏచూరి పార్థివ దేహం..**

సీపీఐఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి పార్థివ దేహాన్ని ఈ నెల 14న పార్టీ జాతీయ కార్యాలయం ఏకే గోపాలన్ భవన్‌లో ప్రజల సందర్శనార్థం ఉంచనున్నారు. ఉదయం 11 గంగటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రజల సందర్శనార్థం ఉంచుతారు. అనంతరం ఏచూరి కోరిక మేరకు ఆయన భౌతిక కాయాన్ని వైద్య పరిశోధనల నిమిత్తం ఏయిమ్స్‌కి అప్పగించనున్నారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి మరణంతో పార్టీ వారం రోజులపాటు సంతాప దినాలుగా నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిసింది. వారం రోజులపాటు సంతాప సూచకంగా పార్టీ ఆఫీసుల్లో ఎర్ర జెండానను అవనతం చేయాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది.

# కామాంధునికి ఉరిశిక్ష

>> సెక్యూరిటీ గార్డ్ వద్ద పాప కనిపించగా అట్టి పాప తనకు తెలిసిన పాప అని కూల్‌డ్రింగ్ తాగించి తీసుకొని వస్తానని చెప్పి తీసుకొని మద్యం కలిపిన కూల్ డ్రింగ్ త్రాగించి పత్తి చేనులోకి తీసుకెళ్లి పాపపై అత్యాచారం చేసి ఎవరికైనా చెబుతుందేమోనన్న ఉద్దేశంతో పాపను చంపేశాడు. తరువాత పాపను అక్కడు వదిలేసి తాను అక్కడి నుండి వచ్చేసినట్లు తెలిపారు. పాపను కిడ్నాప్ చేసి, అత్యాచారం చేసి చంపివేసిన గఫాఫర్‌పై తగు చర్య గురించి దరఖాస్తు చేయగా కేసు నమోదు చేసిన అప్పటి ఎస్‌హెచ్‌వో రవీందర్‌రెడ్డి ఇన్స్‌పెక్టర్ కేసు నమోదు చేయగా, దర్యాప్తు పూర్తి చేయగా ఎస్సీ, ఎస్టీ సెక్షన్ నందు ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసిన డీఎస్పీ పురుషోత్తమ్‌రెడ్డి ఛార్జిషీట్ దాఖలు చేయగా కేసు పూర్వాపరాలను విన్న గౌరవ స్పెషల్ పోక్సో జడ్జి జయంతి నిందితునికి చనిపోయేంత వరకు ఉరి తీయాలని తీర్పునిచ్చారు. బాధితురాలలి రక్తసంబంధీకులకు 10 లక్షల నష్టపరిహారం ఇవ్వాల్సిందిగా న్యాయస్థానం ఆదేశించడం జరిగింది. ఈ కేసును ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించి హైకోర్టుకు వెళ్లి స్పీడ్ ట్రయల్ గురించి అనుమతి తీసుకొని కేవలం 11 నెలల్లో నిందితుడికి ఉరి శిక్ష పడేలా చేయడం జరిగింది.

నిందితుడు గఫాఫర్ (56), సికిందర్ తాలుక, జమోయి జిల్లా బీహార్ రాష్ట్రానికి చెందినవాడు. నిందితునికి శిక్ష పడేలా కృషి చేసిన అధికారులు అదనపు ఎస్పీ సంజీవరావు, అశోక్, అప్పటి ఎస్‌హెచ్‌వో రవీందర్‌రెడ్డి ఇన్స్‌పెక్టర్, బీడీఎల్ భానూర్, ఇన్వెస్టిగేషన్ అధికారులు పురుషోత్తంరెడ్డి, పీపీలు అనంతరావు కులకర్ణి, కృష్ణ, భరోసా లీగల్ సపోర్ట్ పర్సన్ సౌజన్య, కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ వెంకటేశ్వర్లు, రఫీక్, సీతా, నాయక్, కోర్టు లైజనింగ్ అధికారి కె. సత్యనారాయణ ఎస్ఐ, డీసీఆర్‌బీ ఇన్స్‌పెక్టర్ రమేష్‌లను ఎస్పీ అభినందించారు.

## వారం - వర్జ్యం

తేది : 13-09-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం,
దశమి రా.10.30
పూర్వాషాఢ రా.9.35
వర్జ్యం : ఉ.7.21-8.56
దు.ఉ.8.31-9.20 (2) మ.12.37-1.26
శుభసమయం : ఉ.6.00-6.40,
సా.5.30-6.30
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. వివాదాలకు దూరంగా వుండండి.

**వృషభం :** వృత్తి వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైనా పట్టుదలతో ముందుకుసాగుతారు.

**మిథునం:** భూముల క్రయవిక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు. ప్రముఖుల కలయిక.

**కర్కాటకం :** ఆర్థిక వ్యవహారాలలో ఆచితూచి ముందుకు సాగండి. రుణాలు కొంతవరకు తీరుతాయి.

**సింహం:** మిత్రులనుండి విలువైన సమాచారం అందుకొంటారు. పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**కన్య :** స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు. సంఘంలో కీర్తి ప్రతిష్ఠలు పెరుగుతాయి.

**తుల :** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆశ్చర్యంకలిగిస్తుంది. ముఖ్య కార్యక్రమాలు సకాలంలో పూర్తి.

**వృశ్చికం:** ఎదురుచూస్తున్న విధంగా ఒక మంచి అవకాశం లభిస్తుంది. సద్వినియోగం చేసుకోండి.

**ధనుస్సు:** రాజకీయ, సాంకేతిక రంగాలలోని వారికి విదేశీపర్యటనలు వుంటాయి. ధనలాభం.

**మకరం:** గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపందాలుస్తాయి. వృత్తి-వ్యాపారాలలో లాభాలుపొందుతారు.

**కుంభం:** జీవితభాగస్వామి సలహాతో కీలక నిర్ణయాలు తీసుకొంటారు. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

**మీనం :** దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరటచెందుతారు. ముఖ్యమైన పనుల సకాలంలో పూర్తిచేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 12/09/2024
M.R.P. ₹.2/-

THE GOVERNMENT OF BODOLAND
Results of 12/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:11
1st Prize Rs.100000/- 180576
2nd Prize Rs.7000/- 15983
3rd Prize Rs.3500/-
18665 31452 62238 71933 74573
75484 75639 89225 90928 91527
4th Prize Rs.200/-
1087 1266 2696 3305 4068
6744 7349 8229 9094 9704
5th Prize Rs.100/-
0504 4547 4635 4832 6017
6049 6768 7377 8204 9993
6th Prize Rs.50/-
0168 1740 4092 6267 7562 8971
0444 1758 4153 6285 7566 9031
0585 2073 4361 6383 7596 9206
0597 2366 4790 6441 7688 9236
0628 2369 4987 6446 7731 9338
0639 2513 5039 6463 7817 9402
0763 2515 5147 6464 7922 9413
0810 2520 5178 6611 7944 9477
0837 2655 5194 6800 8143 9498
0906 2846 5203 6865 8200 9504
0931 3587 5264 6875 8254 9607
1177 3595 5339 6903 8281 9737
1359 3635 5474 7053 8435 9763
1382 3679 5738 7185 8503 9916
1532 3785 5870 7223 8561 9932
1552 3817 5905 7336 8714
1701 3978 6146 7387 8919

SINGAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 852628
2nd Prize Rs.7000/- 61861
3rd Prize Rs.3500/-
14749 19562 29483 45959 56294
57195 59985 63673 74782 85477
4th Prize Rs.200/-
0368 0724 0837 0959 1623
5584 6589 8881 9541 9855
5th Prize Rs.100/-
3185 4443 4871 5445 6465
7611 8655 8953 9177 9727
6th Prize Rs.50/-
0004 1409 3588 5336 7149 8285
0060 1525 3620 5345 7165 8329
0074 1578 3676 5389 7237 8348
0128 1737 3719 5522 7266 8355
0150 1969 3720 5710 7287 8392
0231 2062 3821 5836 7386 8731
0277 2336 4149 5927 7487 9022
0295 2386 4185 6002 7491 9059
0511 2444 4348 6084 7550 9088
0523 2448 4418 6269 7555 9119
0621 2509 4523 6407 7648 9324
0696 2753 4532 6697 7666 9549
1056 2766 4541 6812 7887 9691
1207 2832 4704 6887 7958 9904
1251 2890 4837 6944 8005 9963
1257 3013 5086 6988 8031
1292 3576 5176 7112 8213

ABBLE SERIES Dr No:11
1st Prize Rs.100000/- 671146
2nd Prize Rs.7000/- 52703
3rd Prize Rs.3500/-
02324 09626 13413 17750 33157
33750 47403 54506 70660 77315
4th Prize Rs.200/-
0588 1851 2641 3323 3958
4085 7688 8009 8308 9963
5th Prize Rs.100/-
0087 1081 1223 4751 5094
6469 7083 7578 7824 9479
6th Prize Rs.50/-
0180 1766 3831 5803 7364 8993
0221 1800 3844 6318 7534 9009
0247 1995 3860 6355 7547 9020
0307 2392 3996 6413 7551 9039
0419 2579 4078 6563 7562 9059
0662 2590 4209 6631 7579 9161
0745 2671 4215 6765 7779 9186
0997 2753 4342 6792 8062 9199
0999 2755 4463 6817 8142 9385
1030 2821 4504 6840 8202 9401
1071 3125 4629 6880 8208 9564
1085 3145 5177 7066 8263 9574
1335 3301 5290 7070 8340 9745
1399 3374 5407 7182 8640 9773
1446 3429 5470 7267 8900 9981
1602 3440 5545 7281 8928
1729 3674 5663 7328 8933

NALLANERAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 777256
2nd Prize Rs.7000/- 60339
3rd Prize Rs.3500/-
45369 60646 60725 64375 68430
71226 88221 89474 89837 92534
4th Prize Rs.200/-
0627 2261 3300 5197 5968
6761 8041 8675 8842 9859
5th Prize Rs.100/-
0249 0296 0635 1822 1943
4071 4852 6742 6803 7274
6th Prize Rs.50/-
0032 1254 3398 5341 7317 8272
0109 1287 3400 5539 7378 8276
0248 1398 3408 5542 7399 8426
0574 1445 3503 5853 7419 8471
0601 1730 3521 6008 7540 8508
0656 1872 3524 6131 7580 8612
0746 2338 3664 6256 7624 8690
0765 2372 3707 6436 7644 8878
0860 2462 4115 6522 7734 8937
0902 2593 4160 6542 7752 9216
0917 2600 4392 6607 7763 9381
0970 2700 4674 6709 7815 9534
1067 2799 4683 6858 7927 9577
1090 2849 4765 7166 7982 9824
1119 2859 4904 7170 8051 9931
1184 3120 5115 7179 8160
1200 3385 5211 7202 8166

KUIL SERIES Dr No:11
1st Prize Rs.100000/- 451966
2nd Prize Rs.7000/- 76457
3rd Prize Rs.3500/-
00630 00960 05794 21094 23930
71519 80923 88354 94602 99004
4th Prize Rs.200/-
0369 1259 1369 2545 2811
3449 4806 5892 8189 8573
5th Prize Rs.100/-
0809 0860 3547 4453 4536
6983 7351 7642 8152 9818
6th Prize Rs.50/-
0010 1958 4422 5300 6688 8436
0199 2193 4493 5447 6829 8523
0204 2335 4494 5593 6936 8665
0470 2820 4592 5735 7259 8744
0478 2863 4612 5838 7300 8817
0539 2984 4722 5883 7589 8860
0771 3090 4793 5988 7625 8871
0943 3118 4851 6055 7630 8949
1029 3332 4885 6138 7792 9361
1046 3334 4887 6153 7798 9378
1172 3506 4902 6166 7864 9438
1185 3534 4911 6192 7880 9462
1502 3573 4946 6219 8125 9635
1514 3699 5033 6493 8228 9640
1622 4087 5055 6613 8250 9877
1647 4127 5108 6619 8254
1767 4369 5157 6637 8421

ROSA SERIES Dr No:11
1st Prize Rs.100000/- 438973
2nd Prize Rs.7000/- 60684
3rd Prize Rs.3500/-
02644 02848 03852 16290 29136
29552 38968 45966 53646 92485
4th Prize Rs.200/-
1867 2390 3244 5280 5551
6546 6621 8498 8582 9183
5th Prize Rs.100/-
0567 0786 0907 1537 4297
5002 5567 6937 8402 8694
6th Prize Rs.50/-
0359 1878 3150 5353 7079 8663
0438 1879 3194 5367 7110 8754
0459 1943 3337 5394 7132 8758
0498 2014 3342 5440 7176 8875
0570 2095 3399 5611 7185 8942
0593 2146 3488 6008 7209 9027
0725 2147 3664 6057 7523 9122
0972 2358 3760 6329 7662 9135
0987 2387 3809 6566 7708 9252
0992 2458 4127 6579 7741 9349
1065 2486 4372 6588 7857 9408
1145 2803 4704 6604 7924 9460
1298 2839 4855 6891 7996 9474
1536 2869 4920 6924 8136 9527
1605 2897 5079 7015 8186 9550
1681 2913 5278 7023 8465
1769 3092 5295 7046 8640

KUMARAN SERIES Dr No:11
1st Prize Rs.100000/- 127415
2nd Prize Rs.7000/- 49449
3rd Prize Rs.3500/-
02263 18952 26845 28195 30234
35949 48449 50150 67139 97841
4th Prize Rs.200/-
0991 2887 3544 5532 5888
6427 6515 6536 8159 8180
5th Prize Rs.100/-
0316 2205 3033 4789 7255
8111 8173 8240 8791 9364
6th Prize Rs.50/-
0005 2331 3744 5735 6871 8416
0036 2411 3797 5790 6982 8792
0093 2490 3982 5890 6983 8818
0658 2520 4003 5924 7159 8883
0702 2867 4129 6013 7170 9091
0732 3122 4202 6061 7198 9126
1164 3126 4510 6306 7247 9249
1263 3170 4735 6378 7297 9314
1337 3179 4893 6468 7316 9383
1530 3231 4971 6483 7537 9437
1634 3275 5176 6555 7759 9542
1689 3315 5322 6563 7978 9569
1747 3321 5539 6584 8060 9625
1868 3342 5546 6656 8118 9659
1931 3505 5614 6672 8132 9720
2027 3592 5677 6777 8142
2081 3741 5690 6836 8385

VISHNU SERIES Dr No:11
1st Prize Rs.100000/- 858160
2nd Prize Rs.7000/- 05721
3rd Prize Rs.3500/-
02985 07559 12961 30835 32275
33216 40268 65083 83427 97840
4th Prize Rs.200/-
0303 0398 0494 1337 2026
2028 3054 3293 4000 9851
5th Prize Rs.100/-
0465 2771 3283 6526 6555
6784 8179 8614 8845 9016
6th Prize Rs.50/-
0622 2301 4241 5676 7653 9066
0669 2318 4315 5901 7774 9086
0673 2397 4401 6186 7846 9129
0930 2567 4408 6207 7938 9340
1175 2788 4624 6379 8114 9346
1312 2861 4636 6596 8231 9399
1348 2986 4780 6645 8246 9433
1435 3026 4811 6708 8350 9454
1570 3212 4833 6744 8390 9473
1669 3269 4866 6959 8474 9590
1740 3356 4876 6995 8515 9603
1813 3545 5224 7033 8758 9604
1856 3550 5288 7242 8778 9640
1884 3635 5396 7286 8810 9732
1954 3675 5473 7311 8873 9952
2005 3844 5516 7382 8926
2266 4031 5593 7446 8932

DEAR SERIES Dr No:11
1st Prize Rs.100000/- 927804
2nd Prize Rs.7000/- 80030
3rd Prize Rs.3500/-
04852 08530 08602 21166 40829
43869 46349 47104 72707 81288
4th Prize Rs.200/-
0130 1344 3499 5316 5529
6041 6347 6616 8553 8971
5th Prize Rs.100/-
0698 0941 2346 4459 4492
5158 7684 7796 8317 9854
6th Prize Rs.50/-
0044 1722 3825 5302 7453 9059
0078 2190 3834 5468 7599 9073
0142 2193 4228 5535 7696 9161
0176 2337 4244 5563 7717 9240
0313 2405 4326 5805 7865 9300
0315 2595 4404 5891 8001 9329
0525 2718 4514 5918 8112 9394
0583 2812 4554 6247 8259 9633
0595 2957 4590 6274 8408 9667
0695 3008 4676 6557 8606 9721
0715 3281 4681 6803 8617 9858
0812 3312 4708 6838 8728 9859
1114 3331 4777 7140 8737 9871
1168 3364 4808 7152 8805 9899
1289 3470 4934 7173 8907 9977
1615 3504 5000 7232 8966
1634 3738 5070 7335 9004

THANGAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 886321
2nd Prize Rs.7000/- 56044
3rd Prize Rs.3500/-
15967 18220 47166 57619 59642
79300 81581 84972 87211 95790
4th Prize Rs.200/-
1107 1617 1803 2095 3695
4590 4845 8254 8291 9288
5th Prize Rs.100/-
0603 2158 3117 3479 5785
5890 6130 6605 9158 9575
6th Prize Rs.50/-
0004 1345 2107 4128 6106 7641
0248 1388 2244 4441 6352 7782
0342 1389 2375 4469 6440 7852
0346 1532 2381 4533 6462 8230
0484 1615 2385 4732 6492 8233
0511 1616 2724 4736 6502 8310
0550 1623 2875 4857 6599 8338
0702 1693 3045 4990 6643 8400
0775 1698 3113 5271 6680 8537
0843 1779 3367 5305 6683 8875
0857 1793 3502 5308 6773 8960
0990 1859 3561 5575 6884 9233
1056 1898 3562 5730 6914 9620
1098 1899 3710 5779 7052 9964
1162 2032 3776 5780 7328 9991
1227 2084 3862 5873 7607
1236 2096 3983 5924 7621

SWARNALAXMI SERIES Dr No:11
1st Prize Rs.100000/- 281950
2nd Prize Rs.7000/- 57474
3rd Prize Rs.3500/-
13184 24336 35168 46321 46800
68297 79347 79758 81216 92901
4th Prize Rs.200/-
0753 1738 2650 3528 4082
4760 5384 6008 6558 7553
5th Prize Rs.100/-
0181 2481 2829 6175 6194
6423 6761 7561 7712 7912
6th Prize Rs.50/-
0047 2204 3609 4889 7128 8408
0050 2327 3610 4999 7180 8467
0110 2427 3813 5011 7299 8473
0204 2450 3913 5020 7460 8618
0233 2497 3956 5022 7542 8687
0296 2766 3980 5166 7722 8841
0440 2889 4109 5389 7746 9104
0509 2902 4244 5421 7747 9159
0556 3008 4562 5693 7763 9225
0608 3118 4595 5719 7802 9498
0840 3205 4603 5784 7824 9684
1150 3234 4610 6161 7852 9808
1276 3303 4615 6220 7873 9811
1279 3332 4664 6502 8048 9857
1327 3404 4707 6662 8215 9944
1965 3465 4829 6925 8361
2060 3535 4862 7032 8365

LION SERIES Dr No:11
1st Prize Rs.100000/- 178695
2nd Prize Rs.7000/- 91788
3rd Prize Rs.3500/-
12300 23358 34446 45309 56334
56717 67738 78947 89882 91352
4th Prize Rs.200/-
0897 0899 1396 2433 3298
5515 5662 8009 8779 9926
5th Prize Rs.100/-
1327 1342 3183 3406 4037
4736 5089 5443 7273 9229
6th Prize Rs.50/-
0177 1511 3767 5073 6849 8089
0185 1542 3853 5082 6898 8250
0291 1657 3875 5450 6900 8253
0339 1745 3948 5499 6994 8275
0378 1777 3978 5527 7017 8327
0687 1860 4011 5542 7023 8352
0716 2086 4139 5689 7107 8608
0764 2332 4317 5766 7175 8865
0959 2428 4344 6012 7202 8924
1148 2527 4376 6041 7249 9032
1255 2572 4399 6288 7361 9109
1260 2754 4450 6324 7519 9423
1309 2755 4657 6399 7622 9628
1330 2827 4704 6600 7750 9787
1398 2939 4757 6626 7829 9916
1429 3018 4785 6834 7845
1449 3707 5062 6847 8039

# ఎమ్మెల్యే గాంధీ, ముగ్గురు కార్పొరేటర్లు సహా 30 మందిపై కేసు



గురువారం కౌశిక్‌రెడ్డి ఆందోళన చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ మద్దతుదారులు

### కౌశిక్‌రెడ్డి ఇంటి మీద దాడిపై కేసు నమోదు చేసిన గచ్చిబౌలి పోలీసులు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడికి పాల్పడిన వారిపై గచ్చిబౌలి పోలీసులు కేసులు నమోదు చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీతో పాటు ముగ్గురు కార్పొరేటర్లు సహా మొత్తం 30మంది మీద గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు.

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి నివాసం ఉంటున్న కెఎంఆర్ లక్సురియాలోకి అక్రమంగా ప్రవేశించడం, ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటి మీద దాడి చేయడం వంటి ఘటనలపై పోలీసులు సుమోటోగా ఎఫ్ఐఆర్ నెంబరు 1392/2024 కేసు నేమోదు చేయగా, సాయంత్రం పాడి కౌశిక్‌రెడ్డి పిర్యాదు మీద ఎఫ్ఐఆర్ నెంబరు 1393/2024 కేసు నమోదు చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్, ఆల్విన్ కాలనీ కార్పొరేటర్ డి.వెంకటేష్‌గౌడ్, నాయకులు బి.గౌతంగౌడ్, రాంపల్లి వెంకటేష్, జి.రాములు, నరేష్, మేళ్ల శివ, రాధిక, మంజుల, చంద్రిక గౌడ్, అష్రఫ్, రఘునాథ్‌రెడ్డి, మోహన్‌గౌడ్ తదితరులతో పాటు మరికొందరిపై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు.

మొత్తం 60నుంచి 70మంది అక్రమంగా కెఎంఆర్ లక్సురియా విల్లాల పరిధిలోకి ప్రవేశించారని, కౌశిక్‌రెడ్డి ఇంటి మీద దాడి చేశారని ఎఫ్ఐఆర్‌లో పొందుపరిచారు. వీరి మీద నూతన చట్టం బిఎన్ఎస్ సెక్షన్లు 189, 191(2), 191(3), 61, 132, 329, 333, 324(4), 324(5), 351(2), రెడ్‌విత్ 190ల కింద కేసులు నమోదు చేశారు. ఈ మేరకు దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# హక్కుల్ని హరిస్తున్న కేంద్రం

>> మాత్రమే రాష్ట్రాలకు డివొల్యూషన్(పన్నుల వాటా)లో అందేవని, 14వ ఆర్థిక సంఘం దీన్ని 42శాతంకి పెంచడం ద్వారా కాస్త వెసులుబాటు లభించిందన్నారు. కానీ పూర్తి స్థాయిలో న్యాయం లభించడం లేదని, ఆ 10శాతం పెంపుతో వాస్తవికమైన నిధులు రాష్ట్రాలకు అందడం లేదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం సెస్, సర్‌చార్జీల పేరుతో వసూళ్లు చేస్తున్నదని, ఇలా సమకూరిన ఆదాయంలో రాష్ట్రాలకు ఎలాంటి వాటా ఉండటం లేదని, మొత్తం కేంద్రానికే వెళ్లిపోతున్నాయని అన్నారు. దేశం మొత్తం జీడీపీలో ఈ రూపంలో అందుతున్న ఆదాయం దాదాపు 28శాతం అని పేర్కొన్నారు. సెస్, సర్‌చార్జీలు తాత్కాలికమేనని కేంద్రం చెప్తున్నా మరో రూపంలో ఏటేటా శాశ్వత ప్రాతిపదికన అమలు చేస్తూ ఉన్నదన్నారు. దీనికి తోడు రాష్ట్రాలకు జిఎస్టీ పరిహారం చెల్లింపులోనూ కేంద్రం తాత్సారం చేస్తున్నదని, ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో రూపొందించుకున్న అంచనాలకు అనుగుణంగా సకాలంలో అందకపోవడంతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు నిధుల సంకటం ఏర్పడుతున్నదన్నారు. దక్షిణాది రాష్ట్రాల జనాభా రీత్యా 19 శాతం ఉన్నప్పటికీ మొత్తం జీడీపీలో 30శాతం వాటాను అందిస్తున్నాయని, కానీ డివొల్యూషన్ ద్వారా 21శాతం(11వ ఆర్థిక సంఘం) అందితే 15 ఆర్థిక సంఘం నాటికి 15.8శాతం మాత్రమే అందుతున్నదన్నారు. జనాభా నియంత్రణకు కేంద్రం ఇచ్చిన ఆదేశాలను సమర్థవంతంగా అమలు చేసినందుకు ప్రోత్సాహం లభించడానికి బదులుగా ఆర్థిక నిధుల విడుదలకు జనాభా లెక్కలను(2011 నాటి) ప్రమాణికంగా తీసుకోవడంతో కోత పడినట్లయిందన్నారు.

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు కోసం రాష్ట్రాలకు ఇస్తున్న నిధులు దేశమంతా ఒకే ఫార్ములాను రూపొందించడంతో రాష్ట్రాల్లోని ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా ఖర్చు చేయడంతో చిక్కులు వస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలకు ఇస్తున్న రూ.4.80లక్షల కోట్లలో ఆర్థిక సంఘం ద్వారా రాష్ట్రాలకు అందే నిధులు మూడవ వంతు (రూ.1.32 లక్షల కోట్లు)గానే ఉన్నాయన్నారు.

ఇంకోవైపు రాష్ట్రాలు తీసుకునే అప్పుల విషయంలోనూ కేంద్రం జోక్యం చేసుకుని పరిమితుల అంక్షలు విధిస్తున్నదని, కానీ కేంద్రం మాత్రం యధేచ్ఛగా అప్పులు తీసుకుంటున్నదన్నారు. మరోవైపు పార్లమెంట్ నియోజకవర్గాల డీలిమిటేషన్ ప్రక్రియకు కూడా 2011 జనాభా లెక్కలనే ప్రామాణికంగా తీసుకుంటున్నందున జనాభా నియంత్రణ (ఫ్లామిలీ ప్లానింగ్)ను సమర్థవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలకు సీట్లు తగ్గి పార్లమెంట్‌లో గొంతు వినిపించలేని పరిస్థితి నెలకొన్నదని వ్యాఖ్యానించారు.

వీటన్నింటి నేపథ్యంలో రాష్ట్రాలకు పన్నుల వాటాలో 50శాతం అందాలని, జిడిపిలో ఆయా రాష్ట్రాల కంట్రిబ్యూషన్‌కు తగిన నిష్పత్తి ప్రకారం ఇవ్వాలని, కేంద్రం ప్రస్తుతం వసూలు చేస్తున్న సెస్, సర్‌చార్జీల విషయంలో రాష్ట్రాలకూ వాటా ఇచ్చేలా మార్పులు జరగాలని, రాష్ట్రాలు తీసుకునే రుణాలపై కేంద్ర పరిమితులను ఎత్తివేసి స్వయం ప్రతిపత్తి కల్పించాలని, నియోజకవర్గాల డీలిమిటేషన్‌లో దక్షిణాది రాష్ట్రాలకు పొలిటికల్ వాయిస్ ఉండేలా నిబంధనలను, గైడ్‌లైన్స్ మార్చాలని, ఆర్థిక అంశాల్లో సహకార సమాఖ్య స్ఫూర్తిని అక్షరాలా కేంద్రం అమలు చేయాలని అన్నారు. అన్ని రాష్ట్రాల నుంచి ఇదే తరహా అభిప్రాయాలను వ్యక్తం చేయడంతో 16వ ఆర్థిక సంఘానికి, కేంద్ర ప్రభుత్వానికి ఈ కాంక్లేవ్‌లో చేసిన తీర్మానాన్ని పంపాలన్న నిర్ణయం జరిగింది.



కౌశిక్‌రెడ్డి నివాసం వద్ద మాట్లాడుతున్న మాజీమంత్రి హరీశ్‌రావు తదితరులు

# హరీశ్ ఆందోళన, అరెస్టు

## అది ముఖ్యమంత్రి చేయించిన దాడి : హరీశ్

**హైదరాబాద్ (గచ్చిబౌలి), సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మీద ఎమ్మెల్యే గాంధీ వర్గీయులు చేసిన దాడిని తాము ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేయించిన దాడిగా పరిగణిస్తున్నామని మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. కౌశిక్‌రెడ్డి ఇంటి మీద దాడి విషయం తెలుసుకొని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులతో కలిసి కౌశిక్‌రెడ్డి ఇంటికి వచ్చిన హరీష్‌రావు ఆయనను పరామర్శించారు. అనంతరం సైబరాబాద్ కమీషనర్‌కు పిర్యాదు చేసేందుకు కౌశిక్‌రెడ్డితో కలిసి వెళ్లారు. అంతకు ముందు హరీష్‌రావు మాట్లాడుతూ కౌశిక్‌రెడ్డి అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఎమ్మెల్యేల మీద దాడులు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగా శాసన సభ్యుల మీద దాడులు చేయిస్తుందన్నారు. తమ ఎమ్మెల్యేను గ ృహనిర్బంధం చేసిన పోలీసులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, గుండాలను మాత్రం దాడులు చేయమని ప్రోత్సహిస్తున్నారన్నారు. కొన్ని రోజుల క్రితమే సిద్దిపేటలో తన క్యాంపు కార్యాలయం మీద దాడి చేశారని, వరద బాదితులను ఆదుకునేందుకు వెళ్లిన తమపై దాడి చేశారని, పోలీసులకు పిర్యాదు చేస్తే పదిరోజులైనా స్పందన లేదన్నారు. ఎమ్మెల్యే గాంధీ తీరును చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. కూకట్‌పల్లి నుంచి కొండాపూర్ వరకు ఎమ్మెల్యే గాంధీకి పోలీసులే ఎస్కార్ట్ ఇచ్చి తీసుకువచ్చారన్నారు. దాడికి బాధ్యతగా స్థానిక ఏసిపి, ఇన్స్‌పెక్టర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని, ఉన్నత స్థాయి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీకి ప్రజాస్వామ్యం మీద నమ్మకం ఉంటే ఈ దాడి మీద స్పందించి చర్యలు తీసుకోవాలని, చర్యలు తీసుకోకపోతే రాహుల్ గాంధీ ఇంటి ముందు ధర్నా చేస్తామని, దేశమంతా తిరిగి ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ దాడులను ప్రచారం చేస్తామన్నారు. కాగా సైబరాబాద్ కమీషనరేట్ వద్ద ఆందోళన చేస్తున్న హరీష్‌రావుతో పాటు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులను పోలీసులు అరెస్టు చేసి నగర శివారు పరిధిలోని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# బిఆర్ఎస్ భవన్ వద్ద మహిళా కాంగ్రెస్ పెద్దఎత్తున ధర్నా

## కౌశిక్‌రెడ్డి చిత్రపటాలను దగ్ధం చేసిన కార్యకర్తలు



**హైదరాబాద్ (పంజగుట్ట), సెప్టెంబరు 12, ప్రభాత వార్త:** మహిళాలోకాన్ని కించ పరిచేలా వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ భవన్ వద్ద మహిళా కాంగ్రెస్ నాయకులు పెదనద ఎత్తున చేరుకుని ఆందోళనకు దిగారు. బీఆర్ఎస్ నుంచి కాంనరగెస్‌లో చేరిన ఎమ్మె ల్యేలు చీరలు కట్టుకుని, గాజులు వేసుకోవాలంటూ కౌశిక్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపిన నేపథ్యంలో మహిళా కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్‌గౌడ్ కౌశిక్‌పై ఫైర్ అయ్యారు. కించపరిచేలా చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోకపోతే తెలంగాణాలో తిరగనియ్యమని వారు హెచ్చరించారు. ఈ సందర్భంగా కౌశిక్‌రెడ్డి చిత్రపటాలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ గతంలో కేటీఆర్ కూడా మహిళలను కించపరిచే విధంగా వ్యాఖ్యానించారని, వెంటనే మహిళా కమీషన్ ముందుకువచ్చి క్షమాపణలు కోరారని వారు గుర్తు చేశారు. మహిళల కట్టు బొట్టు గురించి వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతమైతే మహిళాలోకం తీవ్రంగా స్పందిస్తోందని వారు హెచ్చరించారు. ఈ సందర్భంగా బంజారాహిల్స్ పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి నిరసనకారులను అక్కడనుంచి పంపించి వేశారు.

# ఉపఎన్నికలు రావు.. గాంధీ బిఆర్ఎస్ ఎమ్మెల్యేనే

## కొత్త టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ నాయకత్వంపై విశ్వాసం కోల్పోయి మా పార్టీలో చేరుతున్నారని తెలంగాణలో ఉపఎన్నికలు రావని కొత్త పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. మహేష్‌కుమార్‌గౌడ్ టిపిసిసి ఛీఫ్ అయిన తరువాత తొలిసారి ఢిల్లీకి వెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పెద్దలను ఆయన కలిశారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లి కార్జునఖర్గేను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ అరికెపూడి గాంధీ బిఆర్ఎస్ ఎమ్మెల్యేనే అని బొమ్మ మహేష్‌గౌడ్ నిర్ద్వంద్వంగా ప్రకటించారు. పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు సమయం ఇచ్చిందని మరికొంతమంది ఇతర పార్టీల ప్రజాప్రతినిధులు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని గౌడ్ తెలిపారు. కెటిఆర్ సవాళ్లను పట్టించుకునేస్థితిలో ఎవరు లేరని ఆయన ఎగతాళీ చేశారు. ప్రతిపక్ష పార్టీ హోదా ఇస్తే దానిని సమర్థవంతంగా నిర్వహించలేకపోతున్నారని బిఆర్ఎస్ వైఫల్యంపై ఆయన ఆవేదన చెందారు. వర్షాలతో ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే కెసిఆర్, కెటిఆర్ ఎక్కడ ఉన్నారని మహేశ్ ప్రశ్నించారు. తెలంగాణలో ఉపఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అక్కడ మళ్లీ గెలుస్తారని గౌడ్ జోస్యం చెప్పారు. అరికెపూడి గాంధీ సాంకేతికంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యేనే అని ఆయన చెప్పుకొచ్చారు. కెబినెట్ విస్తరణపై మీడియా ప్రశ్నించగా సిఎం, ఎఐసిసి, ఇతర పెద్దలు మాట్లాడతారని, దీనిపై శాసనసభపక్ష నాయకుడిదే తుదినిర్ణయం ఉంటుందని అన్నారు. కొత్త కమిటీ ఏర్పాటు వరకు పాత కమిటీలు పనిచేస్తాయని ఆయన వివరించారు. బాధ్యతలు చేపట్టాక కొత్త కార్యవర్గంపై అధిష్ఠానంతో చర్చలు జరుపుతామని తెలిపారు. ప్రజలు నమ్మకంతో మాకు అధికారం ఇచ్చారని సమన్వయంతో పనిచేస్తున్నాం, కమిటీల్లో అన్ని సిమాజికవర్గాలకు సముచిత ప్రాధాన్యత ఉంటుంది. స్థానిక సంస్థల ఎన్నికలు మాకు సవాల్, పిసిసి కమిటీలలో 50శాతం ఎస్సీ, ఎస్టీ, బిసిలకు ఇస్తామని తెలిపారు. హైడ్రా చెరువుల పరి రక్షణకు పూనుకొంటున్నదని తెలిసో తెలియక పేదలు చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లో ఇల్లు కట్టుకొంటే వారికి సిఎం రేవంత్‌రెడ్డి న్యాయం చేస్తారని ఆయన తెలిపారు. హైడ్రా కూల్చివేతల్లో ఇళ్ల కోల్పోయిన పేదలకు న్యాయం చేస్తామని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తను మొదలుకొని సీనియర్ నాయకులను కలుపుకొని పనిచేస్తాను, వచ్చే శాసన, లోక్‌సభ ఎన్నికలలో ఇప్పుడు వచ్చిన స్థానాలకంటే ఎక్కువ సీట్లు సాధిం చాలని లక్ష్యంతో పనిచేస్తానని ఆయన తెలిపారు. రాహుల్‌గాంధీని ప్రధానిగా చేయడమే లక్ష్యంగా పనిచేయ బోతున్నామని ఆయన వివరించారు. 2019లో వచ్చిన స్థానాలకంటే లోక్‌సభలో ఐదు ఎక్కువ సాధిం చామని ఆయన తెలిపారు. మల్లికార్జున ఖర్గే 60 యేళ్లపాటు రాజకీయాల్లో మహానాయకుడిగా ఎదిగారని ఆయన నాయకత్వంలో నేను కూడా అన్ని వర్గాలను కలుపుకొని పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. మల్లికార్జుఖర్గే కూడా తనకు అన్ని వర్గాలను కలుపుకొని పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలని సూచించారని దానికి కట్టుబడి పనిచేస్తానని బొమ్మ మహేశ్ కుమార్‌గౌడ్ తెలిపారు. పార్టీని ప్రభుత్వంను సమన్వయం చేసుకుంటూ ముందుకువెళతామని తెలిపారు.



# బ్రోకర్లు వచ్చి నా ఇంటిమీద జెండా ఎగరేస్తానంటే ఊరుకోను

## ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

**హైదరాబాద్ (గచ్చిబౌలి), సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** కొంతమంది బ్రోకర్లు, కోవర్టులు వచ్చి తన ఇంటి మీద జెండా ఎగురవేస్తానంటే తాను చూస్తు ఊరుకోనని శేరిలింగం పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. తనకు కొత్త పదవులు అవసరం లేదని, శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివ ృద్దే తన ధ్యేయమని అన్నారు. అధికార పార్టీలో ఉండి కూడా ఎక్కడా అవినీతి, అక్రమాలకు తావు లేకుండా పనిచేశానని అన్నారు. కానీ తన మీద కొంతమంది బ్రోకర్లు, కోవర్టులు కెసిఆర్ పక్కనచేరి తన ఇంటి మీద జెండా ఎగురవేస్తానని ప్రకటనలు ఇస్తున్నాడన్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తన ఇంటికి వచ్చి ఉంటే గౌరవంగా ఆహ్వా నించేవాడినన్నారు. కెసిఆర్ ఏమాట మాట్లాడినా పాజిటివ్‌గా స్వీకరించే వాడినని అన్నారు. నేడు సైతం పదిమంది ఎమ్మెల్యేలను తీసుకువస్తానని హైదరాబాద్-ఢిల్లీ తిరుగుతూ బాత్‌రూమ్‌ల్లో ఉండి కోవర్టు పనులు చేసేవారు తనమీద ఆరోపణలు చేస్తే స్వీకరించనన్నారు. పద్ధతిగా ఉన్న తన సహనాన్ని పరీక్షిస్తున్నారని అన్నారు. కౌశిక్‌రెడ్డి శాసనసభ్యుడిగా ఏవిధంగా ఎన్నికయ్యాడో ప్రతి ఒక్కరికి తెలుసన్నారు. మాట మాట్లాడాలంటే నైతిక విలువ ఉండాలన్నారు. కౌశిక్‌రెడ్డి కుటుంబ సభ్యుల్లో ఆడపిల్లలు లేరా అని ప్రశ్నించారు. దమ్ముంటే తన ఇంటికి రావాలని, 11 గంటలకు కౌశిక్‌రెడ్డి రాకపోవడంతోనే 12 గంటలకు తాను కౌశిక్‌రెడ్డి ఇంటికి వచ్చా నని అన్నారు. ఇది బిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ వ్యవహారం కాదని, తనకు, కౌశిక్‌రెడ్డికి మధ్య వ్యక్తిగత విషయమన్నారు. ఓ బ్రోకర్ మాట్లాడిన మాటలతోనే తాను ఈ విధంగా మాట్లాడుతున్నానని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలు ఏదికోరుకుంటే అది తాను చేస్తానని, మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపిం చారని అన్నారు. ఈటల రాజేందర్ రెండుస్థానాల్లో నిలబడితే దాన్ని అడ్వాంటేజ్ తీసుకొని గెలిచిన చరిత్ర కౌశిక్‌రెడ్డిదన్నారు. తాను ఎప్పుడు జీవితంలో పదవులు అడుగనని, కానీ కెసిఆర్, రేవంత్‌రెడ్డి తనకు భారతీయుడి మాదిరిగా ఒక్క వందరోజులు అవకాశం ఇస్తే ఇటువంటి చీడపురుగులను మొత్తం ఏరివేస్తానని అన్నారు.

CHURCH OF SOUTH INDIA - MEDAK DIOCESE
CSI INSTITUTE OF TECHNOLOGY
School of Architecture & Planning (Approved by COA, New Delhi.) - Non Minority Inst.
(Affiliated to Jawaharlal Nehru Architecture & Fine Arts University – Hyderabad)
Opp. Anand Theatre, 145 McIntyre Road, Secunderabad-03. Telangana State - India.
Ph.: 040-27817548, 9849508489, 9440540988 | B.Arch. Code: CSIT | PGECET Code : CSIS1
B.Arch./M.Arch. - Admissions - Under 'B' Category (Management Quota) for the Year 2024-25

Applications can be had from the college office on all working days from 10.00 A.M. to 4.00 P.M. The last date of submission of filled-in applications is 23-09-2024
Tuition Fee per annum Rs.80,000/- for B.Arch. and Rs.75,000/- for M.Arch. (As per TAFRC for the block period 2022-2025).
Students who have qualified in NATA 2024 are eligible to apply for the B.Arch course, TGPGECET/PGETA-24 for M.Arch Admissions.

| Course | Intake | Seats |
|---|---|---|
| B.Arch. | 120 | 36 |
| M.Arch.(ID) | 20 | 6 |
| M.Arch.(CM) | 20 | 6 |

Spot Admission against Vacancy (Convener) position if any will be notified accordingly.
For further details please visit : www.jnafau.ac.in; www.tsche.ac.in; www.coa.gov.in; http://barchadm.tsche.ac.in; https://pgecet.tsche.ac.in; http://csiit-sap.ac.in
MANAGER

తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ (LA) శాఖ

**ఫారం-C**
**నోటిఫికేషన్**
(10ఎ మినహాయింపు ఇవ్వబడిన చట్టం యొక్క సెక్షన్-11 క్రింద)
(రూల్ 6/12 చూడండి)

గజిట్ నం. GHMC-125 — తేది: 04.09.2024
నం. C/203/2024 — తేది: 03.09.2024

ఇది ఇలా వుండగా తెలంగాణ ప్రభుత్వం/స్పెషల్ కలెక్టర్ (LA) మరియు కమిషనర్ GHMC వారు రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, మియాపూర్ గ్రామంలో 1706.66 చ.గజాల మొత్తం భూమి ప్రజోపయోగం నిమిత్తం రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, మియాపూర్ గ్రామం వద్ద వున్న వాటర్ వర్క్స్ దగ్గర ప్రతిపాదిత ROB మరియు శ్రీల పార్క్ ప్రైడ్, IDPL ఉద్యోగుల కాలనీ మీదుగా కొండాపూర్ మసీదు జంక్షన్‌కు మియాపూర్ మెట్రో డిపో నుండి ప్రతిపాదిత 100'-0" వెడల్పు రోడ్‌కు అవసరమైనదని భావించారు.

అందువలన రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, మియాపూర్ గ్రామంలో పైన పేర్కొనబడిన సదరు ప్రాజెక్ట్ కొరకు ప్రామాణిక కొలత యొక్క 1706.66 చ.గజాలు ఎక్కువ లేదా తక్కువ కొలత భూమి ఇందు మూలముగా ప్రకటింపబడినది. సేకరణకు ప్రతిపాదించబడిన ఆ భూమి వివరమైన వివరణ ఈ క్రింది విధంగా :

| క్ర. సం. | సర్వే నం. | టైటిల్ రకం | భూమి రకం | విస్తీర్ణం చ.గజాలు | ఆసక్తి గల వ్యక్తి పేరు మరియు చిరునామా | సరిహద్దులు | | | | చెట్లు | | నిర్మాణములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | రకం | సంఖ్య | రకం | ప్లింత్ ఏరియా చ.గజాలు |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 45పి | | | 1706 .66 | ఎ.బాపన్న | స్కెచ్ ప్రకారం | | | | - | - | - | - |

భూసేకరణ, పునరావాసం మరియు పునరావాసం మరియు పునర్నాశ్రయ చట్టం, 2016 (తెలంగాణ సవరణ) (చట్టం నం.21 ఆఫ్ 2017)లో పారదర్శకత మరియు సరైన నష్టపరిహారం హక్కు ద్వారా సవరించబడిన విధంగా భూసేకరణ, పునరావాసం మరియు పునర్నాశ్రయ చట్టం, 2013 (సెంట్రల్ యాక్ట్ నం. 30/2013)లో పారదర్శకత మరియు సరైన నష్టపరిహార హక్కు యొక్క సెక్షన్-11 (1) యొక్క ఏర్పాట్ల క్రింద దీనికి సంబంధించిన వారందరికీ ఈ నోటిఫికేషన్ ఇవ్వబడినది.

భూమి ప్లాన్‌ను స్పెషల్ కలెక్టర్ (LA) & కమిషనర్, GHMC హైదరాబాద్ వారి కార్యాలయంలో ఏదైనా పనిరోజున కార్యాలయ వేళల్లో తనిఖీ చేసుకొనవచ్చును. సదరు చట్టం యొక్క సెక్షన్ 12లో నిర్దిష్టపరచిన మరియు ఏర్పాటు చేసిన విధంగా తమ పనిని తగిన విధంగా నిర్వర్తించుట కొరకు అవసరమైన అన్ని ఇతర చర్యలను చేపట్టుటకు & సబ్-సాయిల్ లోనికి బోరు లేదా త్రవ్వుట, ఏదైనా భూమి ప్లాను తీసుకొనుట, భూమి సర్వే, మరియు దానిలోనికి ప్రవేశించుటకు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు, భూసేకరణ, GHMC, హైదరాబాద్ వారికి మరియు వారి సిబ్బందికి అనగా అధీకృత అధికారికి తెలంగాణ ప్రభుత్వం/స్పెషల్ కలెక్టరు (LA) కమిషనర్ GHMC, హైదరాబాద్-కం-తగిన ప్రభుత్వ అధికారాన్ని ఇచ్చి ఉన్నారు.

చట్టం యొక్క సెక్షన్ 11(4) క్రింద, స్పెషల్ కలెక్టరు (LA) & కమిషనర్ GHMC, హైదరాబాద్ యొక్క ముందస్తు ఆమోదం లేకుండా సదరు ప్రకటన ప్రచురణ తేదీ నుండి సదరు భూమిపై ఏవైనా చిక్కులను సృష్టించుట లేదా భూమి లావాదేవీలు అనగా అమ్మకం/కొనుగోలు వగైరాలకు కారణమగుట లేదా ఏవైన లావాదేవీలను ఏ వ్యక్తి చేయుటకు అవకాశం లేదు. స్పెషల్ కలెక్టరు (LA) & కమిషనర్ GHMC, హైదరాబాద్/అధీకృత అధికారి సముఖమునకు చట్టం యొక్క సెక్షన్ 15 క్రింద ఏర్పాటు చేసిన విధంగా ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 60 (అరవై రోజులు)లోగా నష్టపరిహార సంప్రదింపుల ద్వారా సెటిల్‌మెంటు కొరకు ప్రభావిత/ఆసక్తిగల వ్యక్తులందరూ ఏవైనా క్లయిములు మరియు ఏదైనా భూమి విషయంలో అభ్యంతరాలను ఫైల్ చేయవచ్చును.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (LA), GHMC, హైదరాబాద్

సం/-స్పెషల్ కలెక్టరు (LA) & కమిషనర్, GHMC, హైదరాబాద్

DIPR RO.NO: 245/LA/PP/Advt/Pub/2024-25

# తంగళ్లపల్లిలోని ట్రైబర్ వెల్ఫేర్ గురుకులంలో దుస్థితి..

# 500పైగా విద్యార్థినులకు రెండే బాత్‌రూమ్‌లు!

## న్యాయం చేయాలంటూ రోడ్డెక్కిన వైనం




**తంగళ్లపల్లి, ప్రభాతవార్త:** గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలోని విద్యార్థినీలు మాకు న్యాయం చేయాలంటూ ప్రధాన రహదారిపై ధర్నాకు దిగారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీలోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పిఈటి జోత్స్న విద్యార్థినులు బాత్‌రూంలో స్నానం చేస్తుండగా ఇష్టానుసారంగా ఇంటర్ ఫస్టియర్ బైపిసి చదువుతున్న జ్యోతి, అశ్విని, అలేఖ్య, అర్చనలపై దాడి చేసి గాయపరిచింది. ఈ విషయమై విద్యార్థినీలకు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక గురువారం వేకువ జామున పాఠశాల గోడ దూకి సుమారు రెండు కిలోమీటర్ల వరకు విద్యార్థులు నడుచుకుంటూ వచ్చి తమ గోడును వెల్లవించుకునేందుకు సిరిసిల్ల, సిద్ధిపేట ప్రధాన రహదారిపై ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా బాధిత విద్యార్థినీలు మాట్లాడుతూ ఎలాంటి కారణం లేకుండానే బాత్ రూంలో స్నానం చేస్తున్న విద్యార్థులపై డోరు పగలగొట్టి తన ముబైల్ ఫోన్‌లో, ఫొటోలు, వీడియోలు తీస్తూ ఒక్కసారిగా విద్యార్థులపై దాడి చేసిం దని తెలిపారు.

గత కొద్ది రోజుల నుంచి విద్యార్థుల పట్ల అసభ్య పద జాలంతో దూషిస్తూ, కొడుతూ పిఇఒ సైకోలా వ్యవ హరిస్తుందని వెల్లడించారు. వెంటనే ఆ టీచర్‌ను సస్పెండ్ చేసి మళ్లీ ఏ పాఠశాలలో పని చేయకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఉదయం నాలుగు గంటల నుంచి 8గంటల వరకు విద్యార్థులు ఆందోళన చేపట్టారు. సంఘటన స్థలానికి ఎంఇఒ రఘుపతి చేరుకొని విద్యార్థినీలను సముదాయించిన వినలేదు. ఈ విషయమై డిఈఓ దృష్టికి తీసుకు వెళ్లగా, ఆ టీచర్‌ను వెంటనే సస్పెండ్ చేసి ఉత్తర్వులు జారీ చేయడంతో విద్యార్థులు ఆందోళన విరమించారు. జిల్లాలో ఇలాంటి గురుకుల పాఠశాలలు ఎన్నో ఉన్నాయని, వారి సమస్యలు బయటకు రాకుండా విద్యార్థులను జైల్లో బంధించినట్లు ఉంటున్నారని, ఈ విషయం బయటకు వచ్చి ధర్నా చేసేంత వరకు అసలు గురుకులాలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొందని, వీటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ఏచూరి మరణం దేశానికి తీరనిలోటు

## సంతాపం ప్రకటించిన ప్రధాని మోడీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ

## ఎంబీభవన్‌లో సంతాప సభను నిర్వహించిన సిపిఎం రాష్ట్ర కమిటీ

## సంతాపం తెలిపిన పలువురు నేతలు



**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సిపిఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం పట్ల ప్రధాని నరేంద్రమోడీతోపాటు లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంతాపం ప్రకటించారు. వారితోపాటు పలు పార్టీల నేతలు సంతాపం ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, బీఆర్ఎస్ అధినేత కెసిఆర్, సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి, జాతీయ కార్యదర్శి కె.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు, ఎపి ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్ తదితరులు సంతాపం ప్రకటించారు. ఏచూరి మరణం దేశ రాజకీయాలకు తీరని లోటని ప్రధాని మోడీ అన్నారు. ప్రధాని మోడీ సోషల్ మీడియా ఎక్స్‌లో పేర్కొంటూ.. సీతారాం ఏచూరిజీ మరణించడం చాలా బాధాకరమైన విషయం.. ఆయన వామపక్షాలకు ఒక మార్గదర్శిగా ఉన్నారు. సమర్థవంతమైన పార్లమెంటేరియన్‌గా కూడా ఏచూరి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ విషాద సమయంలో ఇప్పుడు నా ఆలోచనలన్నీ ఏచూరి కుటుంబ సభ్యులపైనే ఉన్నాయని.. మోడీ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. దేశం గొప్ప నేతను కోల్పోయిందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. నాకు మిత్రుడైన ఏచూరికి దేశ పరిస్థితులపై లోతైన అవగాహన ఉంది. ఈ విషాద సమయంలో మీ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, అనుచరులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను.. అంటూ రాహుల్ గాంధీ తన ఎక్స్ ఖాతా వేదికగా పోస్టు చేశారు.

**సిఎం రేవంత్ సంతాపం**

ప్రముఖ రాజకీయ వేత్త సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఏచూరి కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. సీతారాం ఏచూరి చేసిన పోరాటాలు ఎప్పటికీ స్పూర్తిదాయకమన్నారు. ఆయన మరణం దేశ రాజకీయాలకు తీరని లోటన్నారు. సీతారాం ఏచూరి మృతిపట్ల బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖరరావు సంతాపాన్ని ప్రకటించారు. సామ్యవాద భావాలు కలిగిన ఏచూరి, విద్యార్థి నాయకుడిగా సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా, రాజ్యసభ సభ్యునిగా అంచలంచలుగా ఎదిగి ప్రజాపక్షం వహించారని.. వారి సేవలను కేసీఆర్ స్మరించుకున్నారు. శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకి కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**సిపిఎం సంతాప సభ..**

సీతారాం ఏచూరి మరణం యావత్ దేశానికే తీరని లోటని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ పేర్కొంది. గురువారం మరణించిన సీతారాం ఏచూరి మృతికి సంతాపంగా పార్టీ కార్యాలయం ఎంబీ భవన్‌లో సంతాప సభను సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ నిర్వహించింది. సీతారాం ఏచూరి ఆశయాలను సాధిస్తామని నివాళులర్పించారు. ఏచూరి మరణం వామపక్షాలకే కాకుండా.. యావత్ దేశానికి తీరనిలోటని నాయకులన్నారు. ఏచూరి గొప్ప సైద్ధాంతిక నిబద్ధతగల నేత, మార్క్సిస్టు మేధావి, ఉత్తమ పార్లమెంటేరియన్, సామాజిక, ఆర్థిక, రాజకీయాంశాలపై అనర్గళంగా మాట్లాడగలిగిన ఏచూరి కన్నుమూయటం పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య, సీహెచ్ సీతారాములు, జి నాగయ్య, జూలకంటి రంగారెడ్డి, ఎం శ్రీనివాస్, ఆశయ్య, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

**ఏచూరి మరణం బాధాకరం: సురవరం**

సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణ వార్త చాలా బాధ కలిగించిందని సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి అన్నారు. ఏయిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఆయన కోలుకుంటారని ఆశించానని అన్నారు. మార్క్సిస్టు సిద్ధాంతం పట్ల లోతైన అవగాహన కలిగి ఉండేవారన్నారు. వామపక్ష ఉద్య మంలో సహచరుడే కాకుండా.. తనకి మంచి స్నేహితుడని అన్నారు. ఏచూరి రాజ్యసభలో తాను లోక్‌సభలో ఉన్నప్పుడు సీపీఐ, సీపీఎం అవగాహనతో కలిసి పనిచేసేవారమని గుర్తు చేశారు. ఏచూరి మరణం పట్ల సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ, సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సంతాపం ప్రకటించారు.

**దేశ రాజకీయరంగానికి తీరని లోటు : మంత్రి కొండా సురేఖ**

సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం పట్ల రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విద్యార్థి నాయకుడి నుంచి కమ్యూనిస్టు యోధుడిగా ఎదిగిన ఏచూరి రచయితగా, సామాజికవేత్తగా ముద్రను వేశారని పేర్కొన్నారు.

**ప్రజల పక్షాన పోరాడిన నేత సీతారాం : మంత్రి పొన్నం**

సీపీఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుడిని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి మంత్రి పొన్నం ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**జాతీస్థాయిలో మూగబోయిన తెలుగువాణి: టిపిసిసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్**

తెలుగువాడిగా తన రాజకీయవాణిని జాతీయస్థాయిలో అద్భుతమైన ప్రతిభ చూపిన గొప్ప నాయకులు సీతారాం ఏచూరి అని ఆయన మరణం దేశ రాజకీయాలకు లోటు అని టిపిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. సీతారాం మరణం జాతీయ రాజకీయాల్లో తీరని లోటు అని అన్నారు.

**సీతారాం ఆత్మకుశాంతి చేకూరాలి: ఉత్తమ్**

నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసి అంచెలంచలుగా ఎదిగారని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ప్రజలపక్షాన వినిపించేఒక గొంతు మూగబోయింది. ఆయనకుటుంబంకు తన ప్రగఢసంతాపంతెలిపారు.

**పేదల కోసం నిరంతం తపన : మధుయాష్కీ**

సీతారాం ఏచూరి పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతం తపనపడేవాడని కాంగ్రెస్ నాయకుడు మాజీ ఎంపి మధు యాష్కీ అన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం ఆయన నిలబడినారు. ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణకోసం ఆయన తన జీవితాన్ని అంకితం చేశారు. భారత రాజకీయాల్లో తనదైన ముద్రను వేశారు. ఆయన మరణం దేశరాజకీయాలకే లోటని ఆయన అన్నారు.

भारत सरकार
कारपोरेट कार्य मंत्रालय
त्वरित कॉर्पोरेट समापन प्रसंस्करण केंद्र (सी-पेस),
आई.आई.सी.ए. बिल्डिंग, 7वी मंज़िल,
प्लाट P-6,7,8, से.-5, आई.एम.टी. मानेसर, गुडगाँव,
हरियाणा - 122050.
Email: roc.cpace@mca.gov.in

భారత ప్రభుత్వం
కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ
సెంటర్ ఫర్ ప్రాసెసింగ్ యాక్సిలరేటెడ్ కార్పొరేట్ ఎగ్జిట్ (C-PACE)
IICA బిల్డింగ్, 7వ అంతస్తు, ప్లాట్ P-6,7,8, సెక్టార్-5, IMT మనేసార్, గుర్‌గావ్, హర్యానా-122050
ఇ-మెయిల్: roc.cpace@mca.gov.in

**ఫారం నం. STK-6**
**బహిరంగ ప్రకటన**

(2013, కంపెనీల చట్టం యొక్క సెక్షన్ 248 యొక్క ఉప సెక్షన్ (4) మరియు ఉప సెక్షన్ (2)కు అనుసరించి మరియు కంపెనీల యొక్క నిబంధన 7 (కంపెనీల యొక్క రిజిస్టర్ నుండి కంపెనీల యొక్క పేర్లు తొలగింపు) నిబంధనలు, 2016)

బహిరంగ ప్రకటన: ROC/C-PACE/STK-2/248(2)/2024-25/794 — తేది :- 21.08.2024

రిఫరెన్స్ :

1) కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 248 క్రింద తెలంగాణ రాష్ట్రంలోని కంపెనీలు (8) యొక్క పేర్లు తొలగింపు లేదా కొట్టివేయడం విషయంలో. వాటికి సంబంధించి:

| క్ర.సం. | ఐటమ్ వివరణ | CIN | కంపెనీ పేరు |
|---|---|---|---|
| 1 | AA9293002 | U72200TG2015FTC118460 | కంప్యూటెనెక్స్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ |
| 2 | AA9469827 | U51909TG2021PTC154448 | వాసుకి ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ |
| 3 | AA9494509 | U72900TG2022PTC162226 | సాంగ్రీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 4 | AA9685449 | U70109TG2022OPC162248 | నెక్స్ట్-జెన్ ఆక్సిజన్ రియాల్టీ (OPC) ప్రైవేట్ లిమిటెడ్ |
| 5 | AA9723202 | U74999TG2021PTC147995 | తుముల నిఖిలా ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 6 | AA9781790 | U72900TG2020PTC139616 | కేనీ ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 7 | AA9441966 | U47737TS2023PTC173831 | బయోఫెన్స్ అగ్రి ప్రైవేట్ లిమిటెడ్ |
| 8 | AA9561297 | U62013TS2023PTC176387 | సింథిక్రాఫ్ట్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |

2) పైన పేర్కొనబడిన కంపెనీల నుండి కంపెనీల యొక్క రిజిస్ట్రార్‌కు కంపెనీల చట్టం 2013 యొక్క 248(2) సెక్షన్ క్రింద కంపెనీల యొక్క రిజిస్టర్ నుండి వారి పేరు(లు) తొలగించడానికి దరఖాస్తులు అందాయని ఇందుమూలముగా ప్రకటన ఇవ్వడమైనది. వారి కంపెనీ ఇన్‌కార్పొరేషన్ తర్వాత ఒక సంవత్సరంలోపుగా వ్యాపారం ప్రారంభించడంలో విఫలమైన కారణం కానీ లేదా ముందు వెనువెంట వచ్చే రెండు ఆర్థిక సంవత్సరాల కాలానికి ఎటువంటి వ్యాపారం లేదా నిర్వహణ నిర్వర్తించకపోవడం కారణం కానీ, మరియు అటువంటి కాలంలో నిద్రాణమైన కంపెనీ స్థితి పొందడానికి కారణంగా కానీ కంపెనీల చట్టం 2013 యొక్క 455 సెక్షన్ క్రింద ఎటువంటి దరఖాస్తు(లు) పెట్టకపోవడం కారణంగా కానీ లేదా కంపెనీ(లు) నిద్రాణ కంపెనీ/చందాదారులుగా నిద్రాణ స్థితి పొంది మెమొరాండంకు కంపెనీ ఇన్‌కార్పొరేషన్ సమయంలో చెల్లించవలసిన చందా చెల్లించకపోవడం వలన కారణంగా కానీ మరియు దాని ప్రభావం కలిగించే డిక్లరేషన్ ఇన్‌కార్పొరేషన్ నుండి ఒక వంద మరియు ఎనభై రోజులలోపుగా ఫైల్ చేయకపోవడం వలన కానీ సెక్షన్ 10A/యొక్క సబ్ సెక్షన్ (1) క్రింద ఎటువంటి వ్యాపారం లేదా నిర్వహణ నిర్వర్తించకపోవడం వలన గానీ, సెక్షన్ 12 యొక్క సబ్ సెక్షన్ (9) క్రింద భౌతికంగా తనిఖీ తెలిపిన ప్రకారం ఎటువంటి వ్యాపారం లేదా నిర్వహణ చేయకపోవడం వలన కానీ, వారికి దాని/వారి కంపెనీలుగా రిజిస్ట్రేషన్ కొనసాగింపునకు ఒక కోర్కెలేదని మరియు తొలగింపు/కొట్టివేయడానికి అర్థించారని ఇందుమూలముగా ప్రకటించడమైనది.

3) ఆ ప్రకారం, కంపెనీల యొక్క రిజిస్ట్రార్ పైన పేర్కొన్న కంపెనీల పేర్లు, కంపెనీల రిజిస్టర్ నుండి తొలగించుట లేదా కొట్టివేయడం ప్రతిపాదిస్తున్నారు.

4) కంపెనీల రిజిస్టర్ నుండి కంపెనీల పేర్లు తొలగింపు లేదా కొట్టివేయడం ప్రతిపాదనపై ఏ వ్యక్తికైనా అభ్యంతరం ఉంటే అతడు లేదా ఆమె అభ్యంతరాన్ని ఈ ప్రకటన ప్రచురింపబడిన తేదీ నుండి ముప్పై రోజులలోగా పైన పేర్కొనబడిన కార్యాలయం చిరునామాకు పంపవచ్చును.

ఇర్ఫాన్ టిర్కే
అసిస్టెంట్ రిజిస్ట్రార్
సెంటర్ ఫర్ ప్రాసెసింగ్ యాక్సిలరేటెడ్ కార్పొరేట్ ఎగ్జిట్

CBC 07123/11/0407/2425

వార్త


నేను ఏ పని చేయలేను అని అనుకున్నందువల్ల ఎలాంటి ప్రయోజనమూ ఉండదు. ప్రయత్నిస్తాను అనుకున్నప్పుడే ఏదైనా సాధించగలుగుతాం.

-జె. హెలెన్

# కాటేస్తున్న కాలుష్యం

కాలుష్యనివారణకై కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు ఆచరణయోగ్యంకాని విధానాలతో ప్రయోగాలు చేస్తూ రోజురోజుకు సమస్యను మరింత జటిలం చేస్తున్నాయి. అన్నింటికంటే ప్రధానంగా పాలకులు కాలుష్యనివారణకు రూపొందిస్తున్న నిబంధనలు, చట్టాలు త్రికరణశుద్ధిగా అమలుచేయకపోవడంతో పర్యావరణం విషతుల్యంగా మారుతున్నది. దేశవ్యాప్తంగా కోట్లాదిమంది రకరకాల వ్యాధులకు లోనవుతున్నారు. మరెందరో దీర్ఘకాలిక వ్యాధుల బారినపడి మంచానికే పరిమితమై కృంగికృశించి ప్రాణాలు వదులుతున్నారు. ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యం అదుపు తప్పిపోతున్నది. దీపావళి పండుగ వస్తుందంటేనే ఢిల్లీతోపాటు అనేక నగరాలు ఈకాలుష్యం విజృంభించిపోవడం ఎందరో ఆస్పత్రి పాలవడం ప్రతి యేడాది జరుగుతూనే ఉన్నది. అయితే కొన్ని నగరాలకు సంబంధించి ప్రధానంగా ఢిల్లీలో దీపావళి పండుగ సందర్భంగా కాల్చేటపాసులు, ఇతరపేలుడు పదార్థాలను నియంత్రించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం సఫలీకృతం కావడం లేదు. ఈ యేడాది కూడా ఇప్పటినుంచే ఈ టపాసులను నియంత్రించేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. ఢిల్లీలో కొన్ని ప్రాంతాల్లో టపాసులు దీపావళి మందులు అమ్మకాలను నిషేధించారు. అయినా ఈ ఆదేశాలన్నీ కాగితాలకే పరిమితమవుతున్నాయి. గత యేడాది కూడా ఇదేపరిస్థితి కొనసాగింది. చివరకు కాలుష్య పరిస్థితి అదుపు తప్పడంతో ఏకంగా పాఠశాలలకు పది రోజులకుపైగా సెలవులు ప్రకటించాల్సి వచ్చింది. ఒక్కఢిల్లీలోనే కాదు దేశంలోని అనేక నగరాలు కాలుష్య పరిస్థితి ప్రమాదకర స్థాయికి చేరుకుంటుందనే వార్తలు వినపడుతున్నాయి.కోల్‌కతా,ముంబాయి నగరాలతోపాటు దక్షిణాదిన బెంగళూరు, హైదరాబాద్, చెన్నైలలో వాయు నాణ్యత క్షీణిస్తుంది. ఢిల్లీకి పొరుగున ఉన్న యుపి, హర్యానా, పంజాబ్, రాజస్థాన్‌లలో కూడా రోగధూళి విస్తరిస్తుందనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. దేశంలో ఆరు మెట్రోనగరాలు చెన్నై, కోల్‌కతా, బెంగళూరు, ముంబాయి, ఢిల్లీ, హైదరాబాద్‌లలో జరిపిన సర్వేలో విస్తుపోయే విషయాలు వెలుగు చూశాయి. నీటి, గాలి నాణ్యత,వాతావరణ మార్పులు అటవీ విస్తీర్ణం,చెత్త నిర్వహణ, తదితర అంశాలపై జరిపిన సర్వేలో వాయు కాలుష్యం నగర జీవి ఊపిరితిత్తులకు తూట్లు పొడుస్తుందన్న విషయం వెలుగుచూసింది.కొన్నినగరాల్లో వాయు కాలుష్యం తీవ్రంగా ఉండగా,మరికొన్ని నగరాల్లో పారిశ్రామిక కాలుష్యం అగ్రస్థానంలో ఉంది. హైదరాబాద్‌నగరం నీటి, వాయు కాలుష్యంతోపాటు నిర్మాణ రంగం వల్ల పీల్చే గాలిలో ధూళికణాలు అధికంగా ఉన్నట్లు బయటపడింది. గ్రామాల నుండి నగరాలకు వలసలు పెరిగిపోవడం ఒక క్రమపద్ధతి, ప్రణాళిక లేకుండా ఎక్కడపడితే అక్కడ కాలనీలు వెలుస్తున్నాయి. మురికివాడల నిర్మూలనకు కోట్లాది రూపాయల ఖర్చుతో ప్రత్యేక కార్యక్రమాలు తీసుకుంటున్నా మరొకపక్క ఈ వలసలు అంతకు రెట్టింపుస్థాయిలో పెరిగిపోతున్నాయి. కాలుష్యాన్ని తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలీకృతం కావడం లేదు. ఐదేళ్ల క్రితం భారత్‌లో ఎంపిక చేసిన 102 నగరాల్లో ధూళికణాల ముప్పును ఇరవై నుండి ముప్పై శాతం మేర తగ్గించడానికి జాతీయ వాయుశుద్ధి కార్యక్రమం ఆరంభించారు. ఆ తర్వాత క్రమేపీ మరో ముప్పై నగరాలకు విస్తరించారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నాటికి సూక్ష్మకణాలను నలభై శాతం దాకా నియంత్రిస్తామంటూ లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాదాపు ఏడువేల కోట్ల రూపాయలకుపైగా వెచ్చించినా పరిస్థితుల్లో పెద్దగా మార్పురాలేదు. పంజాబ్, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, యుపి, తదితర రాష్ట్రాల్లో ఈ నిబంధనలు ఏమీ పట్టించుకోవడం లేదు. కానీ అంతర్జాతీయంగా ప్రధానంగా చైనా,అమెరికా లాంటి దేశాలు వాయుకాలుష్యాన్ని నియంత్రించడంలో సఫలీకృతం అవుతున్నట్లు అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. కాలుష్యాలకు మూలమైన దాదాపు ఐదువందలకుపైగాకార్ల మోడళ్లను నిషేధించి ప్రజారవాణా వ్యవస్థను కాలుష్య రహితంగా మార్చేందుకు చైనా తీసుకున్నచర్యలు సత్ఫలితాలు ఇచ్చాయి.మనదేశంలో మోడల్స్‌సంగతి అలాఉంచి కాలంచెల్లిన లక్షలాది వాహనాలు నిబంధనలకు విరుద్ధంగా పొగవెదజల్లుతూ రోడ్లమీద తిరుగుతున్నాయి. అంతే కాదు చైనాలో బొగ్గుఆధారిత విద్యుత్ కర్మాగారాల నిర్మాణాలకు దాదాపు ఫుల్‌స్టాప్ పెట్టింది. అడవుల సంరక్షణకై ప్రత్యేక దృష్టినిసారించింది. మనదేశంలో అలాంటి నిబంధనలు పెట్టినా ఆచరణకు వచ్చేసరికి అవి మాటలకే పరిమితమైపోతున్నాయి. వాహన కాలుష్యం అదుపు తప్పిపోతున్నది.వాతావరణంలో కార్బన్‌మోనాక్సైడ్, నైట్రిక్‌ఆక్సైడ్ దుమ్ము ధూళి పెరిగిపోతున్నది. డీజిల్‌లో జరుగుతున్న కల్తీ కూడా ఈ కాలుష్యాన్ని మరింత పెంచుతున్నది. మొత్తం మీద తీవ్రస్థాయిలో వెలువడుతున్న విషవాయువుల వల్ల పర్యావరణం విషతుల్యమై ప్రజలు అనేకరకాల వ్యాధులకు లోనవుతున్నారు. గతంలో ఒకవిశ్వవిద్యాలయ పర్యావరణ పరిశోధన శాస్త్రజ్ఞులు చేసిన అధ్యయనంలో 132 దేశాల కంటే భారత్ అట్టడుగునున్నట్లు వెలుగుచూసింది. భారత్‌లో ధూళికణాలు ఉండాల్సిన స్థాయి కన్నా ఐదు రెట్లు అధికంగా ఉండి శ్వాసకోశ సమస్యల నుంచి కేన్సర్‌దాకా అనేక వ్యాధులకు కారణమవుతున్నాయని ఎన్నో నివేదికలు వెల్లడిస్తున్నాయి. ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్న ఈకాలుష్య భూతాన్ని నియంత్రించాల్సిన అవసరం ఎంతైనాఉంది.సమస్యతీవ్రతను గుర్తించి,నివారణకు ఆచరణయోగ్యమైన విధానాలు ప్రకటించడమేకాదు అమలుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి. అన్నింటికంటే ముఖ్యంగా పర్యావరణం పట్ల సాధారణ ప్రజల్లో అవగాహన పెంచేందుకు కృషి జరగాలి.

ప్రతి కష్టంలోనూ అవకాశాన్ని చూస్తాడు ఆశావాది. ప్రతి అవకాశంలోనూ కష్టాన్నే చూస్తాడు నిరాశావాది.



షేక్స్పియర్

మన భవిష్యత్తు మనం పుట్టిన ఘడియలు బట్టిగాని మరింకా దేనిమీదనో గాని ఆధారపడి లేదు. అది కేవలం మన స్వశక్తిపై ఆధారపడి ఉంది.



రాచెల్

# ప్రజావాక్కు



## కఠిన చర్యలు తీసుకోవాలి

రాష్ట్రంలో గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు అధికారుల్లో విధుల పట్ల పూర్తిగా నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం నిత్యం పత్రికా వార్తల్లో చోటు చేసుకుంటున్నాయి. వరద బాధితులపై ఒక వీఆర్వోచేయి చేసుకుంటున్నారంటే పరిస్థితి అర్థంచేసుకోవచ్చు.మరోవైపు అసలు కోర్టు ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తున్నారు. ఈ జాడ్యం అన్ని శాఖలకు విస్తరించింది. కొంతమంది అధికారులు ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావడానికి కావాలని తప్పుడు నిర్ణయాలు చేస్తున్న వైనాలు వెలుగు చూస్తున్నాయి. ప్రభుత్వం ఇటువంటి వారినిసస్పెన్షన్లతో సరిపెట్టకఉద్యోగాల నుంచి డిస్మిస్‌చేయాలి. ముఖ్యమంత్రి మంత్రులు ప్రజల ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకుని పాలనా వ్యవహారాల్లో కఠినంగా ఉండాలి.లేకుంటే ప్రజావిశ్వాసంకోల్పోయేప్రమాదంఉంది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరుజిల్లా

## ఆసరాగా ఆయుష్మాన్ భారత్

డెబ్బైయేళ్ల ఆ పైబడిన వృద్ధుల ఆరోగ్య సంక్షేమానికి పెద్ద పీటవేస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఆదాయంతో నిమిత్తం లేకుండా వృద్ధులందరికి ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్యయోజన కింద రూ.5 లక్షల ఉచిత ఆరోగ్యబీమాకుకేంద్రకేబినెట్ అంగీకారంతెలిపింది. అర్హులైన లబ్ధిదారులకు త్వరలో కొత్త కార్డులు మంజూరు చేసారు. వృద్ధులు ప్రైవేట్ ఆరోగ్య బీమాపాలసీలు, ఈఎస్ఐ పథకంలో ఉన్నా ఈ పథకం వర్తిస్తుంది. వృద్ధులకు రక్తపోటు, మధుమేహం,కీళ్లనొప్పులు, మతిమరుపు సమస్యలు సాధారణం.ఆర్థిక ఇబ్బందుల కారణంగా చికిత్సకు దూరంగా ఉంటున్న ఎందరో వృద్ధులకు ఈపథకం అండగా నిలవనుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## న్యూక్లియర్ పవర్ ప్లాంట్ ఏర్పాటు

అరేబియన్ ప్రపంచంలో మొదటి న్యూక్లియర్ పవర్ ప్లాంట్ వెలిసింది. ఇది అరేబియన్ గల్ఫ్ ప్రపంచంలో తొలి పవర్ ప్లాంట్‌గా నిలిచింది. దానికి ప్రధాన కారణం భారత్ అనడంలో ఎటువంటి సందేహం లేదు. దీనివల్ల కార్బన ఉద్గారాలు 21 మిలియన్ మెట్రిక్ టన్నులు తగ్గే అవకాశం ఉంది. తద్వారా సగటు ఉష్ణోగ్రత 1.5 డిగ్రీల దగ్గరే ఆపాలి అన్న లక్ష్యం నెరవేరే అవకాశం ఉంది. అది ఇరు దేశాల అవసరాలు తీర్చే అవకాశం ఉంది.

-భారత అవినాష్, జనగామ

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించాలి

ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లోని మెయితీ, కుకీ తెగల మధ్య తలెత్తిన ఘర్షణ ఇంకా చల్లారడంలేదు. జాతుల మధ్య ఘర్షణతో గతేడాది రణరంగంగా మారిపోయి మణిపూర్‌లో గత కొన్ని రోజులుగా ఆ రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న సంఘటనలతో మళ్లీ కథ మొదటికి వచ్చింది. దీంతో మళ్లీ అక్కడ హింసాత్మక ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఈక్రమంలోనే మణిపూర్‌లో అధికారంలో ఉన్న బిజెపిసర్కార్‌కు వ్యతిరేకంగా ఆ రాష్ట్రంలోని విద్యార్థులు రాజ్‌భవన్ ముట్టడికి పిలుపునిచ్చారు. దీంతో వారిని అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించగా, తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. ఈ క్రమంలోనే గత 10 రోజుల్లోనే 11 మంది మృత్యువాత పడటంతో మళ్లీ పాత రోజులు వచ్చాయి. సంవత్సరకాలంగా అల్లర్లు,ఆందోళనలతో రాష్ట్రంలో భయానక పరిస్థితులున్నాయి.అధికసంఖ్యలో విద్యార్థులు ఈ ఘర్షణలలో పాల్గొంటు వారి భవిష్యత్‌ని అంధకారం చేసుకుంటున్నారు.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

## ఇన్సూరెన్స్‌పై జిఎస్టీ తొలగించాలి

కేంద్రం ఇన్సూరెన్స్‌పై 18 శాతం వేస్తుంది. ఇది ప్రజలపై భారంపడుతుంది. పేద,మధ్య తరగతి ప్రజలకు జీవిత ఆరోగ్య రక్షణకొరకు ఎంతోకష్టపడి ప్రజలు ఇన్సూరెన్స్‌లు తీసుకోవడం జరుగుతోంది. అసలే ప్రిమియంలు భారీగా ఉన్నాయి. వాటిపై మళ్లీ జిఎస్టీ బాదుడు.ఇవి పేద మధ్యతరగతి ప్రజలకు భారమైపోతాయి. ఫలితంగా ఇన్సూరెన్స్ పాలసీ అమ్మకాలపై పడి తగ్గిపోతుంది. కావునా కేంద్రం తక్షణం జిఎస్టీ తగ్గించాలి. మొన్న కొంత మేర పన్ను రేటు 12 శాతం తగ్గించారు. కానీ ఇది కూడా ఎక్కువే. పూర్తిగా నిరోధించాలి. లేదా ఐదు శాతం వేయాలి. దీని వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## గుర్తింపు ఇవ్వాలి

సింగరేణి సంస్థలో పారిశ్రామిక సంబంధాలు, కార్మికుల అశాంతిని దూరం చేసేందుకు మొట్టమొదటి సారిగా 1998 గుర్తింపు కార్మిక సంఘ ఎన్నికలు నిర్వహించింది. అప్పటి నుంచి నేటి వరకు ఆరుసార్లు ఎన్నికలు జరిగాయి. మూడు సార్లు ఎఐటీయూసి, ఒకసారి ఐఎన్టీయుసి, రెండుసార్లు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గెలిచింది. ఏడవసారి గత సంవత్సరం డిసెంబర్‌లో గెలిచింది.మొన్న గుర్తింపుపత్రాలను కేంద్ర కార్మిక శాఖ అధికారుల సమక్షంలో ఇచ్చారు.

-ఆళవందార్ వేణు మాధవ్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# పేదరిక నిర్మూలనలో అందరూ భాగస్వాములే!

**పిల్లలకు ప్రాథమిక విద్య అందించడం, వయోజనులకు నైపుణ్యాభివృద్ధి ప్రోగ్రాములు నిర్వహించడం, తద్వారా ఉద్యోగ అవకాశాలను పెంచడం కూడా పేదరికం తగ్గించడంలో ఒక భాగమే. ఆరోగ్య సేవలు ప్రతి ఒక్కరికి అందేలా చూడడం, మానవ వనరులను సరికొత్త ఆరోగ్య పథకాల ద్వారా ఉపయోగించడం, పేదప్రజలకు ఆహారం, నీరు ఆశ్రయం వంటి ప్రాథమిక అవసరాలు అందించడంలో సామాజిక భద్రతా పథకాలను మరింత బలోపేతం చేయడం కూడా పేదరిక నిర్మూలనలో భాగాలే. ప్రపంచం మొత్తం ఈ సమస్యను పరిష్కరించడంలో ఒక్కటిగా పనిచేస్తే విజయం సాధించవచ్చు. పేదరికాన్ని నిర్మూలించడం వలన సమాజం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుంది. ప్రపంచం మొత్తం ఈ విషయంలో కృషిచేస్తూ పేదరికరహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రయత్నించడం అత్యవసరం.**



డా. చిట్యాల రవీందర్

పేదరికం ప్రపంచవ్యాప్తంగా సర్వసాధారణమైన సాంఘిక, ఆర్థిక సమస్యగా ఉంది. ఇది ప్రజల ప్రాథమిక అవసరాలను తీర్చకపోవడం, స్థిరమైన ఆదాయం పొందకపోవడం, ఆరోగ్య సంరక్షణ, విద్య, ఆహారాన్ని అందించకపోవడం వంటి అంశాలను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. పేదరికం అనేది వ్యక్తులు లేదా కుటుంబాలు తమ ప్రాథమిక అవసరాలను తీర్చుకోలేని పరిస్థితి. ఇది ఆహారం, మంచినీరు, ఆశ్రయం, విద్య, ఆరోగ్య సంరక్షణ, ఆదాయం కలిగి ఉండకపోవడం వంటి అంశాలకు సంబంధించింది. ప్రపంచ బ్యాంకు ప్రకారం ఎవరైనా వ్యక్తులు రోజుకు 1.90 డాలర్ల కన్నా తక్కువ ఆదాయం కలిగి ఉంటే వారు తీవ్ర పేదరింలో ఉన్నట్టు లెక్క. ప్రపంచవ్యాప్తంగా సుమారు9.2 శాతం జనాభా తీవ్ర పేదరికంలో జీవిస్తోంది. అంటే సుమారు 732 మిలియన్ల వ్యక్తులన్నమాట. సబ్ సహారా ఆఫ్రికాలో 40 శాతంపైగా ప్రజలు తీవ్ర పేదరికంలో ఉన్నారు. భారతదేశంలో 10 శాతం జనాభా, దక్షిణ ఆసియాలో 15 శాతం మంది తీవ్ర పేదరికంలో ఉన్నారు. కొవిడ్-10 మహమ్మారి కారణంగా ఇంకా 97మిలియన్ల మంది తీవ్ర పేదరికంలోకి జారిపోయారు. పేదరికాన్ని నిర్మూలించడానికి ప్రపంచవ్యాప్తంగా అనేక చర్యలు చేపట్టబడుతున్నాయి. ఈ చర్యలు వివిధ స్థాయిల్లో ప్రభుత్వాలు, అంతర్జాతీయ సంస్థలు, ప్రైవేట్ రంగం, సాంఘిక సంస్థల ద్వారా చేపట్టబడుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలు, అంతర్జాతీయ సంస్థలు అనేకసామాజిక భద్రతా పథకాలను అమలు చేస్తున్నాయి. ఈపథకాలు ఉచిత లేదా తగ్గింపు ధరల ఆహారం, విద్య, ఆరోగ్య సంరక్షణ వంటి ప్రాథమిక సేవలను అందించడం ద్వారా పేదరికాన్ని తగ్గించడానికి సహాయపడుతున్నాయి. మనదేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 'అన్నా క్యాంటీన్' పథకాన్ని ప్రారంభించింది. ఇది నిస్సహాయులకు ఆహారాన్ని తక్కువ ధరలో (ఐదు రూపాయలకే అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనాల్ని) అందిస్తోంది.అమెరికాలోని సోషల్ సెక్యూరిటీ పథకం పేదరికం తగ్గించడానికి, నిరుపేదలకు ఆర్థిక సాయాన్ని అందించడానికి పనిచేస్తుంది.ఉపాధి అవకాశాలను పెంచడమనేది పేదరికాన్ని నిర్మూలించడానికి అత్యంత కీలకమైన అంశం. సరికొత్త పనులు సృష్టించడం ద్వారా ఆదాయాన్ని పెంపొందించవచ్చు. మైక్రోఫైనాన్స్, చిన్న, మధ్యతరహా వ్యాపారాలను ప్రోత్సహించడం పేదరిక నిర్మూలనలో ఒకభాగం.రైతులకు సాయంవంటి చర్యలు చేపట్టడం కూడా ఒక భాగమే. బంగ్లాదేశ్‌లో మైక్రోఫైనాన్స్ పథకం 'గ్రామీణ్ బ్యాంక్' అనేది ఆర్థిక సాయం అందించడం ద్వారా పేదరికాన్ని నిర్మూలించడానికి ఉపయోగపడుతుంది. ఆఫ్రికాలోని 'ఎక్స్‌పోజ్' ప్రాజెక్టు పేద రైతులకు సాంకేతిక పరిజ్ఞానం అందించి వారి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతుంది. విద్య పేదరిక నిర్మూలనలో కీలకపాత్ర పోషిస్తుంది. విద్య ద్వారా వ్యక్తులు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచుకోవచ్చు. ప్రపంచవ్యాప్తంగా విద్యావకాశాలను అందించడంలో అనేక ముఖ్యమైన కార్యక్రమాలు అమలు చేయబడుతున్నాయి. యునెస్కో దాతృత్వ కార్యక్రమాలు, సాంకేతిక పరిజ్ఞానంతో పిల్లలకి విద్యఅందించడం కోసం ప్రపంచవ్యాప్తంగా ప్రయత్నాలు చేస్తున్నది. భారతదేశంలో కొన్ని స్వచ్ఛంద సేవా సంస్థలు మౌలిక విద్య, ఉపకార వేతనాలు, ఇంకా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు అందిస్తుంది.ఆరోగ్య సమస్యలు పేదరికాన్ని మరింత కష్టతరం చేస్తాయి. ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండకపోవడం వల్ల ప్రజలు పేదరికంలోకి జారిపోతారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) నివేదిక ప్రకారం సుమారు 100మిలియన్ల మంది ప్రతి సంవ



త్సరం ఆరోగ్య సంరక్షణకు పెట్టే ఖర్చుల వల్ల పేదరికంలోకి దిగజారిపోతున్నారు. ఆరోగ్య సమస్యలను తగ్గించడానికి పర్యావరణ సంబంధిత పథకాలు, అనారోగ్యాన్ని తగ్గించే చర్యలు అమలు చేయబడుతున్నాయి.ప్రపంచ ఆరోగ్యసంస్థ, ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన వివిధ పథకాలను అందించి మరింత సమర్థవంతమైన ఆరోగ్య సేవలు అందించడానికి ప్రయత్నాలు చేస్తుంది. అమెరికా సంయుక్తరాష్ట్రం 2030కి పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించడం లక్ష్యం సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను అదే సస్టయినేబుల్ డెవలప్మెంట్ గోల్స్‌ను పెట్టుకుంది. ఈలక్ష్యానికి అందరూ కట్టుబడి పని చేయడం జరుగుతుంది. ప్రపంచవ్యాప్తంగా పేదరికాన్ని నిర్మూలించడం, ఆకలి తొలగించడం, ఆహార భద్రత సాధించడం, ఆరోగ్యసంరక్షణ, మంచి ఆరోగ్యం అందించడం దాని లక్ష్యాలు. అంతర్జాతీయ దాతృత్వ సంస్థలైన బిల్ అండ్ మెలిండ గేట్స్‌ఫౌండేషన్, వరల్డ్ ఫుడ్ ప్రోగ్రామ్, యుఎన్ఐసిఇఎఫ్ వంటి అంతర్జాతీయ సంస్థలు పేదరిక నిర్మూలనలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి. వీటి పథకాలు ప్రపంచవ్యాప్తంగా పేదరిక నిర్మూలనకు గణనీయమైన సహకారం అందిస్తున్నాయి. పేదరికం, ఆరోగ్యసంరక్షణ, విద్యలో అభివృద్ధి కోసం విస్తృతంగా నిధులు అందిస్తుంది.ఆహార సంక్షోభాలను పరిష్కరించడానికి భోజనం అందించడానికి కార్యాచరణను అమలులో పెడుతుంది. ప్రైవేట్ సంస్థలు, సాంకేతికతకూడా పేదరిక నిర్మూలనలో సహాయపడుతున్నాయి. డిజిటల్ ఫైనాన్స్, ఇ-కామర్స్ వంటి అవకాశాలు పేద ప్రజలకు మరింత అందుబాటులోకి వస్తున్నాయి. డిజిటల్ లావాదేవీలు, ఆన్‌లైన్ విద్యావేదికలు పేదరికాన్ని తగ్గించడానికి సహాయపడుతున్నాయి. పథకాలద్వారా సామాజిక ప్రయోజనకరమైన ప్రాజెక్టులకు నిధులు అందిస్తున్నాయి. రైతులకు, సాంకేతిక పరిజ్ఞానం, ఆర్థిక సాయం అందించడం ద్వారా వారి ఆదాయాన్ని పెంచడం కూడా పేదరిక నిర్మూలనలో భాగమే. అభివృద్ధి చెందుతున్న దేశాలలో రైతుల కోసం వ్యవసాయ పథకాలు,వారికి అందించే సహాయం అవసరం. పిల్లలకు ప్రాథమిక విద్య అందించడం,వయోజనులకు నైపుణ్యాభివృద్ధి ప్రోగ్రాములు నిర్వహించడం, తద్వారా ఉద్యోగ అవకాశాలను పెంచడం కూడా పేదరికం తగ్గించడంలో ఒక భాగమే. ఆరోగ్య సేవలు ప్రతి ఒక్కరికి అందేలా చూడడం, మానవ వనరులను సరికొత్త ఆరోగ్య పథకాల ద్వారా ఉపయోగించడం, పేదప్రజలకు ఆహారం, నీరు ఆశ్రయం వంటి ప్రాథమిక అవసరాలు అందించడంలో సామాజిక భద్రతా పథకాలను మరింత బలోపేతం చేయడం కూడా పేదరిక నిర్మూలనలో భాగాలే. ప్రపంచం మొత్తం ఈ సమస్యను పరిష్కరించడంలో ఒక్కటిగా పనిచేస్తే విజయం సాధించవచ్చు. పేదరికాన్ని నిర్మూలించడం వలన సమాజం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుంది. ప్రపంచంమొత్తం ఈ విషయంలో కృషిచేస్తూ పేదరికరహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రయత్నించడం అత్యవసరం. సాంకేతిక పరిజ్ఞానం పేదరిక నిర్మూలనలో కీలకపాత్ర పోషిస్తుంది.డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా సమాజానికి ఉపాధి,విద్య, ఆరోగ్యసేవలు అందించవచ్చు. టెక్నాలజీ ఆధారిత ఉత్పత్తులు, ఆన్‌లైన్ విద్యాపరికరాలు, టెలిమెడిసిన్ వంటి ఇన్నోవేటివ్ పరిష్కారాలు పేదరికాన్ని తగ్గించడంలో సహాయపడుతున్నాయి. పేదరికాన్ని నిర్మూలించడానికి సాంఘిక, ఆర్థిక సమానత్వాన్ని ప్రోత్సహించడం కూడా అవసరం. రానున్న సంవత్సరాల్లో సాంఘిక, ఆర్థిక విభజనలను తగ్గించడం,సమాన అవకాశాలను అందించడం, లింగ సమానతను సాధించడం వంటి చర్యలు అత్యంత ప్రాధాన్యంతో తీసుకోవాలి.పేదరిక నిర్మూలనలో అంతర్జాతీయ సహకారం,డిప్లొమసీ ఒక కీలక భూమిక పోషిస్తున్నాయి.ఒక సమాజం తనంతట తన అభివృద్ధి చెందితే, అది అన్య దేశాలకు ఆదర్శం అవుతుంది. ఒక సమాజంలో పేదరిక నిర్మూలనను నిర్వహించడం, ఆర్థిక, సామాజిక సాంఘికప్రభావాలను సాధించడంతోపాటు,జాతి, ఆర్థిక అభివృద్ధి కోసం అవసరం. పేదరికాన్ని తగ్గించడానికి ఆర్థిక సంక్షేమ ప్రోగ్రాములు, ఉపాధి అవకాశాలను పెంచడం,ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం కూడా ముఖ్యమే. ప్రతి ఒక్కరికీ ప్రాథమిక సేవలను అందించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలుతీసుకోవాలి. విద్యావకాశాలను అందించడంలో మరింత కృషి చేయడం, నైపుణ్యాభివృద్ధి పథకాలను అమలు చేయడం సాంఘిక చైతన్యాన్ని పెంచ డం ద్వారా పేదరిక నిర్మూలనలో ప్రతి ఒక్కరికి సహకారం అందించడం జరగాలి. పేదరిక నిర్మూలన ఒక పెద్ద విప్లవాత్మక చర్య. ప్రపంచం మొత్తం ఈ సమస్యను ఎదుర్కొనేందుకు పరిష్కరించడానికి కలసిపనిచేస్తే, ప్రతిఒక్కరికీ సరైన జీవనప్రమాణాలు అందించడం సాధ్యమవుతుంది.జాతీయ,అంతర్జాతీయ సహకారంద్వారా పేదరికరహితసమాజాన్ని నిర్మించగలం. ●

# వృద్ధ విఆర్ఎల జీవితాలు చీకట్లలోకి!

రొండి తిరుపతి

నిజాం ప్రభుత్వం నుండి బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వం వరకు గ్రామాల్లో స్వేత్‌సింది, నిరటి, సుంకరి,మస్కురి, గ్రామ సేవకుడు, విఆర్ఎలకు గల పేర్లతో పిలువబడుతూ, గ్రామాలలో రెవెన్యూశాఖ కిందిస్థాయి సిబ్బందిగా గ్రామంలో ఉంటూ, రైతుల నుండి భూమి శిస్తూ వసూలు చేస్తూ, శాంతి భద్రతలను కాపాడుతూ, ప్రభుత్వంలో ఉన్న అన్ని శాఖల అధికారులకు గ్రామానికి సంబంధించిన సమాచారం అందిస్తూ, అతి తక్కువ జీతంతో నాటి మూడురూపాయల జీతం నుండి నేడు 10,500 చాలీచాలని జీతంతో పూట గడుపుకుంటూ తాత, ముత్తాతల నుండి వారసత్వ ఉద్యోగం చేస్తున్న దళిత కుటుంబాలకు గత ప్రభుత్వం విఆర్ఎ వ్యవస్థ రద్దు చేస్తూ, విఆర్ఎలకు ప్రమోషన్స్, పే స్కేల్ ఇస్తూ సర్దుబాటు కోసం తెచ్చిన జి.వో 81,85,98 ద్వారా 61 సంవత్సరాల వయసుపైబడిన వారు 61 సంవత్సరాల వయసులోపు ఉన్నవారు అనే రెండు వర్గాలను సృష్టించింది. 61 సంవత్సరాలుపైబడిన విఆర్ఎ, చనిపోయిన విఆర్ఎల వారసులకు వారి విద్యార్హత బట్టి (ఒఎస్‌డి) రికార్డ్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాలు ఇవ్వాలి అని, 61 సంవత్సరాలలోపు ఉన్న విఆర్ఎలందరిని ఇతర శాఖలోవారి విద్యార్హతను బట్టి ఒఎస్‌డిగా ప్రమోషన్ ఇస్తూ నిర్ణయం తీసుకుంది.ఇట్టి జి.వో 81వల్ల 55 సంవత్సరాల వయస్సు పైబడి 61లోపు ఉన్న 2500 విఆర్ఎలకు నష్టం జరుగుతుందని ఆ కుటుంబాలు రోడ్డెక్కి నిరసన తెలిపినా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. బలవంతంగా ఇతర శాఖలో సర్దుబాటు చేసింది. విఆర్ఒ వ్యవస్థ రద్దు సమయంలో రెవెన్యూ చట్టం అమలు చేసే సమయంలో అసెంబ్లీ సాక్షిగా విఆర్ఎలకు పే స్కేల్ ఇస్తా అని, 55 సంవత్సరాల వయసుపైబడిన విఆర్ఎల స్థానంలో వారి వారసులకు ఉద్యోగం కల్పిస్తామని గత కొన్ని తరాలుగా వారు గ్రామలో చేస్తున్న సేవకు గుర్తుగా వృద్ధులుగా ఉన్నవారి స్థానంలో వారసులకు అవకాశం ఇస్తామని హామీ ఇచ్చారు. విఆర్ఎ జెఎసి నాయ





కుల మాట నమ్మి మూడు డిమాండ్స్(విఆర్‌లందరికి పే స్కేల్ , అర్హత ఉన్నవారికి ప్రమోషన్, 55 సంవత్సరాలు పైబడిన విఆర్ఎ వారసులకు ఉద్యోగాలు)లతో మూడు నెలలు సమ్మె చేస్తే జి.ఓ 81 ద్వారా 18వేల మందికి పూర్తిస్థాయిలో న్యాయం జరిగింది. 55 సంవత్సరాలు పైబడిన 61సంవత్సరాలలోపు ఉన్న విఆర్ఎలు కొందరు హైకోర్టులో కేసు వేస్తే ప్రభుత్వం జి.ఓ 81 తయారు చేసేటప్పుడు సరైన ఆలోచన చేయలేదు. మరోసారి ఆలోచించి 55 నుండి 61 సంవత్సరాల విఆర్ఎలకు న్యాయం చేయాలని అని హైకోర్టు అభిప్రాయపడి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కోర్టు చెప్పినా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. బలవంతంగా ఇతర శాఖలలో సర్దుబాటు చేసింది. గత ప్రభుత్వం చేసిన పొరపాటును కొత్త ప్రభుత్వం సరి చేయాలి. ఇప్పటికే దాదాపు 600మంది పూర్వ విఆర్ఎలు రిటర్మెంట్ అయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో జి.ఓ 81 వల్లన ఇతర శాఖలో సర్దుబాటు అయిన 55 నుండి 61 సం. విఆర్‌లు ఒక్క జీతం తీసుకోకుండా, ఎలాంటి ఆర్థిక ప్రయోజనం లేకుండా పదవీ విరమణ పొంది రోడ్డున పడ్డారు. మరికొంత మంది అతిత్వరలో పదవి విరమణ పొందడానికి సిద్ధంగా ఉన్నారు. ఉన్న ఒక్క జీవన ఆధారం కోల్పోయి రోడ్డున పడ్డామనే బాధతో కొంతమంది మరణించారు. అతి తక్కువ సమయంలో పదవీ విరమణపొందడం వలన ఎలాంటి ఆర్థిక ప్రయోజనం లేకుండా విరమణ పొందుతున్నారు.పదవి విరమణ పొందిన ప్రతిఒక్కరికి దాదాపు విఆర్ఎగా 20 నుంచి 45 సంవత్సరాలు పని చేసిన అనుభవం ఉంది. కొత్తగా వచ్చిన ప్రమోషన్ వచ్చిన నెలకేపదవీ విరమణ పొందడం వలన విఆర్ఎగా పనిచేసినప్పటి గ్రాటివిటీ లాంటి ఇతర ఆర్థిక ప్రయోజనాలు పొందకుండానే పదవీ విరమణ పొందుతున్నారు. విఆర్ఎ సమస్యలు పరిష్కారంకావాలి అని కాంగ్రెస్‌ప్రభుత్వం రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి అధ్యక్షతన నియమించిన కమిటీ అతి తొందరగా ఈ సమస్యలపై సాధ్యఅసాధ్యాలను పరిశీలించి సమస్యలను పరిష్కరించి న్యాయం జరిగే విధంగా చూడాలి. ●

# మహిళా హక్కులకు ఏదీ భద్రత?



మోటె చిరంజీవి

భారతదేశం సంస్కృతీ సాంప్రదాయాలకు నిలయం. వేల ఏళ్లుగా స్త్రీలనుదేవతలుగా పూజించేదేశం. కానీ ప్రస్తుతం మహిళలపై జరుగుతున్న దాడులను చూస్తుంటే వారి భద్రత ప్రమాదంలో ఉన్నట్లు తెలుస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల హక్కుల రక్షణకు గృహహింస చట్టం, వరకట్న నిషేధచట్టం, పోక్సో, నిర్భయ ఎపిలో దిశ లాంటి చట్టాలు తీసుకువచ్చాయి. ఇవి అత్యంత ప్రాధాన్యం గల చట్టాలే అయినప్పటికీ అమలులో చిత్తశుద్ధి లేకుంటే మహిళల హక్కులు కాపాడలేని పరిస్థితి తలెత్తుతుంది. అందుకే పాలకులు, అధికారులు మహిళా రక్షణ చట్టాల అమలులో క్రియాశీలకంగా, పక్షపాతం లేకుండా పనిచేయాలి. మహిళలు కూడా వారి రక్షణకు ప్రభుత్వాలు తీసుకొచ్చిన చట్టాల గురించిన అవగాహన పెంచుకోవాలి. భారతదేశంలో రోజురోజుకు మహిళలపై క్రూరమైన నేరాలు జరుగుతున్నాయన్నది అంగీకరించే సత్యం. ఇప్పుడు చాలామంది భారతీయులు ఈవ్-టీజింగ్, లైంగిక వేధింపులు లేదా అత్యాచారాలకు సంబంధించిన సంభాషణలను తిరస్కరించడం లేదా వాటికి దూరంగా ఉండటం లేదు. వీధుల్లో సామాన్యుల సంభాషణ కూడా మహిళలపై పెచ్చుమీరుతున్న, భయంకరమైన దాడుల వైపు మళ్లుతుంది. దేశంలోని మహిళలపై అత్యాచారాలు, దాడులు ఆగడం లేదు. నిర్భయ, దిశ ఘటనల్లో నిందితులకు కఠిన శిక్షలు పడినప్పటికీ మానవ మృగాల్లో ఎలాంటి మార్పు రావడం లేదు. రాజ్యాంగం ప్రకారం మహిళలకు సమాజంలో రక్షణ కల్పించడం చట్టపరమైన అంశం. కానీ నేడు అనేక రూపాల్లో మహిళల హక్కుల ఉల్లంఘన జరుగుతోంది. నేషనల్ క్రైమ్ రికార్డ్సు బ్యూరో ప్రకారం 2019 సంవత్సరంలో 4,05,861 కేసులు నమోదు కాగా అందులో గృహహింస ద్వారా వేధింపులకు గురైన వారు 30.9 శాతం ఉన్నారు. పురుషుల వల్ల ఇంటి వెలుపల దాడికి గురైన వారు 21.8 శాతం,కిడ్నాప్ అయిన వారు 17.9శాతం, అత్యాచారానికి గురైన వారు 7.9శాతం ఉన్నారు. 2018లో 3,78,236



కేసులు నమోదు అయ్యాయి. 2018తో పోలిస్తే 2019 మహిళలపై జరుగుతున్న నేరాల సంఖ్య 7.9శాతం పెరిగాయి. 2022లో దేశవ్యాప్తంగా 31,516 లైంగికదాడి కేసులు నమోదు కాగా, రాజస్థాన్‌లో అత్యధికంగా 5,399 నమోదయ్యాయి.తర్వాత స్థానాల్లో మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, ఢిల్లీ ఉన్నాయి. 2017-2022 మధ్య దేశంలో మొత్తం 1.89 లక్షల లైంగిక దాడుల కేసులు నమోదయ్యాయి. 2022-2024 మధ్యలో ఈ కేసులు 17 శాతం పెరిగాయని చెప్పవచ్చు. స్త్రీలను గౌరవించాలని పదేపదే చెప్తున్నా మహిళా భద్రతల విషయంలో విఫలమవుతున్నామనేది వాస్తవం. చట్టం తన పని చేసుకుపోతుందని పాలకులు ఎంతగా చెబుతున్నా గాని చట్టాలు కానీ, అధికారులు కానీ కొంతమేరే చేయగలుగుతున్నారు. అందుకుగాను అంతకంతకు మహిళలపై నేరాలు పెరిగిపోతున్నాయి.చదువుసంధ్యలు పెరిగే కొద్దీ విజ్ఞానం పెరగాలి కానీ ఆ విజ్ఞానం ఉన్నటువంటి మనుషుల ప్రవర్తనలో మార్పు రాకపోవడమే కాకుండా సభ్యత, సంస్కారం లోపించి ప్రేమించలేదనే నెపంతో యువతులను గొంతు కోసి చంపేటువంటి సంఘటనలు, చిన్నారులపై అత్యాచారాలు, హత్యలకు అంతేలేకుండాపోతుంది. కోల్‌కతా మెడికల్ కాలేజీలో గత నెలలో మెడికల్ కళాశాలలో పిజి ట్రైనీ డాక్టర్ అత్యాచారం సంఘటన దేశవ్యాప్తంగా కలవరం సృష్టించింది. వేలాది మంది విద్యార్థులు వైద్యులు రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేపట్టడం ద్వారా రోజుల తరబడి అత్యవసర సేవలు తప్ప, మిగిలిన సేవలు అన్ని నిలిచిపోవడంతో రోగులు పడిన ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. ఎట్టకేలకు నిందితులపై చట్టంప్రకారం చర్యలు తీసుకుంటామని కేంద్ర పెద్దలు హామీ ఇవ్వడంతో డ్యూటీ డాక్టర్లు మళ్లీ డ్యూటీ చేస్తున్నారు. గతంలో కూడా చట్టాలు ఎన్నో వచ్చాయి. నిర్భయ చట్టంతో ఈ నేరాలు తగ్గుతాయని ఆశించినప్పటికీ తగ్గడం కాకుండా దినదినం పెరుగుతున్నాయి. అక్కడ, ఇక్కడ అనికాకుండా దేశవ్యాప్తంగా ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో కూడా రోజురోజుకు మహిళలపై అత్యాచారాలు పెరుగుతున్నాయి. మహిళలకు రక్షణ కల్పించేందుకు, వారికి న్యాయం చేసేందుకు ఇప్పటికే కఠినమైన చట్టాలు అమల్లో ఉన్నాయి. ప్రభుత్వం 2018లో ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసింది. కీలకమైన సాక్షులు నిర్భయంగా సాక్ష్యం చెప్పేందుకు డిపాజిషన్ కేంద్రాలు,జిల్లా జడ్జితో జిల్లాకమిటీలు ఏర్పాటు చేసి, మేజిస్ట్రేట్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు అటువంటి సున్నితమైన కేసులలో సమన్వయంతో చర్య తీసుకోవడానికి పనిచేస్తాయి. ●

# భారత్-చైనా సరిహద్దుల్లో
# దళాల ఉపసంహరణ 75 శాతం పూర్తి

## జెనీవాలో విదేశాంగమంత్రి జైశంకర్



**జెనీవా, సెప్టెంబరు 12:** భారత్‌చైనా సరిహద్దుల్లో సైనికదళాల ఉపసంహరణ కార్యక్రమం 75శాతంవరకూ పూర్తయిందని విదేశాంగమంత్రి జైశంకర్ వెల్లడించారు. స్విట్జర్లాండ్‌తో ద్వైపాక్షిక సమావేశాలకోసం జెనీవాకు వచ్చిన జైశంకర్ భద్రతా విధానాల గ్లోబల్‌సెంటర్‌లో మాట్లాడుతూ ఇరుదేశాలమధ్య దళాల ఉపసంహరణ పూర్తికావస్తోందన్నారు. అయితే భారత్‌చైనాల మధ్య సంబంధాలు గతంలో కంటే ఆల్‌టైమ్ తక్కువస్థాయిలో ఉన్నాయని, రెండుదేశాల మిలిటరీలు 2020లో లడక్‌లో ప్రతిష్ఠంభన సమయం నుంచీ కూడా రెండుదేశాలమధ్య సంబంధాలు దెబ్బతిన్నట్లు చెప్పారు. అయితే 2021 ఫిబ్రవరినుంచి సరిహద్దుల్లో భద్రతా దళాల ఉపసంహరణ ప్రక్రియ ప్రారంభం అయిందని అన్నారు.

దళాల ఉపసంహరణలో ఉన్న సమస్యలు కూడా 75శాతం పరిష్కారం అయ్యాయని చైనాతో కలిసి వీటిని పరిష్కరించినట్లు జైశంకర్ చెప్పారు. అలాగే స్విట్జర్లాండ్ పర్యటనలో జైశంకర్ చైనా విదేశాంగమంత్రి వాంగ్‌యీని కూడా కలిసే అవకాశంఉంది. రెండుదేశాలమధ్య సుదీర్ఘకాలంగా ఉన్న దౌత్యపరమైన, మిలిటరీ స్థాయి సంబంధాలు చర్చల్లో ప్రతిష్టంభన ఏర్పడింది. గాల్వాన్, హాట్‌స్ప్రింగ్స్, గోగ్రా ప్రాంతాల్లో పాక్షికంగా సైనికదళాల ఉపసంహరణ జరిగిందని అన్నారు. పాంగాంగ్ సరస్సు ఉత్తరం వైపు, దక్షిణ తీరాల్లో కూడా 2021 ఫిబ్రవరిలోనే ప్రారంభించి పూర్తిచేసినట్లు తెలిపారు. దేశ్‌పాంగ్ మైదాన ప్రాంతాలకు చైనా సైనికులు చొచ్చుకురావడంతోనే ఉద్రిక్తతలు ఏర్పడ్డాయి. భారత్‌చైనాలమధ్య వాస్తవాధీన రేఖ 3500 కిలోమీటర్ల వరకూ ఉంది. చైనా ఆక్రమిత టిబెట్ మీదుగా కూడా ఈ ఎల్‌ఏసి వెళుతుంది. లడక్‌లోని డోక్లాం ట్రైజంక్షన్‌లో ఏర్పడిన ప్రతిష్టంభన సమయంనుంచి రెండుదేశాల మధ్య సంబంధాలు క్షీణించాయి. రెండుదేశాల మధ్య ఉన్న ఆర్థిక సంబంధాల్లోను సమతుల్యత దెబ్బతిన్నది. వాణిజ్యపరంగా కూడా జైశంకర్ మాట్లాడుతూ చైనాతో ఆర్థిక సంబంధం సహేతుకంగా లేదని, సమతుల్యతలేదని అన్నారు. అయితే చైనాతో వాణిజ్యానికి భారత్ మరీ అంత తొందర పడటంలేదని అన్నారు. జర్మనీ పర్యటన సందర్భంగా కూడా రెండు రోజుల క్రితం జైశంకర్ మాట్లాడుతూ చైనాతో భారత్‌కు సన్నిహిత వాణిజ్యం ఏమిలేదని అన్నారు. లడక్‌లోప్రతిష్టంభన సమయంనుంచి కూడా భారత్ రక్షణరంగంలో చైనా పెట్టుబడులను కట్టడిచేసింది.

అన్ని మేజర్‌ప్రాజెక్టుల్లోను నిధులు నిలిపివేసింది. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కూడా చైనా పెట్టుబడులకు సుముఖత వ్యక్తంచేయలేదు. 2020నుంచి చైనా దేశస్తులకు వర్చువల్ వీసాలను స్తంభింపచేసింది. పెట్టుబడులను కూడా నిశితంగా పరిశీలనచేస్తోంది. ఇపుడుచైనా సాంకేతికవేత్తలకు సంబంధించి కూడా చర్యలు చేపట్టింది.



# రాహుల్‌కు రాజ్యాంగంపై
# కనీస అవగాహన మృగ్యం

## ఉపరాష్ట్రపతి జగ్‌దీప్‌ధన్‌ఖడ్ మండిపాటు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** అమెరికా పర్యటనలో భాగంగా కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ పరోక్షంగా రాహుల్‌పై మండిపడ్డారు. ఆయన చేసిన వ్యాఖ్యలను ఖండించారు. రాజ్యాంగ పదవిలో ఉన్న ఓ వ్యక్తి ఇలా ప్రవర్తించడం సరికాదన్నారు. 'రాజ్యాంగం, జాతీయ ప్రయోజనాల గురించి ఆ వ్యక్తికి కనీస ఆలోచన కూడా లేదు. రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తి శత్రువులతో చేతులు కలపడం కన్నా జుగుప్సాకరమైన అంశం మరొకటి ఉండదు. దేశానికి వెలుపల ఉన్న ప్రతి భారతీయుడు ఒక రాయబారిగా ఉండాలి. కానీ, అతడు వ్యవహరించిన తీరు బాధాకరం. దేశ స్వాతంత్ర్యం, రక్షణ కోసం ఎంతో మంది ప్రాణాలను త్యాగం చేశారు. ఎందరో మహిళలు తమ భర్త, పిల్లలను కోల్పోయారు. మన జాతీయవాదాన్ని అపహాస్యం చేయలేము. దేశానికి 5 వేల యేళ్ల నాగరికత ఉందనే విషయం ఆ వ్యక్తికి అర్థకం కావడం లేదు' అని రాహుల్‌గాంధీని ఉద్దేశిస్తూ పరోక్షంగా ధన్‌ఖడ్ వ్యాఖ్యానించారు.

**ఇది ఆయన అజ్ఞానం..**

'మహనీయుల కృషి ఫలితంగా పవిత్రమైన రాజ్యాంగం అవతరించింది. కానీ, కొందరు మాత్రం దేశాన్ని విభజించాలనుకుంటున్నారు. ఇది వారి అజ్ఞానాన్ని తెలియజేస్తోంది' అంటూ నిప్పులు చెరిగారు. కాగా.. అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్ అక్కడ ఆయా సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిజర్వేషన్ల సహా ఇతర అంశాలపై ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి.

దీంతో ఆయనపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దేశ వ్యతిరేక ప్రకటనలు చేయడం, దేశాన్ని విచ్ఛిన్నం చేసే శక్తులకు అండగా నిలవడం రాహుల్, కాంగ్రెస్ అలవాటుగా మారిందని కేంద్రమంత్రి అమిత్‌షా విరుచుకుపడిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత రిజర్వేషన్లపై తాను చేసిన వ్యాఖ్యలకు రాహుల్ వివరణ ఇచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే.. రిజర్వేషన్లను 50 శాతానికి మించి తీసుకెళ్తామని స్పష్టత ఇచ్చారు. ఈ క్రమంలోనే తాజాగా స్పందించిన జగదీప్ ధన్‌ఖడ్ కాంగ్రెస్ నేతపై ఈ వ్యాఖ్యలు చేశారు.

# రాష్ట్ర ప్రజలకోసం రాజీనామాకైనా సిద్ధమే!

## ప్రజాసంక్షేమంకంటే నాకు ఏదీ ఎక్కువ కాదు: బెంగాల్ సిఎం మమతా బెనర్జీ



విద్యార్థి నాయకులు హాజరు కాకపోవడంతో సమావేశంలో ఒంటరిగా బెంగాల్ సిఎం మమతా బెనర్జీ

**కోల్‌కత్తా,సెప్టెంబరు 12:** బెంగాల్ రాష్ట్రప్రజల ప్రయోజనాలు,సంక్షేమం శ్రేయస్సుకోసం తానురాజీనామాకు కూడా సిద్ధమేనని టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ ప్రకటించారు. నిరవధిక సమ్మెచేస్తున్న వైద్యుల ప్రతినిధిబృందంతో చర్చలకు వేదికను ఏర్పాటుచేసి వారిని ఆహ్వానించిన తర్వాత రెండుగంటలు గడిచినా వారు రాకపోవడంతో మమతా బెనర్జీ ఉద్వేగభరితం అయ్యారు. తాను బాధితురాలు తిలోత్తమకు న్యాయం జరగాలనే కోరుకుంటున్నానని చెపుతూ తమ ప్రభుత్వం ఎప్పుడూ కూడా చర్చలకు సిద్ధమేనని అన్నారు. వైద్యుల నిరసనల ప్రభావంప్రజలపై పడుతోందని ఇప్పటివరకూ 23 మందికిపైగా చనిపోయిన అంశాన్ని గుర్తుచేసిన మమతా ఈ నిరసనల వెనుక మాస్టర్‌మైండ్ ఎవరన్నది తనకు తెలుసునని ప్రకటించారు. సంకుచిత స్వార్థప్రయోజనాలకోసం వారు ఈ కుట్రలుచేస్తున్నారని, రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకంటే తనకు ముఖ్యమంత్రి కుర్చీ ముఖ్యంకాదని ప్రకటించారు. సోషల్ మీడియాలో ప్రభుత్వ వ్యతిరేక సందేశాలను వ్యాప్తిచేస్తున్నారని, మా ప్రభుత్వాన్ని అవమానిస్తున్నారని, సామాన్య ప్రజలకు ఈ ఆందోళనలో రాజకీయ కోణం ఉందన్నది ఎలా తెలుస్తుందని, ఖచ్చితంగా దొడ్డిదారిన అధికారం పొందాలనుకుంటున్న వారి కుట్రలో వైద్యులు పావులుగా మారుతున్నారని ఆమె ఆందోళన వ్యక్తంచేసారు. ప్రజాశ్రేయస్సుకోసం తాను సిఎం కుర్చీనుంచి దిగిపోయేందుకు కూడా సిద్ధమేనని అన్నారు. తిలోత్తమకు న్యాయం జరగాలనే కోరుతున్నానని, సామాన్య ప్రజలకు వైద్యం అందాలన్నదే తన అభిమతమని అన్నారు. రెండుగంటలపాటు చర్చలకోసం వేచి ఉన్నామని సాయంత్రం ఐదు గంటలకుప్రారంభం కావాల్సిన సమావేశానికి వారు వచ్చేందుకు తిరస్కరించారని ఆమె గుర్తుచేసారు. తెరవెనుక వ్యక్తుల మార్గదర్శకాలను పాటిస్తున్నారని, ఈ ప్రతినిధి బృందంలో ఎక్కువమంది చర్చలకు మద్దతిస్తున్నారని ఆమె అన్నారు. అయితే ముగ్గురిలో ఇద్దరికి బయటినుంచి మార్గదర్శకాలు వస్తున్నాయని, తమ వద్ద మొత్తం సమాచారం ఉందని అన్నారు. వైద్యులను చర్చలకు వెళ్లవద్దనే వారికి సూచనలు అందుతున్నాయని తనకు అంతా తెలుసునని ఆమె చెప్పారు. సమావేశంలో ఖాళీ కుర్చీలమధ్య ఆమెఒక్కరేకూర్చుని రెండు గంటలపాటు వేచిచూసిన తర్వాత ఆమె వేదిక హాలును వీడి వెళ్లారు. అనంతరం మీడియాతో మాటాడారు.

కాగా చర్చలకోసం 32 మంది వస్తామని చెప్పారు. అయితే ప్రభుత్వం 15 మంది మాత్రమే రావాలని, అలాగే సమావేశం వివరాలను లైవ్‌స్ట్రీమింగ్ అంటేప్రత్యక్షప్రసారం వీలుకాదని ప్రభుత్వం స్పష్టంచేసింది. ప్రత్యక్ష ప్రసారం కావాలని డిమాండ్‌చేస్తూ వైద్యుల ప్రతినిధిబృందం సమావేశపు హాలులోకి రాలేదు. సమావేశం హాలులో రెండుగంటలపాటు వేచిచూసినా వైద్యుల బృందం ఎంతకూ రాకపోవడంతో ఆమె నిష్క్రమించారు.

# ఒడిశాలో మాజీ అగ్నివీర్‌లకు ప్రభుత్వం తీపి కబురు

**భువనేశ్వర్, సెప్టెంబర్ 12:** ఒడిశాలో మాజీ అగ్నివీర్‌లకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. గ్రూప్ సి,డి ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్ ప్రకటించింది. వీరిని యూనిఫామ్ సర్వీసుల్లోకి నేరుగా నియమించుకొంటామని పేర్కొంది. ఇది ప్రస్తుతం అమల్లో ఉన్న ఎక్స్ సర్వీస్‌మెన్ రిజర్వేషన్‌కు అదనంగా దీనిని అమలు చేయనున్నారు. గురువారం ముఖ్యమంత్రి మోహన్ మాఝి నేతృత్వంలో కేబినెట్ సమావేశమైంది. ఈ సందర్భంగా ఎక్స్ అగ్నివీర్ రూల్స్ 2024కు ఆమోదం తెలిపింది. పోలీస్, ఎక్సైజ్, అటవీశాఖ, అగ్నిమాపకదళం లేదా ఇతర శాఖల్లో వీరికి అవకాశాలు లభించనున్నాయి. నియామకాల సందర్భంగా మాజీ అగ్నివీర్‌లు ఖచ్చితంగా అర్హతలను పూర్తి చేయాల్సి ఉంటుంది. వీరికి ఫిజికల్ టెస్ట్ నుంచి మినహాయింపుతోపాటు వయస్సులో మూడేళ్ల వెసులుబాటు లభించనుంది. ఎన్నికల అనంతరం కేంద్ర ప్రభుత్వంకూడా అగ్నివీర్‌కు సంబంధించిన కీలక నిర్ణయాలను తీసుకొంది. వీరికి కేంద్ర పారా మిలిటరీ బలగాల్లో నియామకాలకు సంబంధించి సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్, బిఎస్ఎఫ్, ఆర్‌పిఎఫ్‌లు కీలక నిర్ణయం తీసుకున్నాయి. భవిష్యత్తులో చేపట్టే కానిస్టేబుల్ నియామకాల్లో 10 శాతం మాజీ అగ్నివీర్‌లకు రిజర్వ్ చేస్తున్నట్లు జులైలో ప్రకటించింది. త్రివిధ దళాల్లో అగ్నిపథ్ పథకాన్ని జూన్ 2022న కేంద్రం ప్రవేశపెట్టింది.

17 నుంచి 21 సంవత్సరాల వయసున్న యువత మాత్రమే అగ్నివీర్‌లుగా విధులు నిర్వహించేందుకు అర్హులుగా కేంద్రంపేర్కొంది. నాలుగేళ్లు ముగిసిన అనంతరం సర్వీస్ నుంచి తప్పుకొన్న అగ్నివీర్‌లకు పింఛను సౌకర్యాలు ఉండవు. వారిలో 25 శాతం మందిని మరో 15 ఏళ్ల పాటు రెగ్యులర్ సర్వీస్‌లో కొనసాగిస్తారు. దీనిపై తీవ్రస్థాయిలో విమర్శలు రావడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు రిజర్వేషన్లు ప్రకటించడం మొదలుపెట్టాయి.



# బిజెపి పాలిత రాష్ట్రాల్లో శాంతి భద్రతలు దారుణం

## మోడీపై ప్రియాంక, రాహుల్ ఆగ్రహం

**భోపాల్, సెప్టెంబరు 12:** మధ్యప్రదేశ్‌లో ట్రైనీ ఆర్మీ అధికారులపై జరిగిన సామూహిక అత్యాచార ఘటనపై కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ విచారం వ్యక్తం చేశారు. ప్రధాని మోడీతోపాటు అధికార బిజెపిని తీవ్రంగా విమర్శించారు. ఈ భయంకరమైన సంఘటన మొత్తం సమాజాన్ని సిగ్గుపడేలా చేసింది. బిజెపి పాలిత రాష్ట్రాల్లో శాంతిభద్రతలు దారుణంగా ఉన్నాయి. మహిళలపై రోజురోజుకు పెరుగుతున్న నేరాల పట్ల బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తున్నదని రాహుల్‌గాంధీ ఎక్స్ వేదికగా స్పందించారు. నేరస్థులు వరుస దారుణాలతో ప్రభుత్వంలో వైఫల్యం కొట్టొచ్చినట్లు కనబడుతుంది. ఆ ఫలితమే ఈ దారుణాలు అని వ్యాఖ్యానించారు. ట్రైనీ ఆర్మీ అధికారులపై జరిగిన దారుణం నా హృదయాన్ని ద్రవించి వేస్తుంది. మహిళల భద్రత గురించి ప్రధాని మోడీ ప్రసంగాలు చేస్తారు. మహిళలు మాత్రం రక్షణ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ నిరీక్షణ ఎప్పటికీ ముగుస్తుంది? అని ప్రియాంకగాంధీ ప్రశ్నించారు. దేశంలో ప్రతిరోజు 86 మంది మహిళలపై నిత్యం ఎక్కడో చోట దారుణాలు జరుగుతూనే ఉన్నాయని ట్వీట్‌లో పేర్కొన్నారు.

# ఆర్మీ అధికారులపై దాడి, గర్ల్‌ఫ్రెండ్‌పై అత్యాచారం

## నిందితుల్లో ఇద్దరు అరెస్టు, మరో నలుగురికోసం వేట

**భోపాల్, సెప్టెంబరు 12:** రాష్ట్రంలోని ఇండోర్ నగరం సరిహద్దుల్లో ఇద్దరు యువ ఆర్మీ అధికారులు, వారి మహిళా స్నేహితులపై ఆరేడుగురు సాయుధ దుండగులు దాడిచేసి వారిని దోపిడీచేసారు. ఇండోర్ జిల్లా సరిహద్దుల్లోని ఒక సుందర ప్రాంతానికి వీరంతా కలిసి వచ్చారు. వారిని దోపిడీ చేయడంతోపాటు మహిళల్లో ఒకరిపై సామూహిక అత్యాచారంచేసి సమీప అడవుల్లో వదిలివేసి వెళ్లిపోయారు. ఈ ఘటనకు సంబంధించి ఇద్దరు నిందితులను అరెస్టుచేసారు. ఇండోర్ సరిహద్దుల్లోని జామ్‌గేట్ అనే పిక్నిక్ స్పాట్ వద్ద ఈ దుస్సంఘటన జరిగింది. బడ్‌గోండా పోలీస్ స్టేషన్‌పరిధిలోని ఎంహౌ సబ్ డివిజన్ పరిధిలోకి ఈప్రాంతం వస్తుంది. ఇండోర్ జిల్లాకేంద్రానికి 50 కిలోమీటర్ల దూరంలో ఈస్పాట్ ఉంది. ఇద్దరు ఆర్మీ యువ అధికారులు ఎంహౌ కంటోన్మెంట్ ప్రాంతంలో శిక్షణ పొందుతున్నారు. మంగళవారం రాత్రిపొద్దుపోయిన తర్వాత వారిద్దరి గర్ల్‌ఫ్రెండ్స్‌తో కలిసి తిరిగి వస్తున్నారు. ఈసమయంలోనే ఆరేడుగురు సాయుధ దుండగులు వారిని చుట్టుముట్టారు. ఆ ప్రాంతంలోని గిరిజన గ్రూపునకు చెందినవారుగా వీరిని అనుమానిస్తున్నారు. ఈబృందం ఆర్మీ అధికారులు, వారి మహిళా స్నేహితులను గుర్తించి చుట్టుముట్టి వారిని తీవ్రంగా కొట్టారు. మొత్తం అందరిలో ఒక ఆర్మీ అధికారి, మహిళను ఈ దుండగులు వదిలివేసారు. భారీ సొమ్ముతో తిరిగి రావాలని లేనిపక్షంలో మరో ఇద్దరిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని హెచ్చరించారు. గంటగడిచినా వారు తిరిగి రాకపోవడంతో సాయుధులు వారి వెంట ఉన్న మహిళను సమీపంలోని అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లి సామూహికంగా అత్యాచారంచేసారు.

ఆర్మీ హెడ్‌క్వార్టర్లలో ఈ సమాచారం ఫిర్యాదు చేయడంతో వెంటనే స్థానిక పోలీసులను అలర్ట్ చేసారు. పోలీసుల రాకను గుర్తించిన దండగులు ఆర్మీ అధికారి ఆతనితో ఉన్న మహిళను వదిలేసి పరారయ్యారు. అయితే పోలీసులు వారిలో ఇద్దరిని అరెస్టుచేసారు. దాడి,అత్యాచారం, లైంగిక హింస, దోపిడీ వంటి నేరాలపై కేసునమోదు చేసామని, భారతీయ న్యాయసంహిత సెక్షన్ల ప్రకారం వీరిపై కేసులునమోదుచేసినట్లు తెలిపారు. అరెస్టుఅయిన ఇద్దరుకూడా తరచూ నేరాలకు పాల్పడుతున్నవారుగానే గుర్తించారు.

# రూ.2వేల కోట్ల ట్రేడింగ్ స్కాం.. నటి అరెస్టు

**గౌహతి, సెప్టెంబర్ 12:** అసోంలో కలకలం సృష్టించిన ఆన్‌లైన్ స్టాక్ ట్రేడింగ్ స్కామ్‌లో ఒక నటిని పోలీసులు అరెస్టు చేశారు. గురువారం స్పెషల్ టాస్క్‌ఫోర్స్ నటి సుమిబోరా, ఆమె భర్త తార్కిక్ బోరాను అదుపులోకి తీసుకుందని పోలీసులు ఉన్నతాధికారులు వెల్లడించారు. ఈ కేసులో వీరిపై ఇప్పటికే లుకౌట్ నోటీసులు జారీ అయిన నేపథ్యంలో తాజాగా వారి అరెస్టు చోటుచేసుకుంది. అసోం పోలీసులు ఇటీవల రూ.2 వేల కోట్ల కుంభకోణం గుట్టు రట్టు చేశారు. పెట్టుబడిని రెట్టింపు చేస్తామంటూ స్టాక్ మార్కెట్ ఇన్వెస్ట్‌మెంట్ల పేరిట ప్రజల నుంచి మోసగాళ్లు సొమ్మును సమీకరించారు. ఈ కేసులో ఇప్పటికే విశాల్ ఫుకాన్‌ను అరెస్టు చేశారు. 60 రోజుల్లో పెట్టుబడులపై 30 శాతం రాబడి వస్తుందని విశాల్ నమ్మబలికాడు. నాలుగు నకిలీ సంస్థలను స్థాపించి, అసోం చిత్ర పరిశ్రమలో పెట్టుబడులు పెట్టాడు. పలు ఆస్తుల్ని కూడబెట్టాడు. ఈ కుంభకోణంలో బోరా దంపతులతో పాటు మరికొందరిపైనా ఆరోపణలు వచ్చాయి. అతడి అరెస్టు తర్వాతే వీరిని పోలీసులు విచారణకు పిలిచారు.

అయితే వీరు హాజరు కాకపోవడంతో లుకౌట్ నోటీసులు జారీ చేసి, తాజాగా అదుపులోకి తీసుకున్నారు. సదరు నటి వీడియో సందేశాన్ని విడుదల చేశారు. 'పరువుకు నష్టం కలిగించేలా నా కుటుంబంపై వార్తలు వస్తోన్న నేపథ్యంలో నేను పోలీసుల ముందు లొంగిపోవాలని, విచారణకు సహకరించాలని నిర్ణయించుకున్నాను. నేను ఎక్కడికి పారిపోలేదు. మీడియాలో వస్తోన్న కథనాలతో మాకు ఎదురైన వేధింపుల వల్ల మేం పబ్లిక్‌కు దూరంగా ఉన్నాం. ఆ వార్తల్లో 10 శాతం కూడా వాస్తవం లేదు' అని వెల్లడించారు. ఆమె లొంగిపోతానని చెప్పిన మరుసటి రోజే పోలీసులు అదుపులోకి తీసుకోవడం గమనార్హం. ఇదిలా ఉంటే తొలుత మీడియా కథనాల్లో ఈ స్కామ్‌విలువ రూ.22 వేల కోట్లు అని రాగా తర్వాత ఆ మొత్తం రూ.2 వేల కోట్లుగా పేర్కొన్నాయి.

# మద్యంపాలసీ కేసులో కేజ్రీవాల్‌కు దక్కని ఊరట



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** మద్యం విధానానికి సంబంధించిన సిబిఐకేసులో ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఇప్పటికీ ఊరట లభించలేదు. ఈ కేసులో ఆయన దాఖలుచేసిన బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీర్పురిజర్వుచేసింది. శుక్రవారం ఈ పిటిషన్‌పై తీర్పును వెలువరించనున్నది. సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో తేదీని కూడా ప్రకటించారు. మద్యం విధానానికి సంబంధించిన సిబిఐ కేసులో తన అరెస్టును సవాల్ చేయడంతోపాటు బెయిల్‌కోసం అభ్యర్థిస్తూ కేజ్రీవాల్ రెండు వేరువేరు పిటిషన్లు దాఖలు చేసారు. దీనిపై సుప్రీంకోర్టులో విచారణ ముగిసింది. కేజ్రీవాల్‌తరపున అభిషేక్ మనుసింఘ్వి వాదిస్తూ సిబిఐ తీరుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసారు. మద్యం విధానంపై కేసు నమోదుచేసిన తర్వాత రెండేళ్లవరకూ సిఎంను అరెస్టుచేయలేదని, ఎప్పుడైతే ఇడి కేసులో బెయిల్ వచ్చిందో వెంటనే సిబిఐ ఇన్స్యూరెన్స్ అరెస్టుకు పాల్పడిందని, అరెస్టుకు ముందు ఎలాంటి నోటీసులు కూడా పంపించలేదని కోర్టుకు వివరించారు. మరోవైపు కేజ్రీవాల్ బెయిల్ అభ్యర్థనను సిబిఐ వ్యతిరేకించింది. ఈకేసులో బెయిల్ కోసం ఆయన సెషన్స్ కోర్టుకు వెళ్లకుండా నేరుగా హైకోర్టుకువెళ్లారని సుప్రీం దృష్టికి తీసుకొచ్చింది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వుచేసింది. ఇక మనీలాండరింగ్ కేసులో ఈ ఏడాది మార్చి 21నఇడి అధికారులు కేజ్రీవాల్‌ను అరెస్టుచేసిన సంగతి తెలిసిందే. ఈకేసులో ఇప్పటికే మధ్యంతర బెయిల్ మంజూరయింది. అయితే సిబిఐకేసులోనూ కేజ్రీవాల్ అరెస్టు అయ్యారు. గతజూన్ 27 నుంచి సిబిఐ జ్యుడిషియల్ కస్టడీలో తీహార్‌జైలులోనే ఉన్నారు.

# నమాజ్ వేళల్లో హిందూ ప్రార్థనలు ఆపేయాలి

## బంగ్లాదేశ్‌లో యూనస్ ప్రభుత్వం కొత్త ఆదేశాలు




**ఢాకా, సెప్టెంబరు 12:** బంగ్లాదేశ్‌లోని తాత్కాలిక ప్రభుత్వం హిందూ మతస్తులను దుర్గాపూజ వేడుకల్లో పెద్దఎత్తున గీతాలాపనలు, మైకులు పెట్టవద్దని ఆదేశాలు జారీచేసింది. నమాజ్, అజన్ సమయాల్లో హిందూమత ప్రార్థనలను పెద్దశబ్దంతో కొనసాగించవద్దంటూ యూనస్ తాత్కాలికప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. బంగ్లాదేశ్ హోం వ్యవహారాల సలహాదారు లెఫ్టినెంట్ జనరల్ ఎండి జహంగీర్ ఆలమ్ చౌదరి మాట్లాడుతూ పూజా కమిటీలకు ఇప్పటికే ఆదేశాలిచ్చామని, వారి ఆవరణల్లో ఉన్న సౌండ్ వ్యవస్థలను నిలిపివేయాలని కోరామని, అజన్; నమాజ్ సమయాల్లో ఈ ప్రార్థనలు, భక్తిగీతాలాపనలు వద్దని చెప్పామన్నారు. శాంతిభద్రతలను కట్టుదిట్టంగా కొనసాగిస్తామని, ఢాకా సచివాలయం వద్ద దుర్గాపూజకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. మొత్తం 32,666 పూజామండపాలను బంగ్లాదేశ్ మొత్తంగా ఈ ఏడాది ఏర్పాటు చేసారని, గత ఏడాది 33,431 ఏర్పాటయితే ఈ ఏడాది మరింతగాపెరిగాయన్నారు. మైనార్టీ హిందూ మత స్తులపై బంగ్లాలో దాడులు పెరుగు తున్న తరుణంలోప్రభుత్వ ఆదేశాలు ఇపుడు మరింత హింసకు ఆజ్యం పోసేవిగా మారాయి. బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా ఆవామీలీగ్ పార్టీ ప్రభుత్వం పతనం అయిన తర్వాత హసీనా రాజీనామా అనంతరం మైనార్టీ హిందువులపై దాడులు విపరీతంగాపెరిగాయి. ఇటీవలే షాపోరన్ ప్రాంతంలో హిందూ ప్రార్థనా మందిరం పైనా దాడులు చేసారు. అయితే హిందూ మతస్తుల పైనా, హిందూ మందిరాలకు భద్రత కల్పించాల్సిన బాధ్యత మాదేనని ఇందుకు సంబంధించి కఠిన మార్గదర్శకాలుకూడా జారీచేసినట్లు చెప్పారు.

పూజా మండపాలకు నిరంతర బందోబస్తును కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి అపోహలకు తావులేకుండా దుర్గా పూజలను నిరాఘాటంగా చేసుకునేవీలుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

# గాజాలో ఇజ్రాయెల్ దాడులు ఆమోదయోగ్యం కాదు

## దాడిలో ఐక్యరాజ్యసమితి సిబ్బంది ఆరురురు మృతి



**జెరూసలేం, సెప్టెంబరు 12:** ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం అటు గాజా ప్రజలు, ఇటు వారి సహాయార్థం సేవలందిస్తోన్న సిబ్బంది ప్రాణాల మీదకు తెస్తోంది. బెంజమిన్ నెతన్యాహు సేనలు పాఠశాల, కొన్ని ఇళ్లపై జరిపిన వైమానిక దాడిలో 34 మంది ప్రాణాలు కోల్పోయారని స్థానిక ఆస్పత్రితెలిపింది. వారిలో తమ సిబ్బంది కూడా ప్రాణాలు కోల్పోయారని ఐక్యరాజ్య సమితి (యుఎన్) వెల్లడించింది. ఈ మేరకు యుఎన్ చీఫ్ ఆంటోనియో గుటెరస్ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. 'గాజాలో జరుగుతున్నది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. అంతర్జాతీయ మానవతాచట్టం ఉల్లంఘనలను వెంటనేఆపాలి. యుఎన్ పాలస్తీనియన్ రిఫ్యూజీ ఏజెన్సీకి చెందిన ఆరుగురు సభ్యులు ప్రాణాలు కోల్పోయారు' అని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై యుఎన్‌ఆర్‌డబ్ల్యుఎ విడిగా పోస్టు పెట్టింది. 'నుసీరత్‌లోని పలు ప్రాంతాలు, ఒక పాఠశాలపై జరిగిన వైమానిక దాడుల్లో ఆరుగురు మా సహచర సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ఈ స్థాయిలో నష్టం జరగడం ఇదే తొలిసారి. వారంతా శరణార్థులకు సాయంగా ఉంటూ విధులు నిర్వర్తిస్తున్నారు. వారి కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. యుద్ధం మొదలైన దగ్గరి నుంచి ఆ పాఠశాలపై ఇప్పటికి ఐదుసార్లు దాడి జరిగింది. ఇక్కడ 12వేల మంది శరణార్థులు ఆశ్రయం పొందుతున్నారు. వారిలో మహిళలు, చిన్నారులే ఎక్కువగా ఉన్నారు. గాజాలో ఎవరూ సురక్షితంగా లేరు. ఎవరినీ వదలిపెట్టడం లేదు. పాఠశాలలు, పౌరులకు సంబంధించిన మౌలిక సదుపాయాలపై దాడులు జరగకూడదు. పాఠశాలలు, వాటి పక్కన ఉన్న ప్రాంతాలను ఘర్షణపరమైన ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవద్దని కోరుతున్నాం' అని అభ్యర్థించింది.

ఇజ్రాయెల్-హమాస్ పోరులో ఇటు గాజాలో.. ఇటు వెస్ట్‌బ్యాంకులో రక్తపాతం కొనసాగుతోంది. పాఠశాల నుంచి హమాస్ మిలిటెంట్లు కార్యకలాపాలు కొనసాగిస్తున్నారని, అందుకే దాడి చేశామని ఇజ్రాయెల్ సైన్యం ఐడిఎస్ ప్రకటించింది. వెస్ట్‌బ్యాంక్‌లో ఇజ్రాయెల్ సైనిక ఆపరేషన్ కొనసాగుతోంది. ట్యూబస్ నగరంలో మిలిటెంట్లు లక్ష్యంగా నిర్వహించిన వైమానిక దాడిలో ఐదుగురిని హతమార్చినట్లు నెతన్యాహు సైన్యం తెలిపింది.

**అలాగైతే కాల్పుల విరమణకు మేం సిద్ధం : హమాస్**

కొత్త షరతులేవీ లేకుంటే యుఎస్ ప్రతిపాదించిన కాల్పుల విరమణ ఒప్పందం తమకు ఆమోదయోగ్యమేనని హమాస్ వెల్లడించింది. మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్న ఖతార్ ప్రధాని షేక్ మహమ్మద్ బిన్ అబ్దుల్ రహమాన్ అల్‌తానీ, ఈజిప్టు ఇంటెలిజెన్స్ చీఫ్ అబ్బాస్ కమెల్‌తో దోహాలో జరిగిన సమావేశంలో హమాసన సీనియర్ అధికారి ఖలీల్ అల్ హయ్యా పాల్గొన్నారని, షరతులు లేని సంధికి అంగీకరించాలని తెలిపింది.

# ప్రపంచ పర్యాటక పటంలో తెలంగాణకు ప్రత్యేక స్థానం




## సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవడానికి కృషి

## ఇరాన్ పర్యాటక రోడ్‌షోలో మంత్రి జూపల్లి

## హైదరాబాద్‌తో మా దేశానికి ప్రత్యేక అనుబంధం : షల్బాఫియాన్

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** ప్రపంచ పర్యాటక పటంలో తెలం గాణ ప్రముఖ గమ్యస్థానంగా ఉద్భవించిందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పర్యాటకులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు వారసత్వ పరిరక్షణ, స్థానిక కళలు, హస్తకళలను ప్రోత్స హించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. గురు వారం ఇక్కడి ఓ హోటల్‌లో ఇరాన్ పర్యాటక రోడ్‌షో జరిగింది. ఈ రోడ్ షోలో ఇరాన్ డిప్యూటీ మంత్రి షల్బాఫియాన్, ఇరాన్ కాన్సులేట్ జనరల్ మైదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ ఇరాన్ సాంస్కృతిక సంపద గురించి మరింత లోతుగా తెలుసుకోవడానికి ఇరుదేశాల మధ్య పర్యాటక సంబంధాలను బలోపేతం చేయడానికి ఈ రోడ్‌షో ఒక గొప్ప వేదికగా నిలిచిందని అన్నారు.

ఇరాన్ పర్యాటక ఆకర్షణలపై అవగాహన కల్పించుకునే అవకాశం లభించిందని, సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణ పర్యాటక శాఖ అమలుచేస్తున్న చురుకైన విధానాలు, కార్యక్ర మాలతో సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవడంలో కీలకపాత్ర పోషిస్తు న్నట్లు చెప్పారు. హైదరాబాద్ సుసంపన్న సాంస్కృతిక వారసత్వాన్ని కుతుబ్ షాహీ రాజ వంశం శాశ్వత వారసత్వాన్ని పరిరక్షించడానికి కుతుబ్‌షాహీల సమాధులను పునరుద్ధరించడం మా నిబద్ధతకు నిదర్శనమని చెప్పారు. పర్యాటకం అంటే కొత్త ప్రదేశాలను సందర్శించడం మాత్రమే కాదనీ, మనుషులతో సంబంధాలు ఏర్పరచుకోవడంతోపాటు ఆర్థికాభివృద్ధి, సాంస్కృతిక పరిరక్షణ కోసం పాటు పడటమని అన్నారు.

ఇరాన్ డిప్యూటీ మంత్రి షల్బాఫియాన్ మాట్లాడుతూ ఇరాన్ పట్ల సానుకూల వాతావరణాన్ని ప్రమోట్ చేయడం, అంతర్జాతీయ పర్యాటకులను రప్పిం చడం, కొత్త వ్యాపార అవకాశాలను సృష్టించడం లక్ష్యంగా భారతదేశంలో పర్యాటక రోడ్‌షో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సందర్శకుల మార్పిడి వల్ల రెండు దేశాల్లో పర్యాక రంగం అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇరాన్, భారతదేశం మధ్య ఎన్నోయేళ్లుగా లోతైన సాంస్కృతిక, కళాత్మక సంబంధాలు ఉన్నాయని, ముఖ్యంగా హైదరాబాద్ నగరంతో కూడా ఇరాన్‌కు ప్రత్యేకమైన అనుబంధం ఉందనీ, హైదరాబాద్ రెండుదేశాలను కలిపే వారధిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇరాన్ కాన్సుల్ జనరల్ మైదీ మాట్లాడుతూ ఇండియా–ఇరాన్ పర్యాటకులు రెండు దేశాల్లో పర్యటించడం వల్ల ఇరుదేశాల మధ్య సంబంధాలు మరింతగా మెరుగుపడతాయనీ, ఒకరి నొకరు అర్థం చేసుకోవడంతోపాటు సాంస్కృతిక మార్పిడి జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ అమీర్‌అలీఖాన్, ఇరాన్ కాన్సులేట్ సెకండ్ మొగద్దమి, ఇరాన్ టూరిజం డైరెక్టర్ షోజేహి, రీజినల్ పాస్‌పోర్ట్ అధికారి స్నేహజ, తెలంగాణ పర్యాటక శాఖ డైరెక్టర్ ఇలా త్రిపాఠి వివిధ ట్రావెల్స్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సిపి కార్యాలయం వద్ద ఉద్రిక్తత

## అరికెపూడి గాంధీపై హత్యాయత్నం కేసు నమోదుకు బిఆర్ఎస్ డిమాండ్

## పోలీసుల కాన్వాయిని అడ్డుకున్న బిఆర్ఎస్ కార్యకర్తలు

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** పిఎసి కమిటీ ఛైర్మన్‌గా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడంతో మొదలైన విమర్శల పర్వం ఇవాళ తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులకు దారితీసింది. పరస్పర సవాళ్లు–ప్రతిసవాళ్ల ఎడిసోడ్‌లో అరిగపూడి గాంధీ ఇంటికి వెళ్ళనివ్వకుండా బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని పోలీసులు హౌజ్ అరెస్టు చేయడం, ఆయన నివాసంపై కాంగ్రెస్ దాడిని ఖండిస్తూ...ఎమ్మెల్యే అరిగపూడి గాంధీపై హత్యాయత్నం కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిర్వహించిన ఆందోళన ఉద్రిక్తతలకు దారితీసింది. దీంతో పోలీసులు అరెస్టు చేశారు. సైబరాబాద్ పోలీసు కమిషనర్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు సీనియర్ నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు ముందు జాగ్రత్తగా హరీష్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, పల్లా రాజేశ్వరరెడ్డి సహా మరికొందరు బిఆర్ఎస్ నాయకులను పోలీసులు అదుపులోకి నగరంలోని కేశంపేట పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఫలితంగా ముందే సమాచారం అందుకున్న బిఆర్ఎస్ నాయకులు కేశంపేట మండలం కొత్తపేటలో పోలీసుల కాన్వాయ్‌ని అడుకోవడం, రోడ్డుపై రాళ్ళు, వాహనాలు అడ్డుపెట్టి వాహనాల్ని ముందుకు వెళ్లకుండా అడ్డుపడ్డారు.



# బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్

**హైదరాబాద్ (బేగంపేట) సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** రాంగోపాల్‌పేట డివిజన్ లో గురువారం నిర్వహించిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ పాల్గొని క్యాడర్‌లో జోష్ నింపారు. ఈ సందర్భంగా రాంగోపాల్‌పేట డివిజన్ కార్పొరేటర్ చీరె సుచిత్ర శ్రీకాంత్, మహంకాళీ జిల్లా అధ్యక్షుడు బూర్గుల శ్యాంసుందర్‌గౌడ్‌తోపాటు కేంద్రమంత్రి బండి సంజయ్ జనరల్‌బజార్, పాన్‌బజార్‌లలోని పలు దుకాణ దారులను పలుకరిస్తూ వారికి ఆన్‌లైన్ సభ్యత్వ నమోదు చేయిం చారు. సభ్య త్వ నమోదు కార్యక్రమంలో బండి సంజయ్‌కుమార్‌కు క్యాడర్ ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో బూర్గుల శ్యాంసుందర్‌గౌడ్, మాజీ ఎమ్మె ల్యేలు మర్రి శశిధరరెడ్డి, కృష్ణయాదవ్, మాజీ మేయర్ బండ కార్తీకరెడ్డి, కార్పొ రేటర్ చీరె సుచిత్ర శ్రీకాంత్, సీనియర్ బీజేపీ నాయకులు నెమలి ఆనంద్, నాయకులు వజనాల దయానందరావు, సందీప్ వర్మ, రఘుప్రసాద్, ప్రతాప్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# పెసర్లు కొనుగోలు చేయలేమన్న మార్క్‌ఫెడ్

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన వర్షాలతో తడిసిపోయిన పెసర్లను కొనుగోలు చేసేందుకు మార్క్‌ఫెడ్ నిరాకరిస్తోంది. నాఫేడ్ నిబంధనలు ప్రకారం తడిసిన పెసలను కొనుగోలు చేయడం జరగదని మార్క్‌ఫెడ్ అధికారులు తేల్చిచెబుతున్నారు. దీంతో రైతాంగం ఆందోళన చెందుతోంది. నిబంధనల ప్రకారం పెసర్లలో తేమ శాతం 12 కంటే మించితే వాటిని కొనుగోలు చేయలేమని అంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 64 వేల ఎకరాల్లో పెసరను సాగైంది. తద్వారా 17,800 టన్నుల మేర దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. రాష్ట్రంలోని అత్యధికంగా ఉమ్మడి వరంగల్, ఖమ్మం, మహబూబాబాద్, కామారెడ్డి తదితర జిల్లాల్లో అత్యధికంగా రైతులు పెసర్లను సాగు చేశారు. ఇప్పుడు తడిసిన పెసర్లను కొనుగోలు చేసేది లేదని మార్క్‌ఫెడ్ నిరాకరిస్తుండటంతో రైతుల పరిస్థితి దయనీయంగా తయారయింది.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ, నీలా వెంకటేష్ తదితరులు

# మంత్రివర్గ విస్తరణలో నలుగురు బిసిలకు అవకాశం కల్పించాలి : ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** త్వరలో విస్తరించబోయే మంత్రి వర్గంలో నలుగురు బిసిలకు అవకాశం కల్పించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు. ఎంపి ఆర్.కృష్ణయ్య సిఎం రేవంత్‌రెడ్డిని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం విద్యానగర్‌లోని బిసిభవన్‌లో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కృష్ణయ్య మాట్లాడుతూ గత మంత్రివర్గంలో బిసిలకు కేవలం రెండు కేటా యించి ప్రాధాన్యత లేని శాఖలు అప్పజెప్పారన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి బిసిల పట్ల తనవైఖరి మార్చుకుని అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బిసికులాల జనాభా లెక్కలు ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ ఛైర్మన్ నీలా వెంకటేష్, ప్రధాన కార్యదర్శి నందగోపాల్, బిసి ఐక్యవేదిక అధ్యక్షులు అనంతయ్య , సతీష్, రాజేందర్, నిఖిల్, రవి, బాలస్వామి, మణికంఠ,బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎనిమిది జిల్లాల్లో పామాయిల్ ఇండస్ట్రీస్ ఏర్పాటు

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** తెలంగాణలోని ఎనిమిది జిల్లాల్లో పామాయిల్ ఇండస్ట్రీలను ఏర్పాటు చేయాలని ఉద్యాన శాఖ నిర్ణయించింది. ఇందుకు అనుగుణంగా 2024–25 ఆర్థిక సంవత్సరంలో లక్ష ఎకరాల్లో ఆయిల్‌పామ్ పంటను సాగు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అనుకూలమైన జిల్లాల్లో ఆయిల్‌పామ్ సాగుకు ప్రణాళికను రూపొందించింది. అందుకు అనుగుణంగా జిల్లాల వారీగా లక్ష్యాలను నిర్ధారించింది. రాష్ట్రంలోనే అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 13 వేల ఎకరాల్లోను, అత్యల్పంగా ఆసిఫాబాద్ జిల్లాలో ఆయిల్‌పామ్ సాగును చేపట్టాలని లక్ష్యంగా కలిగి ఉంది. తెలంగాణలో అధికారులు నిర్ధారించిన ఆయిల్‌పామ్ సాగు లక్ష్యాలు ఈ విధంగా ఉన్నాయి. ఖమ్మం జిల్లాలో 13 వేల ఎకరాల్లోను, కొత్తగూడెంలో 11 వేల ఎకరాలు, నల్లగొండలో 6,700 ఎకరాలు, మహబూబాబాద్‌ల 5,000 ఎకరాలు, సిద్ధిపేట్‌లో 4,800 ఎకరాలు, సూర్యాపేట్‌లో 4,800 ఎకరాలు, నిర్మల్‌లో 4,200 ఎకరాలు, జగిత్యాలలలో 3,850 ఎకరాలు, వరంగల్‌లో 3,800 ఎకరాలు, భువనగిరిలో 3,500 ఎకరాలు, జనగామ్‌లో 3,400 ఎకరాలు, నాగర్‌కర్నూల్ జిల్లాలో 3,000 ఎకరాల్లోనూ ఆయిల్‌పామ్‌ను సాగు చేయాలని లక్ష్యాలను నిర్ణయించింది.

# నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్‌పై దృష్టి సారించాలి

## ఎక్సైజ్ శాఖ కమిషనర్ శ్రీధర్

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్ నియంత్రణపై దృష్టి సారించాలని ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ కమిషనర్ ఇ.శ్రీధర్ ఆ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం డ్రగ్స్ నిర్మూలనకై తీసుకున్న నిర్ణయాన్ని పూర్తి స్థాయిలో కట్టడికి నిరంతరం దాడులు నిర్వహించాలని పేర్కొన్నారు. గురువారం ఎక్సైజ్ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్‌తో పాటు రంగారెడ్డి డిప్యూటి కమిషనర్ దశరథ్, అసిస్టెంట్ కమిషనర్ కిషన్‌తో కలిసి సే నో టు డ్రగ్స్ టీ షర్ట్స్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్‌పై ఎప్పటికప్పుడు దాడులు నిర్వహిస్తూ ఎక్సైజ్ శాఖ ప్రతిష్టను పెంచాలని సూచించారు. నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్ నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. దేశానికి ఎంతో ఉపయోగపడే యువత డ్రగ్స్ బారిన పడకుండా చూడాలనీ ఎక్సైజ్ యంత్రాంగాన్ని ఆదేశించారు. అనంతరం రంగారెడ్డి జిల్లాలో ఎన్‌డిపిఎల్ పట్టివేత, రెవెన్యూతోపాటు ఇతర అంశాలపై దశరథ్ సమీక్ష నిర్వహించారు.

# లాడ్జిపై నుంచి దూకి యువకుడి ఆత్మహత్య

**హైదరాబాద్ (చిక్కడపల్లి), సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** ఓ యువకుడు ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లో ఓ లాడ్జిపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చిక్కడపల్లి పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. గురువారం స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అదిలాబాద్ జిల్లా బజార్హత్నూర్ గ్రామానికి చెందిన మాధవ్ కుమారుడు గజానంద్(24) గత కొన్ని రోజుల కింద హైదరాబాద్ నగరానికి ఏదైనా ఉద్యోగం చేయాలనే సంకల్పంతో వచ్చి ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని ఓ హాస్టల్‌లో ఉంటూ లాడ్జిలో ఉద్యోగం సంపాదించాడు. బుధవారం లాడ్జిపైకి ఎక్కిన గజానంద్ పై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టు మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. చిక్కడపల్లి పోలీసులు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు నిర్వహించిన పోలీసులు మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. ఆత్మహత్యకు కారణాలు తెలియరాలేదు.



సీతారామ్ ఏచూరి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న సిపిఎం రాష్ట్ర నేతలు

# ఉత్తమ పార్లమెంటేరియన్ సీతారాం ఏచూరి

## సిపిఎం రాష్ట్ర కమిటీ

**హైదరాబాద్ (చిక్కడపల్లి), సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** గొప్ప సైద్ధాంతిక, సిబద్ధతగల నేత, ఉత్తమ పార్లమెంటేరియన్ సీతారాం ఏచూరి అని సిపిఎం రాష్ట్ర కమిటీ గురువారం ఘనంగా నివాళులు అర్పించింది. గురువారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అకాల మరణం చెందిన సీతారాం ఏచూరి నివాళులు అర్పించారు. సిపిఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సిపిఎం రాష్ట్ర నేత జి.నాగయ్య, పలు ప్రజాసంఘాలకు చెందిన నేతలు, కార్యకర్తలు పాల్గొని ప్రసంగించారు. ఏచూరి ఇక లేరన్న వార్తను జీర్ణించుకోలేకపోతున్నామని, ఆవేదన వ్యక్తం చేశారు. 50 ఏళ్ళ తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో వామపక్ష, ప్రజాతంత్ర ఉద్యమాలకు దశ, దిశా, నిర్దేశం చేశారని వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమ సమయంలో పార్టీ సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొన్నప్పుడు, ఎప్పటికప్పుడు మార్గదర్శనం చేస్తూ అండగా నిలిచారన్నారు. విద్యుత్తు పోరాటం, భూ పోరాటాల సందర్భంగా విలువైన సూచనలు, సలహాలిచ్చారని, ఎస్టీ, ఎస్సీ సబ్‌ప్లాన్ చట్టం పోరాటం సందర్భంగా అండగా నిలబడ్డారని అన్నారు. ఏచూరి చూపిన బాటలో పయనించడం ద్వారా ఆయన ఆశయాల సాధనకు ప్రతినబూనాలన్నారు. వామపక్ష, ప్రజాతంత్ర శక్తుల మధ్య అనేక భిన్నాభిప్రాయాలున్నా వాటిని ఒప్పించి, మెప్పించి ఒకేవేదిక మీదికి తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని చెప్పారు. నేపాల్‌లో రాజకీయ సంక్షోభం తలెత్తినప్పుడు అక్కడ పరిస్థితిని చక్కదిద్దేందుకు వీలుగా ఆ దేశ వామపక్షాల ఆహ్వానంమేరకు ఏచూరి అక్కడికి వెళ్లారని గుర్తుచేశారు. అంతటి కమ్యూనిస్ట్ మేధావి అయిన సీతారామ్ మరణం దేశానికి తీరని లోటన్నారు.

**సీతారామ్ ఏచూరి మరణం పట్ల సంతాపం: హెచ్ఎంఆర్ ఎండి ఎన్‌విఎస్ రెడ్డి**

సిపిఎం జాతీయ నేత సీతారామ్ ఏచూరి మరణం పట్ల హైదరాబాద్ మెట్రోరైల్ ఎండి డాక్టర్ ఎన్‌విఎస్.రెడ్డి ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. అనేక జాతీయ, అంతర్జాతీయ సమస్యలపై సీతారామ్ ఏచూరికి ఉన్న అవగామనను ప్రతిబింబిస్తూ ఎవరైతే అందరినీ కన్విన్స్ చేసేలా మాట్లాడగలుతారో వారే విద్యార్థి నాయకత్వ పదవులకు ఎన్నికయ్యేవారని, ఈ డిబేట్‌లలో ఏచూరి చేసే ప్రసంగాలు తనకు ఇప్పటికీ గుర్తున్నాయన్నారు. ఉన్నత కుటుంబంలో జన్మించిన సీతారామ్ ఏచూరి తన యావజ్జీవితాన్ని పేద ప్రజల సమస్యల పరిష్కారానికి అంకిత చేశారన్నారు.

## ఎంబిబిఎస్, బిడిఎస్ కోర్సుల ప్రవేశాల్లో స్థానికత వ్యవహారం..

# హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టును ఆశ్రయించిన రాష్ట్ర ప్రభుత్వం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 12:** ఎంబిబిఎస్,బిడిఎస్ కోర్సులలో ప్రవేశాలకు స్థానికత అంశంపై హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం గురువారం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. వెంటనే విచారణకు స్వీకరించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనాన్ని కోరింది. తెలంగాణలోని మెడికల్,డెంటల్ కాలేజీల్లో చేపట్టనున్న ప్రవేశాల్లో తెలంగాణలో శాశ్వత నివాసం ఉంటున్న స్థానికులకు అవకాశం కల్పించాల్సిందేనని ఇటీవల హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. మెడికల్ అడ్మిషన్ల నిబంధనలకు జీవో 33 ద్వారా చేసిన సవరణ 3(ఏ)ను రద్దు చేస్తే దేశ వ్యాప్తంగా ఉన్న వారంతా 85శాతం స్థానిక కోటా కింద ప్రవేశాలు పొందే అవకాశం ఉందని పేర్కొంది. ఈ కారణంగానే ప్రభుత్వం తీసుకొచ్చిన సవరణ జీవోను రద్దు చేయడం లేదని తన 71 పేజీల తీర్పులో పేర్కొంది. అయితే,విద్యార్థుల స్థానికతను నిర్ధారించడానికే ఎలాంటి మార్గదర్శకాలు లేవని, వాటిని రూపొందించే అవకాశాన్ని ప్రభుత్వానికి ఇస్తున్నామని తెలిపింది. తెలంగాణలో చదువుకోలేదన్న కారణంతో ఎంబిబిఎస్,బిడిఎస్ అడ్మిషన్ నిరాకరించరాదని ఆదేశాల్లో పేర్కొంది. తాజాగా హైకోర్టు తీర్పుపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేసింది. ఈ కేసును వెంటనే విచారణకు స్వీకరించాలని ప్రధాన న్యాయమూర్తి దర్మాసనం వద్ద తెలంగాణ తరఫు న్యాయవాది గోపాల్ శంకర్ నారాయణ మెన్షన్ చేశారు. పిటీషన్‌ను త్వరలోనే విచారణ జాబితాలో చేస్తామని సిజెఐ డీవై చంద్రచూడ్ ధర్మాసనం వెల్లడించింది. నీట్ రాసే సమయానికి వరుసగా నాలుగేళ్ల రాష్ట్రంలో చదివిన విద్యార్థులనే స్థానికులుగా పరిగణించాలని ప్రభుత్వం జీవోలో పేర్కొంది. జీవోను సవాల్ చేస్తూ నీట్ విద్యార్థులు అప్పట్లో హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. దీని వల్ల తెలంగాణ విద్యార్థుల్లో కొంతమంది స్థానికేతరులు అవుతున్నారని పిటిషనర్లపై తరఫు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. దీంతో హైకోర్టు ప్రభుత్వ నిబంధనను కొట్టివేస్తూ తీర్పు ఇచ్చింది. స్థానికంగా నివాసం ఉండే విద్యార్థులను స్థానికులుగా పరిగణించాలని అయితే స్థానికత విషయంలో ప్రభుత్వ మార్గనిర్దేశకాలు సరిగా లేవని ధర్మాసనం తెలిపింది. ఈ మేరకు సరైన మార్గదర్శకాలు రూపొందించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రభుత్వ మార్గ నిర్దేశకాల కనుగుణంగా కాళోజీ వైద్య విశ్వవిద్యాలయం ఎంబిబిఎస్,బిడిఎస్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# గణేశ నిమజ్జనానికి ఆటంకం లేకుండా ఏర్పాటు చేయాలి

## భాగ్యనగర్ గణేశ ఉత్సవ సమితి




**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** గతరెండేళ్లుగా గణేష్ నిమజ్జన ఉత్సవాలకు గత ప్రభుత్వం ఏవిధంగా అవకాశం ఇచ్చి.. సహకరిం చిందో ఈసారి కూడా ప్రభుత్వం అదేవిధంగా సహకరించాలని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు డిమాండ్ చేశారు. గణేష్ విగ్రహాలను శాంతియుతంగా ఎటువంటి అడ్డంకులు లేకుండా నిమజ్జనం చేసుకునే విధంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం, హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనానికి కోర్టు ఉత్తర్వులు తదితర అంశాలపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సమితి ప్రధాన కార్యదర్శి రాజవర్థన్‌రెడ్డి మాట్లాడుతూ హుస్సేన్‌సాగర్‌లో నిమ జ్జనం నిలిపివేశామని హై కోర్టు ఉత్తర్వులు ఇచ్చిం దని, పోలీసుల పేరుతో ట్యాంక్‌బండ్‌పై ఫ్లెక్సీలు వెలిశాయని దీంతో భక్తులు ఆందోళన చెందు తున్నార న్నారు. ఈ నేపథ్యంలో భక్తులకు ఉన్న అపోహ లను తొలగించేం దుకు మీడియా సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్‌లో గణేష్ నిమజ్జ నాలు యథావిధిగా కొనసాగుతాయని ..ఇప్పటికే నిమజ్జనానికి ప్రభుత్వం ఏర్పాట్లు కూడా చేస్తుందన్నారు. అయితే విగ్రహాలు తయారు చేసే క్రమంలోనే హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనం అంశాన్ని చర్చించాలని ..కానీ ఇప్పటికే విగ్రహాలు తయారై పూజలు సైతం అందుకుంటున్నాయని గుర్తుచేశారు. తాము ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను వ్యతిరేకిస్తున్నామని ,మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని ప్రచారం చేస్తున్నామని పేర్కొన్నారు. కానీ మార్పు ఒక్కసారే సాధ్యం కాదని క్రమక్రమంగా వస్తుందన్నారు. ప్రభుత్వం కూడా విగ్రహాల తయారీ దశలోనే పివోపి విగ్రహాలపై దృష్టి సారించాలని సూచించారు. కావున ప్రభుత్వం 2022,2023 సంవత్సరాల్లో గత ప్రభుత్వం మాదిరిగానే ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిమజ్జనంసాగేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రశాంతంగా ముగిసిన టిజిసెట్ పరీక్షలు

## 78 శాతం హాజరు

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** డిగ్రీ లెక్చరర్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాల అర్హత కోసం నిర్వహించే తెలంగాణ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్(సెట్)–2024 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. తెలంగాణ రాష్ట్రంలో మూడు రోజులపాటు టీజీ సెట్ పరీక్షలు జరిగాయి. మంగళవారం ప్రారంభమైన పరీక్షలు గురువారంతో ముగిశాయి. పరీక్షలు రెండు సెషన్‌లలో నిర్వహించినట్టు టీజీ సెట్–2024 మెంబర్ సెక్రటరీ ప్రొఫెసర్ నరేష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం జరిగిన పరీక్షల్లో ఉదయం సెషన్‌కి 79.05 శాతం మంది అభ్యర్థులుగా హాజరు కాగా.. మధ్యాహ్నం సెషన్‌కి 79 శాతం మంది హాజరైనట్టు టీజీ సెట్ మెంబర్ సెక్రటరీ ప్రొఫెసర్ గడ్డం నరేష్ రెడ్డి తెలిపారు. పరీక్షలను ప్రతి రోజూ రెండు సెషన్‌లలో నిర్వహించారు. ఉదయం సెషన్ 9 గంటల నుంచి 12 గంటల వరకు .. మధ్యాహ్నం సెషన్‌ను 2 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించారు. గురువారం ఉదయం సెషన్ పరీక్షల ప్రశ్నాపత్రం కీ పాస్‌వర్డ్‌ను ఓయూ ఇన్‌ఛార్జ్ వీసీ ఎం దానకిషోర్ విడుదల చేశారు. ఆదిలాబాద్, హైదరాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, సిద్దిపేట, మహబూబ్‌నగర్, వరంగల్, ఖమ్మం సహా 24 కేంద్రాల్లో పరీక్షలను నిర్వహించారు. మొత్తంగా మూడు రోజులపాటు టీజీ సెట్– 2024కి 33,764 మంది దరఖాస్తు చేసుకున్నారు. టీజీ సెట్–2024 పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించినందుకు ఓయూ ఇన్‌ఛార్జ్ వీసీ దానకిషోర్.. యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, మెంబర్ సెక్ర టరీ ప్రొఫెసర్ నరేష్‌రెడ్డి, ఈఎంఆర్‌సీ డైరక్టర్ పి రఘుపతి, వీసీ ఓఎస్‌డీ ప్రొఫెసర్ రెడ్యానాయక్‌ను ఇన్‌ఛార్జి వీసీ అభినందించారు.

# మార్పు మొదలైంది.. యేడాదంతా క్రికెట్ ఆడిస్తాం

## హెచ్‌సిఎ ప్రెసిడెంట్ జగన్మోహన్‌రావు



విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న జగన్మోహన్‌రావు, మాజీ క్రికెటర్ వెంకటేష్ ప్రసాద్, దేవరాజ్, సునీల్ అగర్వాల్ తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** వర్ధమాన క్రికెటర్ల నైపుణ్యాలను గుర్తించేందుకు గతనెల 5వతేదీ నుంచి నిర్వహిస్తున్న హెచ్‌సిఎ అండర్ 16 ఇంటర్ స్కూల్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఎ) ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఈటోర్నీలో మొత్తం 177 జట్లు పాల్గొ న్నాయి. గురువారం కీసరలోని స్టంప్స్ క్రికెట్ మైదానంలో జరిగిన ఫైనల్‌లో గౌతమ్ జూనియర్ కాలేజ్ (జీడిమెట్ల) 62పరుగుల తేడాతో గెలిచింది. విజేత, రన్నరప్ జట్లకు హెచ్‌సిఎ అధ్యక్షులు అరిశనపల్లి జగన్మోహన్‌రావు ,భారత జట్టు మాజీ పేసర్ వెంకటేష్ ప్రసాద్, హెచ్‌సిఎ కార్యదర్శి దేవరాజ్, కౌన్సిలర్ సునీల్ అగర్వాల్ కలిసి ట్రోఫీలు ప్రధానం చేశారు.

**మార్పు మొదలైంది : ప్రెసిడెంట్ జగన్మోహన్‌రావు**

ఈసందర్భంగా హెచ్‌సిఎ అధ్యక్షులు జగన్మోహన్‌రావు మాట్లాడుతూ తమ అపెక్స్ కౌన్సిల్ బాధ్యతలు చేపట్టాక మార్పు మొదలైందని తెలిపారు. గతంలో ప్లేట్ గ్రూప్‌లోని హైదరాబాద్ రంజీజట్టు తిరిగి ఎలైట్ విభాగంలోకి వచ్చిందని..తాజాగా ఏడేళ్ల తర్వాత హైదరాబాద్ టీమ్ ఆలిండియా బుచ్చిబాబు ట్రోఫీ గెలిచిందని తెలిపారు. సుమారు రూ.1.50కోట్ల వ్యయంతో రాష్ట్రవ్యాప్తంగా సమ్మర్ క్యాంప్‌లు నిర్వహిం చామని, ఇంటర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ టోర్నమెంట్, ఉమెన్ లీగ్, ఇప్పుడు స్కూల్ లీగ్ నిర్వహించామని ఉటంకించారు. అపెక్స్ కౌన్సిల్‌లో చర్చించి భవిష్యత్‌లో మరిన్ని టోర్నమెంట్‌లు ఏడాదంతా నిర్వహిస్తామని జగన్మోహన్‌రావు వెల్లడించారు. అనంతరం కార్యదర్శి దేవరాజ్ మాట్లాడుతూ తమ కార్యవర్గం హెచ్‌సిఎలో సంస్కరణలకు శ్రీకారం చుట్టిందని తెలిపారు.ఔత్సాహిక క్రికెటర్లను ప్రోత్సహించడం తప్ప తమ కార్యవర్గానికి మరో ఏఎజెండా లేదని తెలిపారు.



గురువారం అమరావతిలోని సచివాలయంలో ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును భేటీ అయిన తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దంపతులు

## ఎపి సిఎం చంద్రబాబునాయుడుతో తెలంగాణ మంత్రి ఉత్తమ్ భేటీ

### సెక్రటేరియట్‌ను సందర్శించిన కెప్టెన్ దంపతులు

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో తెలంగాణ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆయన సతీమణి కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి గురువారం ఎపి సచివాలయంలో భేటీ అయ్యారు. నాలుగోసారి ముఖ్య మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన చంద్ర బాబును ఎపి సచివాలయానికి వెళ్లి అభినందించారు. దీనికిముందు విజయ వాడలో తన మిత్రుడికి ఇటీవల మాతృవియోగం చెందడంతో ఆయనను పరామ ర్శించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. అమరావతిలో చంద్రబాబుకు వినాయకుడి విగ్రహం ఉత్తమ్ దంపతులు బహూకరించారు. ఈ క్రమంలో ఇటీవల కురిసిన వర్షంతో జరిగిన ఇబ్బందులు నష్టాలపై కూడా ఇరు రాష్ట్రాల నేతలు చర్చించారు. ఇరు రాష్ట్రాలలో వరద ప్రభావంపై నదుల్లో జలాశయాల్లో నిండా నీరు నిండటంతో వాటిని వ్యవసాయం, తాగునీటికి ఇరు రాష్ట్రాలు సమన్వ యంతో సద్వినియోగం చేసు కొనేందుకు కార్యాచరణ చేసుకోవాలని వాటిని పొదుపుగా వాడితే వచ్చే రెండేళ్ల వరకు ఎలాంటి నీటికొరత ఏర్పడదని వారి సంభాషణల్లో చర్చ సాగినట్లు తెలిసింది. ఇరురాష్ట్రాల మధ్య సత్సంబంధాలు గురించి చర్చించారు .నీటిపారుదల రంగంలో అంశాలపై చాలాసేపు వారు చర్చించుకున్నట్లు తెలిసింది. ముఖ్యంగా నదుల్లో నీరు అర్బన్‌ఫ్లడ్స్ తగ్గిం చడంపై భవిష్యత్‌లో కలిసి పనిచేసేలా చర్చలు కొనసాగాయి.

## 17న పబ్లిక్‌గార్డెన్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్న సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 12:** ఈనెల 17వ తేదీన నిర్వహించే ప్రజాపాలనా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఉదయం పబ్లిక్ గార్డెన్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలిపారు. ప్రజాపాలనా దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లపై గురువారం సచివాలయంలో ఉన్నత స్థాయి అధికారుల సమావేశాన్ని ఆమె నిర్వహించారు. ప్రజాపాలన దినోత్సవమైన 17వ తేదీన ఉదయం సిఎం అమరవీరుల స్థూపం వద్ద అమరులకు నివాళులు అర్పిస్తారని, అనంతరం పబ్లిక్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. పబ్లిక్ గార్డెన్‌లో పోలీసు గౌరవవందనం స్వీకరించిన అనంతరం సిఎం ప్రసంగం ఉంటుందని తెలిపారు. 17న గణేష్ నిమజ్జనం ఉన్నందున ఈ సమావేశానికి హాజరయ్యే వారికి ట్రాఫిక్ నియంత్రణ,తగు మార్గాలను ముందుస్తుగా తెలియజేయాలని నగర పోలీసు అధికారులకు సూచించారు.నగరంలోని అన్ని ప్రధాన కార్యాలయాలు,పర్యాటక భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని ఆదేశించారు. ఈ సమావేశానికి డిజిపి జితేందర్,నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్,ఇంటెలిజెన్స్ అడిషనల్ ఐజీ శివధర్‌రెడ్డి,ఆర్ అండ్ బి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, మున్సిపల్ ముఖ్యకార్యదర్శి దాన కిషోర్,పర్యాటక శాఖ ముఖ్యకార్యదర్శి వాణి ప్రసాద్,జిఏడీ ముఖ్యకార్యదర్శి రఘునందన్‌రావు, జిహెచ్‌ఎంసీ కమీషనర్ ఆమ్రపాలి, సమాచార ప్రత్యేక కమిషనర్ హనుమంతరావు,జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి,హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ఇన్‌ఫార్మర్ల అనుమానంతో మావోయిస్టులు ఇద్దరికి మరణశిక్ష



**బీజాపూర్, సెప్టెంబరు 11:** పోలీసులకు సమా6చారం అందిస్తు ఇన్‌ఫార్మర్లుగా వ్యవ హరిస్తున్నారన్న అభి యోగంపై మావో యిస్టులు ఇద్దరు గ్రామస్తులకు మరణశిక్ష విధించారు. నక్సలైట్లు ముగ్గురు గ్రామస్తులను ముందు కిడ్నాప్ చేసారని, వారిలో ఒక స్కూలు విద్యార్థి కూడా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. జప్పేమర్కగ్రామంనుంచి వీటరిని ఎత్తుకెళ్లారని, ఈ ప్రాంతం మీర్టూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోకి వస్తుందని సీనియర్‌పోలీసు అధికారి తెలిపారు. వారిలో ఇద్దరిని నక్సలైట్లు ఉరివేసి మరణశిక్ష విధించారని, ప్రజాకోర్టును నిర్వహించి మావోయిస్టు వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ పోలీస్ కొరియర్‌గా మారారని వారికి ఈశిక్ష విధించారు. ఆ తర్వాత పాఠశాల విద్యార్థిని మాత్రం వదిలిపెటారు. చనిపోయిన వారు మాద్వినూజా, పోడియమ్ కోసలుగా పోలీసులు గుర్తించారు. బైరామ్‌ఘర్ మావోయిస్టు ఏరియా కమిటీ తామే ఈ హత్యలుచేసినట్లు బాధ్యత వహించింది. వీరిద్దరూ కూడా పోలీస్ ఇన్‌ఫార్మర్లుగా వ్యవహరిస్తున్నారని ప్రకటించింది. గురువారం ఈ సంఘటన జరిగిన వెంటనే ఒక పోలీస్ బృందం స్పాట్‌కుబయలుదేరి వెళ్లింది. ఈ సంఘటనపై సమగ్రసమాచారం సేకరిస్తున్నామని, కేసు దర్యాప్తులో ఉందని పోలీస్ ఉన్నతాధికారులు తెలిపారు.

# పరువు కాపాడిన సెటిలర్లపైనే బిఆర్‌ఎస్ విద్వేషమా!

### ప్రాంతీయ విద్వేషం సృష్టించడానికి కుట్రలు

### బిఆర్‌ఎస్‌పై నిప్పులు కక్కిన తెలంగాణ కాంగ్రెస్ నేతలు

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టి రాష్ట్రంలో అల్లకల్లోలం సృష్టిం చాలనే కుట్రలు బిఆర్‌ఎస్ నేతలు ముఖ్యంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి చేస్తున్నాడని కాంగ్రెస్ నేతలు నిప్పులు గక్కారు. పాడికౌశిక్‌రెడ్డి నిన్న పార్టీ మారిన ఎమ్మెల్యేలకు చీరగాజులు పంపుతామని వివాదస్పద ప్రకటన చేయగా, నేడు ఏకంగా తెలంగాణ సెంటిమెంట్‌ను రెచ్చగొట్టడానికి ఆయుధంగా వ్యాఖ్యలు సృష్టిచడంతో రాష్ట్రరాజధానిలో ఉద్రికత్తలు నెలకొన్నాయి.ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డి తెలంగాణసెంటిమెంట్ రెచ్చగొట్టడానికి ప్రయత్నం చేస్తున్నాడని ఆంధ్రాసెటిలర్లు బతకడానికి వచ్చారని అవమానించేలా కౌశిక్‌రెడ్డి మాట్లాడారని ఆవేదన చెందారు. ఆంధ్రావాళ్ళ ఓట్లు, నోట్లు బిఆర్‌ఎస్‌పార్టీకి కావాలని వారు ఎద్దేవా చేశారు. హైదరాబాద్,రంగారెడ్డి జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల్లో ఆంధ్రాసెటిలర్లు బిఆర్‌ఎస్ పరువు కాపాడారని ఆదిశ్రీనివాస్ గుర్తుచేశారు. ఆంధ్రాసెటిలర్లు బ్రతకడానికి వచ్చారని అవమానపరుస్తూ మాట్లాడుతున్నారని ఆవేదన చెందారు. సెటిలర్లపై బిఆర్‌ఎస్ నిజస్వరూపం బయటపడిందని ఆదిశ్రీను తెలిపారు. పాడి కౌశిక్‌రెడ్డి ఆంధ్రావారిపై చేసిన వ్యాఖ్యలు సమర్థిస్తున్నారా అని ఆయన ప్రశ్నించారు.కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలు సమర్థించకపోతే తక్షణమే ఆయనను బిఆర్‌ఎస్ నుంచి బహిష్కరించాలి.

**కౌశిక్‌రెడ్డితో కెసిఆర్ మాట్లాడించి ఉంటాడు: అద్దంకి దయాకర్**

అరికేపూడి గాంధీని ఆంధ్రోడు అన్న వ్యాఖ్యలకు నవ్వొస్తుంది అంటూ అద్దంకి దయాకర్ అన్నారు. పదేళ్ళు అరికెపుడి గాంధీ బిఆర్‌ఎస్‌లోనే ఉన్నాడు ఎందుకు ఆంధ్రోడని నిందించలేదని దయాకర్ నిలదీశారు. కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలపై కెసిఆర్ స్పందిచాలని లేదంటే కేసిఆరే కౌశిక్‌రెడ్డితో ఈ మాట్లాడించాడు అనుకుంటారు అని అద్దంకి అన్నారు. కెసిఆర్ ఆంధ్రోళ్ళ కాళ్ళకు ముల్లుగుచ్చుకుంటే నోటితో తీస్తా అన్నారని ఆయన గుర్తుచేసుకున్నారు. సెంటిమెంట్‌ను వాడుకొని పబ్బం గడుపుకున్నవాళ్ళను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని అన్నారు. ఒకవైపు హరీష్‌రావు,కెటిఆర్ కొట్టుకొంటే మరోవైపు పాడికౌశికర్‌రెడ్డి చిల్లర రాజకీయం చేస్తున్నారని అన్నారు. ఓట్లకోసం ఆంద్రోళను వాడుకొని సెంటిమెంట్ రెచ్చగొట్టి పబ్బం గడుపుకున్న వాళ్ళను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఆయన కోరారు.పిసిసి కార్యదరిశ గజ్జిభాస్కర్ మాట్లాడుతూ ఇన్నాళ్ళు ఆంధ్రోళ్ళను ఎంఎల్‌ఏలను చేసింది మీరేకదా ఇప్పుడు ఆంధ్రోళ్ళను ముందు పెట్ట రాజకీయాలు చేయాలనుకొంటున్నావా అని అన్నారు.కౌశిక్‌రెడ్డి వంటి కమెడియన్ గెలిపించినందుకు హుజురాబాద్ ఓటర్లు బాధపడాలి అన్నారు. ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి మాట్లాడుతూ అధికారం పోగానే మళ్ళీ ఆంధ్రతెలంగాణ లొల్లి మొదలు పెట్టారని ఆయన అన్నారు. ఇన్నాళ్ళు ఆంధ్రకాంట్రాక్టరుల ఇచ్చే డబ్బులు తీసుకొని వాళ్ళకు కాంట్రాక్టులు ఇచ్చింది మీరు కాదాఅని ప్రశ్నించారు. కౌశిక్‌రెడ్డిని ఎర్రగడ్డ ఆసుపత్రికి పంపాలని మెట్టుసాయి అన్నారు. టిపిసిసి సీనియర్ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కెసిఆర్ గతంలో ఆంధ్రకు వెళ్ళి అప్పట్లో ఒక మంత్రి ఇంట్లో భోజనం చేసి అంతా కలిసి ఉండాలని చెప్పారని గుర్తుచేశారు. అధికారం పోగానే కెసిఆర్ బిఆర్‌ఎస్ నాయకులను రెచ్చగొడుతూ ప్రాంతీయ విద్వేషాలు సృష్టించడానికి కౌశిక్‌రెడ్డిని వాడుకొంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా నగరవాసులు బిఆర్‌ఎస్ రంగును గుర్తించాలని ఆయన కోరారు. కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ రేవంత్‌పాలనలో రాష్ట్రం ప్రశాంతంగా ఉండటం చూసి ఓర్వలేక విద్వేషాలు రెచ్చగొట్టాలని చూస్తున్నారు కెసిఆర్ వెంటనే స్పందించి క్షమాపణ చెప్పాలి. రెండురాష్ట్రాలుగా విడిపోయి కలిసి ఉందామని అన్న కెసిఆర్ ఇప్పుడు అధికారం పోగానే విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. బిఆర్‌ఎస్ వ్యాఖ్యలు ప్రకంపనలు సృష్టించింది. అధికార కాంగ్రెస్ ప్రాంతీయవిద్వేషాలను సృష్టించడాన్ని సహించమని హెచ్చరికలు పంపింది.

## 63% వీక్షకులు కమలా హ్యారిస్‌కే మద్దతు

### 37% మాత్రమే డొనాల్డ్‌ట్రంప్‌కు ఆమోదం

**వాషింగ్టన్, సెప్టెంబరు 12:** అధ్యక్ష ఎన్నికల సంద ర్భంగా ఇరుపార్టీల అభ్యర్థులమధ్యజరిగిన చర్చా గోష్టిలో కమలాహ్యారిస్‌దే పైచేయిగా నిలిచింది. డొనాల్డ్‌ట్రంప్‌ను అన్ని అంశాల్లోను అధిగమించి నిలిచినట్లు సిఎన్‌ఎన్ పోల్ డిబేట్ వాచర్స్ స్వతంత్ర రీసెర్చిలో తేలింది. డిబేట్‌లో కమలా హ్యారిస్‌కు 63శాతం ఆమోదం లభించింది. 37శాతంమంది మాత్రం పర్వాలేదని ఇచ్చారు. చర్చకు ముందు న్యూయార్క్ టైమ్స్, సీనా కాలేజి నిర్వహించిన సర్వేలో ఇద్దరు అభ్యర్థులు రేసులో ముఖాముఖిగా ఉన్నారని తేల్చారు. ఆ తర్వాత 96శాతంమంది హ్యారిస్ మద్దతుదారులు చర్చను వీక్షించినతర్వాత తమ అభ్యర్థి ఎంతో మెరుగ్గా చర్చల్లో పాల్గొన్నారన్నారు. ఇక 69శాతం ట్రంప్ మద్దతుదారులు కూడా తమ అభ్యర్థి మెరుగ్గా నిలిచారని వాదించారు. డెమొక్రాట్ అభ్యర్థి తన ప్రత్యర్థిని ఆగ్రహావేశాలతోకూడిన స్పందనకు



గురిచేసారు. అబార్షన్‌నుంచి విదేశాంగ విధానంవరకూ కూడా అన్నింటా ఓపిగ్గా సమాధానాలిచ్చారు. చర్చానంతరం మాట్లాడుతూ తాను పాల్గొన్న చర్చలన్నింటిలోకెల్లా ఇదే బెస్ట్ అని ట్రంప్ వ్యాఖ్యలుచేయడం విశేషం. గత జూన్‌లో అధ్యక్ష అభ్యర్థి జోబైడెన్‌తో జరిగిన చర్చా కార్యక్రమంలో 67శాతం ట్రంప్‌కు, 33శాతం బైడెన్‌కు సర్వేలో ఆమోదం లభించింది. అయితే ఈఓపినియన్‌పోల్ కేవలం చర్చలో పాల్గొన్న అభ్యర్థుల పట్ల తమకున్న అభిప్రాయం మాత్రమే తెలియ చేస్తాయి. మొత్తం పబ్లిక్ పల్స్ ఎలా ఉందో తెలుసుకనేందుకు కూడా ఉపకరిస్తుందని చర్చాగోష్టి నిర్వా హకులు చెపుతున్నారు. చర్చా నంతరం 59 ఏళ్ల ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్‌కు పాప్‌స్టార్ టేలర్ స్విఫ్ట్ మద్దతు కూడా లభించింది. అభ్యర్థి తమ సమస్యలను పూర్తిగా అవగాహన చేసుకున్నారని అన్నారు. 44శాతం మంది హ్యారిస్ బెటర్ అని 40శాతం మంది ట్రంప్ బెటర్ అని పేర్కొనడం గమనార్హం. మరో పక్క డిబేట్ వీక్షకులు కూడా ట్రంప్‌కు 23 పాయిం ట్లను ఇచ్చారు. వలసవిధానాలను కమాండర్ ఇన్‌ఛీఫ్‌గా సమర్థవంతంగా పరిష్కరించ గలరని విశ్వసించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, అబార్షన్ హక్కులపరంగా డెమొక్రాట్ అభ్యర్థి హ్యారిస్‌కు తొమ్మిది పాయింట్లు అదనంగా వచ్చాయి.

## హుజురాబాద్‌లో అమానవీయం

### కాలువ పక్కన పసికందు



శిశువును ఐసియులో చికిత్స అందిస్తున్న వైద్యులు

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** పాపం పసికందు.. ఇష్టం లేకనో.. లేదా అక్రమ సంతానమో తేలీదు గానీ.. అభం శుభం తెలియని నవజాత శిశువును కేసి కెనాల్ సమీపంలో పడేసారు. ఈ ఆమనవీయ ఘటన హుజురాబాద్ మం డలం తుమ్మనపల్లి హను మాన్ టెంపుల్ సమీపంలోని కేసి కెనాల్ వద్ద చోటు చేసు కుంది. స్థానికులు చొక్కారెడ్డి, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తుమ్మనపల్లి గ్రామా నికి చెందిన చొక్కారెడ్డి అనే రైతు తన ట్రాక్టర్ శుభ్రం చేసుకోవడానికి తుమ్మనపల్లి గ్రామ శివారులోని కేసి కెనాల్ ర్యాంపులోకి దిగాడు. ట్రాక్టర్ కడుగుతున్న సమయంలో కాలువ పక్కన గడ్డిలో పసికందు ఏడుపు వినిపించింది. వెంటనే గమనించిన రైతు చొక్కారెడ్డి పొదల వద్దకు వెళ్లి చూడగా సంచిలో మూట కట్టిన శిశువు కనిపించింది. ఆందోళన చెందుతూ రైతు చొక్కారెడ్డి గ్రామంలోకి వెళ్లి మాజీ సర్పంచ్ ప్రతాప్‌రెడ్డితో పాటు గ్రామ పెద్దలకు తెలియజేసారు. వారు హుటాహుటిన కెసి కెనాల్ వద్దకు వచ్చి శిశువును సంచితోసహా బయటకు తీసి, అప్పటికే మగ శిశువు ఏడుస్తు న్నాడు. వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న స్థానిక సిఐ తిరుమల్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకుని పాపను తన కారులో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స చేసిన డాక్టర్లు శిశువు ఆరోగ్యంగానే ఉందని, దూరం నుంచి విసిరివేయడం వల్ల గడ్డిపై పడడంతో కొన్ని గాయాలు అయ్యాయని వైద్యులు శ్రీకాంత్ తెలిపారు. శిశువు పుట్టి సుమారు నాలుగు నుంచి ఐదు రోజులు అవుతుందని వైద్యులు తెలిపారు. ప్రథమ చికిత్స అనంతరం శిశువును ఐసియులో ఉంచి చికిత్స అందిస్తున్నారు. ఎసిపి శ్రీనివాస్‌జీ సైతం ఆసుపత్రిని సందర్శించి శిశువు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఐసిడిఎస్ అధికారులు శిశువును తీసుకుని కరీంనగర్‌లోని మాతా శిశు సంరక్షణ కేంద్రం పరిదిలోని శిశు విహార్‌కు చేర్చనున్నట్లు సిడిపిఓ సుగుణ తెలిపారు. శిశువులు అవసరం లేని వాళ్లు శిశువులను చెత్తకుప్పల్లో, రహదారుల పక్కన, కెనాల్ పక్కన వదిలేసి మాతృత్వానికి మచ్చ తీసుకురావడం సరైంది కాదని, అక్కడికి వచ్చిన పలువురు పేర్కొంటున్నారు. శిశువును పడేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు వారు తెలిపారు.



### వైద్యశాస్త్ర పరిశోధనల కోసం

## ఎయిమ్స్‌కు సీతారామ్ ఏచూరి భౌతికకాయం అప్పగింత

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** దీర్ఘకాలికఅస్వస్థతతో చికిత్స పొందుతూ కన్నుమూసిన సీపిఎం జాతీయ నేత సీతారామ్ ఏచూరి భౌతికకాయాన్ని వైద్యశాస్త్ర పరిశోధనలకోసం అఖిలభారత వైద్యవిజ్ఞాన సంస్థకు అప్పగించేందుకు ఆయన కుటుంబం నిర్ణయించింది. గురువారం మధ్యాహ్నామే సీతారామ్ తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. పార్టీపరంగా అన్ని లాంఛనాలను పూర్తిచేసిన తర్వాతశుక్రవారం ఏచూరి భౌతిక కాయాన్ని ఎయిమ్స్‌కు అందచేస్తారని వెల్లడి అయింది. వైద్యశాస్త్రంలో పరిశోధనలు, బోధనా ప్రయోజనాలకోసం ప్రముఖుల భౌతికకాయాలను వినియోగిస్తారు. 72 ఏళ్ల సీతారామ్ యేచూరి గతనెల 19న ఎయిమ్స్‌లో న్యూమోనియాతో బాధపడుతూ చేరారు. గురువారం మధ్యాహ్నం 3.05 గంటలకు ఆయన తుదిశ్వాసవిడిచారు. ఆయన భౌతిక కాయాన్ని ఎయిమ్స్‌కు అప్పగిస్తా మని కుటుంబం స్పష్టంచేసిందని ఎయిమ్స్ అధికారికంగా ప్రకటించింది. ఏచూరి భౌతికకాయం కూడా ఎయిమ్స్‌కు అప్పగిస్తుండటంతో గతంలో కూడా ఇలా వైద్యశాస్త్రపరిశోధనలకోసం అప్పగించిన వామపక్ష నేతల జాబితాలో ఏచూరి కూడా చేరారు. బెంగాల్ పూర్వపు ముఖ్యమంత్రి సిపిఎంవృద్ధనేత బుద్ధదేవ్‌భట్టాచార్జీ 80వ ఏట గతనెలలో కన్నుమూసారు. ఆయన భౌతికకాయం కూడా నీల్‌రతన్ సర్కార్ వైద్యకళాశాలకు అప్పగించారు. 2006 మార్చిలోనే మాజీ సీఎం తన మరణానంతరం తన భౌతికకాయాన్ని వైద్యశాస్త్రం కోసం అందచేయాలని గణదర్పణ్ అనే స్వచ్ఛందసంస్థవద్ద ప్రతిజ్ఞచేసారు. అంతకుముందు సీఎంగా 34 ఏళ్లపాటు పనిచేసిన జ్యోతి బసు 2003 ఏప్రిల్‌లో కోల్‌కత్తా ఎస్ఎస్‌కెం ఆసుపత్రికి అప్పగించాలని నిర్ణయించారు. 2010లో ఆయన మరణించారు. లోక్‌సభ మాజీ స్పీకర్ సోమ్‌నాథ్ ఛటర్జీ కూడా తన శరీరాన్ని వైద్యశాస్త్ర పరిశోధనలకు అప్పగించాలని 2000వ సంవత్సరంలోనే రాసిచ్చారు. 2018లో ఆయన కన్నుమూసారు. సిపిఎం కార్యదర్శి అనిల్‌బిశ్వాస్, పార్టీ వృద్ధనేత బినయ్‌చౌదరిల భౌతిక కాయాలు కూడా వైద్యశాస్త్రపరిశోధనలు, భోధనా ప్రయోజనాలకు వినియోగించాలని ప్రతిజ్ఞలు చేసారు.

## సవాళ్లు..ప్రతిసవాళ్లు.. దాడులు..

>> తీసింది. సవాళ్లు, ప్రతిసవాళ్లతో ఉద్రిక్తంగా మారిన శేరిలింగంపల్లిలో హుజురాబాద్ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటి మీద దాడితో రణరంగంగా మారింది. సవాళ్లు, ప్రతి సవాళ్లు విసురుకున్న ఇద్దరు ఎమ్మెల్యేలను గురువారం ఉదయం పోలీసులు హౌజ్ అరెస్టు చేయడంతో పరిస్థితి సద్దుమణిగినట్లు కనిపించగా, కౌశిక్‌రెడ్డి నివాసానికి మద్యాహ్నం 12.30 గంటల ప్రాంతంలో ఎమ్మెల్యే గాంధీ అనుచరులతో చేరుకోవడంతో ఉద్రిక్తంగా మారింది. కొండాపూర్‌లోని కోల్లా లక్సూరియా విల్లాలో ఉంటున్న కౌశిక్‌రెడ్డి ఇంటికి వెళ్లేందుకు ప్రయత్నించిన ఎమ్మెల్యే గాంధీని పోలీసులు అడ్డుకునేందుకు ప్రయత్నించడంతో రణరంగమైంది. తోపులాటలు, లాఠిచార్జీలతో కొద్దిసేపు రణరంగంగా మారగా, విల్లా ప్రధాన గేటును పోలీసులు మూసివేశారు. ఇదే సమయంలో కొంతమంది గాంధీ అనుచరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గేటును బద్దలు కొట్టుకొని విల్లా సముదాయం లోపలికి వెళ్లి, కౌశిక్‌రెడ్డి ఇంటికి చేరుకున్నారు. కోల్లా లక్సూరియా గేటెడ్ కమ్యూనిటీలోని విల్లా నెంబరు 61లో కౌశిక్‌రెడ్డి నివాసం ఉంటుండగా, కౌశిక్‌రెడ్డి ఇంటి ముందుకు వెళ్లిన గాంధీ అనుచరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాళ్లు, కోడిగుడ్లు, టమాటాలతో దాడి చేశారు. కౌశిక్‌రెడ్డి అనుచరులు సైతం ప్రతిదాడి చేయడంతో రణరంగమైంది. అదే సమయంలో గేటెడ్ కమ్యూనిటీ ప్రధాన గేటు వద్దే ఎమ్మెల్యే గాంధీని పోలీసులు అరెస్టు చేసి నార్సింగి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

**సవాళ్లతో మొదలైన వివాదం..**

తెలంగాణ ప్రభుత్వం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని పిఏసి చైర్మన్‌గా నియమించడంతో కాంగ్రెస్, బిఆర్‌ఎస్ వర్గాల మధ్య సవాళ్ల పర్వం ప్రారంభమైంది. ప్రతిపక్షాలకు పిఏసీ చైర్మన్ పదవి ఇవ్వడం ఆనవాయితీగా వస్తుందని, కానీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పార్టీ మారిన సొంత ఎమ్మెల్యేకు కట్టబెట్టారని బిఆర్‌ఎస్ నాయకులు విమర్శించారు. దీనిపై ఎమ్మెల్యే గాంధీ వివరణ ఇస్తు తాను ప్రతిపక్షంలోనే ఉన్నానని, నియోజకవర్గం అభివ ృద్ధి పనుల కోసం ముఖ్యమంత్రి దగ్గరకు వెళ్లానని, ముఖ్యమంత్రి తన మెడలో ఆధ్యాతి ్మక కండువా కప్పారని ప్రకటించారు. దీనిపై బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి స్పందిస్తూ ఎమ్మెల్యే గాంధీ కాంగ్రెస్ పార్టీలో చేరి మాట మారుస్తున్నారని, బిఆర్‌ఎస్ పార్టీలోనే ఉంటే గురువారం ఉదయం 11 గంటలకు గాంధీ ఇంటికి వెళ్తానని, బిఆర్‌ఎస్ జెండా ఎగురవేసి, గాంధీకి కండువా కప్పి బిఆర్‌ఎస్ భవన్‌కు తీసుకువెళ్తానని సవాలు చేశాడు. కౌశిక్‌రెడ్డి సవాలుపై స్పందించిన ఎమ్మెల్యే గాంధీ కౌశిక్‌రెడ్డి తన ఇంటికి వస్తానంటే అభ్యంతరం లేదని, 11 గంటలకు కౌశిక్‌రెడ్డి రాకపోతే తానే 12 గంటలకు కౌశిక్‌రెడ్డి ఇంటికి వెళ్తానని ప్రతి సవాలు విసిరాడు. ఇద్దరు ఎమ్మెల్యేల సవాళ్లతో అప్రమత్తమైన పోలీసులు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని కూకట్‌పల్లి వివేకానందనగర్‌లోని ఆయన నివాసంలో, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని కొండాపూర్‌లోని కోల్లా లక్సూరియా విల్లా నెంబరు 61లో హౌజ్ అరెస్టు చేశారు.

**కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి - ఎమ్మెల్యే గాంధీ అరెస్టు**

కాగా మద్యాహ్నం 12 గంటల ప్రాంతంలో ఇంటి నుంచి బయటపడిన ఎమ్మెల్యే గాంధీ 12.30కు కొండాపూర్‌లోని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి నివాసం ఉంటున్న కోల్లా లక్సూరియాకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు ఎమ్మెల్యే గాంధీ అతని అనుచరులను లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నారు. దీంతో గేటెడ్ కమ్యూనిటీ గేటును విరగొట్టిన అనుచరులు లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. ఎమ్మెల్యే గాంధీని పోలీసులు గేటు వద్దే అడ్డుకోగా, అతని అనుచరులు, పలువురు ప్రజాప్రతినిధులు కౌశిక్‌రెడ్డి నివాసం వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఇంట్లోనే ఉన్న కౌశిక్‌రెడ్డి సైతం నినాదాలు చేయడంతో గొడవ ప్రారంభమైంది. ఈ దాడిలో కౌశిక్‌రెడ్డి ఇంటి అద్దాలు పగిలిపోగా, పూలకుండీలు ధ్వంసమయ్యాయి. హుజు రాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి విషయం తెలుసుకున్న బిఆర్‌ఎస్ మాజీ మంత్రులు హరీష్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, గంగుల కమలాకర్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, పాటు జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానందగౌడ్, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాదవరం క్రిష్ణారావు, జూబ్లిహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ తదితరులు కౌశిక్‌రెడ్డి ఇంటికి చేరుకొని పరామర్శించారు.

## విద్యుత్ అమ్మకాలు, కొనుగోళ్లలో డిస్కంలు పాల్గొనేలా అనుమతించాలి

### విద్యుత్ కొనుగోళ్ల వ్యవహారంలో హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వానికి ఊరట

### గ్రిడ్ కంట్రోల్ ఆఫ్ ఇండియా నిర్ణయంపై మధ్యంతర ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** విద్యుత్ కొనుగోళ్ల వ్యవహారానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. విద్యుత్ ఎక్ఛేంజీలో కొనుగోళ్లు,అమ్మకాలు చేయకుండా తెలంగాణ ప్రభుత్వంపై గ్రిడ్ కంట్రోల్ ఆఫ్ ఇండియా తీసుకున్న నిర్ణయంపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.విద్యుత్ కొనుగోలు,అమ్మకాల్లో రాష్ట్ర ప్రభుత్వం పాల్గొనేలా అనుమతించాలంటూ గ్రిడ్ కంట్రోల్ ఆఫ్ ఇండియాను హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను దసరా సెలవుల తర్వాత చేపడతామని వాయిదా వేసింది. రాష్ట్రానికి అవసరమైన విద్యుత్‌ను డిస్కంలు ప్రతిరోజు ఎక్సేంజీల్లో కొనుగోలు చేస్తుంటాయి. గురువారం తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలకు (డిస్కంలు) విద్యుత్ కొనుగోళ్లకు సంబంధిన బిడ్లలో పాల్గొనలేకపోయాయి. ఛత్తీస్‌ఘడ్ నుండి కరెంటు కొనుగోళ్లకు సంబంధించి రాష్ట్రం బకాయిలు పడిన 261 కోట్ల రూపాయలను చెల్లించకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. కరెంటు సరఫరా చేసినందుకు తమకు తెలంగాణ నుండి బకాయిల కింది 261 కోట్ల రూపాయలను రావాల్సి ఉందని, దీన్ని చెల్లించడం లేదని ఛత్తీస్‌గఢ్ విద్యుత్ సంస్థల పవర్ ఎక్ఛేంజీలో ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదుపై స్పందించిన పవర్ గ్రిడ్ కార్పొరేషన్, నేషనల్ లోడ్ డిస్పాచ్ సెంటర్ విద్యుత్ కొనుగోళ్ల బిడ్లలో తెలంగాణ విద్యుత్ సంస్థలు పాల్గొనకుండా ఆంక్షలు విధించాయి. ఛత్తీస్‌గఢ్ నుండి కరెంటు తెచ్చుకునేందుకు గత ప్రభుత్వ హయంలో పవర్ గ్రిడ్ కార్పొరేషన్‌తో రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలు కారిడార్ బుక్ చేసుకున్నాయి. 2000 మెగావాట్ల విద్యుత్ సరఫరాకు గాను అడ్వాన్స్ కారిడర్‌ను బుక్ చేశాయి. అయితే అప్పట్లో 1000 మెగావాట్లకు మాత్రమే సరిపడా కారిడార్ కావాల్సి ఉండగా, అదనంగా మరో 1000 మెగావాట్ల సరఫరాకు కూడా బుక్ చేసుకున్నాయి. ఇప్పుడు ఈ కారిడార్ వివాదం విద్యుత్ పంపింణీ సంస్థలకు పెద్ద గుది బండగా తయారయింది.

ఛత్తీస్‌గఢ్ విద్యుత్ లభించే అవకాశం లేదని రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలు ఈ కారిడాను అర్థంతరంగా రద్దు చేసుకున్నాయి. ఈ లోపునే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. మరోపక్క ఈ వివాదంపై ఇప్పటికే తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్‌లో పిటిషన్ వేశాయి. అక్కడ పెండింగ్‌లో ఉండగా, ఇప్పటికిప్పుడు పవర్ గ్రిడ్ బిడ్లను దాఖలు చేయకుండా అడ్డుకోవడంపై రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి.

**హైకోర్టు స్టే**

కాగా పవర్ ఎక్ఛేంజీలో విద్యుత్ కొనుగోలు చేయకుండా నిలిపివేసిన విషయంపై తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు హైకోర్టులో గురువారం లంచ్ మోషన్ పిటీషన్‌ను దాఖలు చేశాయి. డిస్కంలు దాఖలు చేసిన పిటీషన్‌ను జస్టిస్ సివీ భాస్కర్‌రెడ్డి విచారించారు. 2 వేల మెగావాట్ల విద్యుత్ కొనుగోలు కోసం ఛత్తీస్‌గఢ్ విద్యుత్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుందని అయితే ప్రస్తుతం 1000 మెగావాట్లను మాత్రమే కొనుగోలు చేస్తున్నట్లు అడ్వకేట్ జనరల్ ఎ సుదర్శన్‌రెడ్డి కోర్టుకు తెలిపారు. కరెంటు కొనుగోలు చేసినా, చేయకపోయినా 261 కోట్ల రూపాయలను చెల్లించాలంటూ ఆ రాష్ట్ర విద్యుత్ సంస్థ మెలిక పెట్టిందని, దీన్ని కేంద్ర విద్యుత్ నియంత్రణ కమిషన్ దృష్టికి కూడా తీసుకెళ్లామని వాదించారు. ప్రస్తుతం దీనిపై విద్యుత్ నియంత్రణ కమిషన్‌లో కేసు నడుస్తోందని, అయినా ఛత్తీస్‌గఢ్ విద్యుత్ సంస్థ గ్రిడ్ కంట్రోల్‌కు ఫిర్యాదు చేసి, విద్యుత్ ఎక్ఛేంజీలో లావాదేవీలు నిర్వహించకుండా అడ్డుకుందని వివరించారు. ప్రస్తుతం వర్షాలు సమృద్ధిగా కురుస్తుండటంతో హైడల్ విద్యుత్ ఉత్పత్తి అవసరాలకు తగిన విధంగా ఉందన్నారు. బకాయి పడిన మొత్తంలో 25 శాతం చెల్లించాలని ఫిబ్రవరిలో సూచించామని అయినా అది కూడా కట్టేందుకు ముందుకు రాలేదని ఛత్తీస్‌గఢ్ విద్యుత్ సంస్థ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం గ్రిడ్ కంట్రోల్ తీసుకున్న నిర్ణయంపై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. విద్యుత్ అమ్మకాలు, కొనుగోళ్లలో డిస్కంలు పాల్గొనేలా అనుమతించాలంటూ గ్రిడ్ కంట్రోల్ ఆఫ్ ఇండియాను ఆదేశించింది. తదుపరి విచారణను దసరా సెలవుల తర్వాత చేపడతామని తెలియచేస్తూ విచారణను వాయిదా వేసింది.

## లాలూయాదవ్‌కు ముంబయిలో యాంజియోప్లాస్టీ

**ముంబయి, సెప్టెంబరు 12:** రాష్ట్రీయ జనతాదళ్ అధ్యక్షుడు లాలూప్రసాద్ యాదవ్‌కు ముంబయిలోని ఆసుపత్రిలో యాంజియోప్లాస్టీ నిర్వహించారు. రెండురోజుల క్రితమే లాలూయాదవ్‌ను ఏసియన్ హార్ట్ ఇన్‌స్టిట్యూట్‌లో చేర్చారు. ముందురోజే ఆయనకు యాంజియోప్లాస్టీ నిర్వహించారు. 76 ఏళ్ల బీహార్ మాజీ సీఎం మరో రెండురోజుల్లో ఆసుపత్రినుంచి డిశ్చార్జి అవుతారని ఆసుపత్రి ప్రకటించింది.

## భగ్గుమన్న కూరగాయల ధరలు

### బెండ, దొండకాయ రూ.80, వంకాయ రూ.60

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** తెలంగాణలో కూరగాయల ధరలు మళ్లీ భగ్గుమన్నాయి. దీంతో సామన్యుడు కూరగాయలు తినే పరిస్థితి లేకుండా పోయింది. 10 రూపాయలు ఉన్న బెండకాయ ధర కిలోకు ఇప్పుడు 80 రూపాయలు చేరింది. మిగిలిన కూరగాయల పరిస్థితి కూడా భారీగా పెరుగుదల చోటు చేసుకుంది. పది రోజుల క్రితం బెండకాయలు కిలోకు 10 రూపాయలు ఉండేవి. అయితే దీనికే ఏకంగా 70 రూపాయలు పెరగడంతో వినియోగదారుల కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. 20 రూపాయలు ఉండే వంకాయిలు ఇప్పుడు 40 రూపాయలు పెరిగి కిలోకు 60 రూపాయలకు చేరింది. అలాగే దొండకాలు కిలోకు 60 రూపాయలు, పచ్చిమిర్చి 80 రూపాయలు, కొత్తమీర 300 రూపాయలు పలుకుతోంది. ఉల్లిపాయలు 70 రూపాయలు, షాపింగ్ మాల్స్‌లో రూ. 85, టమాటాలు రూ. 30, బీట్‌రూట్ రూ.50 , ఆలు రూ, క్యాప్సికం రూ. 70 , కాకరకాయలు 50 రూపాయలు, బీన్స్ 60 రూపా యలు, క్యాబేజీ 45 రూపాయలు, క్యారెట్ రూ. 70, బీరకాయలు 55 రూపాయలకు ధర పెరిగింది. కాగా ఇటీవల కురిసిన వర్షాల కారణంగా కూరగాయల తోటలు దెబ్బతిని, మార్కెట్లకు దిగుమతులు తగ్గడంతో వాటి రేట్లు పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు.

3-9-TERA PAGE 8:13-9-TERA PAGE 8.qxd 9/12/2024 7:09 PM Page 1



# 'స్వయం భూ' ఫస్ట్‌లుక్ రిలీజ్

హీరో నిఖిల్ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'సత్వయంభూ'. ట్యాలెంటెడ్ భరత్ కృష్ణమాచారి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. నిఖిల్ 20వ మైల్ స్టోన్ మూవీగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో లెజండరీ వారియర్‌గా కనిపించనున్నారు. ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్‌పై భువన్, శ్రీకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హై బడ్జెట్, ఫస్ట్-క్లాస్ టెక్నికల్ స్టాండర్డ్స్‌తో భారీ కాన్వాస్‌పై పీరియాడిక్ వారి బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతున్న ఈ మూవీలో నిఖిల్ సరసన సంయుక్త, నభానటేష్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. సంయుక్త భర్త్‌డే. ఆమెకు పుట్టినరోజు



శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమె ఫస్ట్‌లుక్‌ని రిలీజ్ చేశారు మేకర్స్. సంయుక్త ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో విల్లు, బాణాలు పట్టుకుని వారియర్‌గా కనిపించింది. ప్రస్తుతం ఈ ఫస్ట్‌లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. రవి బస్రూర్ సంగీతం సమకూర్చగా, కెకె సెంథిల్‌కుమార్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఎం ప్రభాకరన్ ప్రొడక్షన్ డిజైనర్. తారాగణం: నిఖిల్, సయుక్త, నభానటేష్, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: భరత్‌కృష్ణమాచారి, నిర్మాతలు: భువన్, శ్రీకర్, బ్యానర్: పిక్సెల్ స్టూడియోస్, సమర్పణ: ఠాగూర్‌మధు, సంగీతం: రవిబస్రూర్, డీవోపీ: కెకె సెంథిల్‌కుమార్, పొడక్షన్ డిజైనర్ : ఎం ప్రభాకరన్, సహ నిర్మాతలు: విజయ్ కామిశెట్టి, జిట్ ఆనంద్, పీఆర్వో: వంశీ-శేఖర్, మార్కెటింగ్ : ఫస్ట్ షో.

# తెలుగు టెలివిజన్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ విరాళం

భారీ వర్షాలు, వరదలతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆస్తి, ప్రాణ నష్టంతో బాధపడుతున్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో వారికి అండగా నిలబడేందుకు ముందుకొచ్చారు తెలుగు టెలివిజన్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ సభ్యులు. తెలుగు రాష్ట్రాల్లో వరద బాధితులకు తమవంతు ఆర్థిక సహాయం ప్రకటించారు. ఈ సందర్భంగా ఫిలిం ఛాంబర్‌లో పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు టీవీ ప్రొడ్యూసర్స్ నాయకులు పాల్గొన్నారు. నటుడు, నిర్మాత ప్రభాకర్ మాట్లాడుతూ, తెలుగురాష్ట్రాల్లో ప్రజలు వరదలు కారణం



గా సర్వస్వం కోల్పోయారు. ఈ వరదలకు సంబంధించిన వార్తలు చూస్తున్నప్పుడు చాలా బాధగా అనిపించింది. వరదబాధితులను ఆదుకునేందుకు మన నాయకులు ఎంతో కష్టపడుతున్నారు. అందరూ సహృదయంతో స్పందించారు. తమకు వీలైనంత సాయం చేశారు. మేము గతంలో కరోనా టైమ్‌లోకూడా సహాయం కార్యక్రమాలు చేశాం. తెలుగు టీవీ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ సెక్రటరీ వినోద్‌బాల మాట్లాడుతూ, తెలుగు ప్రజల వరదల కారణంగా ఇబ్బందులు పడుతున్నారు. అసోసియేషన్‌లోని సభ్యులంతా స్పందించి ముందుకు కొచ్చారు. తమ వంతు విరాళం అందించినందుకు సంతోషంగా ఉంది. ఎలాంటి ప్రకృతి విపత్తులు ఎదురైనా మావంతు అండగా నిలబడేందుకు సిద్ధంగా ఉన్నాం. మరికొంతమందికి సహాయం చేసేందుకు స్ఫూర్తిగా వుంటుందనే ఈ రోజు ప్రెస్ మీట్ నిర్వహించాం అనిఅన్నారు. తెలుగు టీవీ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రసాద్‌రావు మాట్లాడుతూ, వరదల కారణంగా ప్రజలు కట్టుబట్టలతో ఇళ్ల నుంచి బయటకు వచ్చే పరిస్థితులు ఏర్పడ్డాయి. వారిని చూస్తే మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ స్పందిస్తారు. మా అసోసియేషన్ తరఫున మేము కూడా వీలైనంత సాయం చేయాలని భావించాం. మా వాళ్లంతా స్పందించారు. ఈ డబ్బుకు మరికొంత అసేసియేషన్ ఫండ్ నుంచి యాడ్ చేసి 10లక్షల నుంచి 15 లక్షలవరకు ఎంత కలెక్ట్ అయితే అంత డబ్బు తెలుగు రాష్ట్రా సీఎం రిలీఫ్ ఫండ్‌కు డొనేట్ చేస్తాం.15 వేలమంది కార్మికులు టీవీరంగంలో జీవనోపాధిపొందుతున్నారు. వారికి కరోనా టైమ్‌లో రెండెళులనఅంతా కలిసి అండగా వున్నాం.

# మట్కా ఫైనల్ షెడ్యూల్




మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ మోస్ట్ యాంటిసిపేటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'మట్కా' షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ఈ సినిమా షెడ్యూల్ హైదారబాద్‌లోని ఆర్ఎఫ్‌సిలో జరుగుతోంది. కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈ షెడ్యూల్‌తో సినిమా షూటింగ్ పార్ట్ మొత్తం పూర్తవుతుంది. కరుణకుమార్ దర్శకత్వంలో వైరఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి మూవీని మ్యాసీవ్ స్కేల్‌లో నిర్మిస్తున్నారు. పీరియాడికల్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ సినిమాలో వరుణ్‌తేజ్ డిఫరెంట్ మేకోవర్‌లలో కనిపించనున్నారు. ఇటీవలే విడుదలైన వరుణ్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు సాఫీగా సాగుతున్నాయి. మేకర్స్ అనౌన్స్ చేసినట్లుగా చాలా ఎక్సయిటింగ్ అప్‌డేట్‌లతో రాబోతున్నాయి. ఈ చిత్రంలో మీనాక్షిచౌదరి, నోరాఫతేహీ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. జివి ప్రకాష్‌కుమార్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఎ.కిషోర్‌కుమార్ డీవోపీ పని చేస్తుండగా, కార్తీకశ్రీనివాస్ ఆర్.ఎడిటర్. తారాగణంౘ: వరుణ్‌తేజ్, నోరాఫతేహి, మీనాక్షిచౌదరి, నవీన్‌చంద్ర సలోని, అజయ్‌ఘోష్, కన్నడకిషోర్, రవీంద్రవిజయ్, పి రవిశంకర్ తదితరులు.

# అక్టోబర్ 31న 'బఘీర'..

రోరింగ్ స్టార్ శ్రీ మురళి కథానాయకుడిగా కె.జి.యఫ్, కాంతార, సలార్ వంటి సెన్సేషనల్ చిత్రాలను రూపొందించిన నిర్మాణ సంస్థ హోంబలే ఫిలిమ్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'బఘీర'. డాక్టర్ సూరి దర్శకత్వం వహిస్తున్నారు. బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ ఈ చిత్రానికి కథను అందించారు. హోంబలే ఫిలిమ్స్ మేకింగ్ గురించి ప్రత్యేకమైన పరిచయం అక్కర్లేదు. అలాంటి పెస్ట్రీజియస్ పొడక్షన్ హౌస్ రూపొందిస్తోన్న ఈ మూవీ తెలుగు, కన్నడ, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ 31న గ్రాండ్ రిలీజ్ అవుతుంది. బఘీర రిలీజ్ డేట్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. అందులో ఓ మాస్క్‌ను చూపిస్తున్నారు. డిఫరెంట్ లుక్లో ఉన్న ఈ మాస్ట్ క్యూరియాసిటీని క్రియేట్ చేస్తుంది. ఇప్పటికే విడుదలైన 'బఘీర' మూవీ పోస్టర్స్, టీజర్ సినిమాపై అంచనాలను పెంచాయి. శ్రీమురళి పవర్‌ఫుల్ రోల్‌లో అలరించబోతున్నారు. ఎ.జె.శెట్టి సినిమాటోగ్రఫీ అందిస్తోన్న ఈ చిత్రానికి బి.



అజనీష్ లోక్‌నాథ్ సంగీతాన్ని అందిస్తున్నారు త్వరలోనే. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియజేస్తామని మేకర్స్ ప్రకటించారు. నటీనటులు: శ్రీ మురళి, రుక్మిణి వసంత్,ప్రకాష్ రాజ్, రంగయాణ రఘు, అచ్యుత్‌కుమార్, గరడరామ్ తది తరులు. సాంకేతిక వర్గం: బ్యానర్: హోంబలే ఫిలిమ్స్, నిర్మాత: విజయ్ కిరగందూర్, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్, డైరెక్షన్: డాక్టర్ సూరి, సినిమాటోగ్రఫీ: ఎ.జె.శెట్టి, మ్యూజిక్:బి. అజనీష్, లోకనాథ్, ఎడిటర్: ప్రణవ్ శ్రీప్రసాద్, యాక్షన్: చేతన్ డిసౌజా, ఎగ్జిక్యూ టివ్ ప్రొడ్యూసర్: యోగి జి.రాజ్, అభజీత్, ఆర్ట్: రవి, కాస్ట్యూమ్స్:యోగి, జి. రాజ్, పిఆర్ఒ: వంశీ కాకా.



మహిమా నంబియార్ నయా లుక్

# 'గీతా శంకరం' రెగ్యులర్ షూటింగ్

ఎస్.ఎస్.ఎం.జి ప్రొడక్షన్స్ పతాకంపై ముఖేష్‌గౌడ్ ప్రియాంక శర్మ జంటగా రుద్ర దర్శకత్వంలో ప్రముఖ వ్యాపారవేత్త కె. దేవానంద్ నిర్మిస్తున్న ప్రేమకథా కావ్యం 'గీతా శంకరం' ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్ బెంగ ళూరులో జరుపుకుంటున్న ఈచిత్రం రిసెంట్‌గా సాంగ్స్ రికార్డింగ్ కంప్లీట్ చేసు కుంది. ఈ సంద ర్భంగా నిర్మాత దేవానంద్ మాట్లాడుతూ, కంటెంట్ ఉంటే చిన్నచిత్రం అయినా,



పెద్దచిత్రం అయినా ఆదరిస్తున్న ప్రేక్షకులకు ముందుగా కృతజ్ఞతలు. ఒక మంచి కంటెంట్‌తో మా గీత శంకరం సినిమాని నిర్మిస్తున్నాము. ఒక ఎమోషనల్ డ్రామాతో ప్యూర్ లవ్‌స్టోరీగా జరిగేకథ ఇది. ప్రస్తుతం బెంగళూరులో షెడ్యూల్ జరుపు కుంటుంది. అలాగే మా చిత్రంలోని పాటలన్నింటిని రీసెంట్‌గా రికార్డింగ్ చేయడం జరిగింది. ఇదొక మంచి ప్రేమకథా దృశ్య కావ్యం. ప్రతి సన్నివేశాన్ని తెర కెక్కించడం జరుగుతుంది.

# 'కళింగ' ప్రి రిలీజ్ ఈవెంట్

కిరోసిన్ సినిమాతో మంచి పేరు తెచ్చుకున్న ధ్రువ వాయు ఇప్పుడు 'కళింగ'తో హీరో, దర్శకుడిగా రాబోతున్నారు. బిగ్ హిట్ ప్రొడక్షన్స్ పతాకంపై దీప్తి కొండవీటి, పృథ్వీ యాదవ్ నిర్మించిన ఈ సినిమాపై ఇప్పటికే మంచి బజ్ ఏర్పడింది. టీజర్,పోస్టర్‌లు, గ్లింప్స్, సాంగ్స్ అన్నీ కూడా అందరినీ ఆకట్టుకున్నాయి. సెప్టెంబర్ 13న విడుదల కాబోతోన్న ఈ చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈకార్యక్రమానికి బీజేపీ నేత, ఎంపీ రఘునందన్ రావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో.. బీజేపీ నేత, ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ, ఎవరు ఎంత బిజీగా ఉన్నా రోజంతా ఉన్న అలసటను తీర్చుకోవడానికి సినిమాలు చూడడం అనేది మన కల్చర్‌లో భాగం. కరోనా తరువాత అందరూ ఓటీటీకి అలవాటు పడ్డారు. తెలుగు చిత్ర పరిశ్రమలో ఇప్పుడు ఎక్కువగా ప్రయోగాలు వస్తున్నాయి. చిన్న చిత్రాలు పెద్ద విజయాన్ని సాధిస్తున్నాయి.టీజర్, ట్రైలర్ చూస్తే భయపెట్టించేలా ఉన్నాయి. ఈ మూవీ కూడా భారీ విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను. ఈ సినిమాను తీసిన ధ్రువ, నిర్మాతలకు మంచి లాభాలు రావాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ధ్రువ వాయు మాట్లాడుతూ, మా కార్యక్రమానికి వచ్చిన బీజేపీ నేత రఘునందన్‌రావు, నా ఫ్రెండ్ తిరువీర్‌కు థాంక్స్. నేను రాసిన కథకు యాకూబ్ మంచి డైలాగ్స్ ఇచ్చారు. కెమెరామెన్ అక్షయ్ పగలూ, రాత్రి అన్న తేడా లేకుండా నాతోపాటే పనిచేశారు. ఎడిటర్ నరేష్ సినిమాను అద్భుతంగా మలిచాడు. విజువల్స్ బాగా వచ్చాయి.వాటికి తగ్గ ఆర్ఆర్ కావాలి. విశ్వశేఖర్‌తో సినిమా మరోస్థాయికి వెళ్లింది. మంచి పాటలు ఇచ్చిన లిరిసిస్ట్‌కు థాంక్స్.ఇది ఒక కొత్త కాన్సెప్ట్ సెప్టెంబర్ 13న చూడండి. కొత్త ఎక్స్‌పీరియన్స్ వస్తుందని అన్నారు. తిరువీర్ మాట్లాడుతూ, కథ రాసి డైరెక్టర్ చేసి నటించడం అంటే మామూలు విషయం కాదు. ఘాజి సినిమాచేసినప్పుడు మేం ఇద్దరం చాలా విషయాలు మాట్లాడుకున్నాం. కిరోసిన్ కథరాసి దర్శకత్వం చేసి నిర్మాతలకు లాభాలు తెచ్చి పెట్టాడు. కళింగ టీజర్ చూసి భయపడ్డాను. తన బాటను





తానే నిర్మించుకున్నాడు. కళింగ మూవీని ఐదువందలకుపైగా థియేటర్లలో రిలీజ్ చేస్తున్నారు. మా అందరికీ ధ్రువ స్ఫూర్తి సెప్టెం బర్ 13న ఈ చిత్రం రాబోతోంది. మంచి పేరు, డబ్బురావాలని కోరుకుంటున్నాను. అని అన్నారు. నిర్మాత దీప్తి మాట్లాడుతూ, కళింగ సినిమా అద్భుతంగా వచ్చింది. పాటలు, మ్యూజిక్ గురించి అంతా మాట్లాడుకుంటారు. ఆర్ఆర్ మ్యాజిక్‌ను థియేటర్లో చూడాల్సిందే. అక్షయ్ విజువల్స్ అద్భుతంగా ఇచ్చారు. సంజు ఈ చిత్రంలో హ్యాండ్సమ్ విలన్‌గా కనిపిస్తాడు. కిరోసిన్ చేసిన ఆర్యనే ఈ చిత్రానికి కూడా ఉండాలని అనుకున్నాం. మా ఈవెంట్‌కు తిరువీర్ రావడం ఆనందంగా వుంది. యాకూబ్ అద్భుతంగా డైలాగ్స్ రాశ్యా ప్రగ్యా ఈ చిత్రంలో ఎక్సలెంట్‌గా అనిపిస్తుంది. పృథ్వీ ప్రాణం పెట్టి పని చేశారు. సెప్టెంబర్ 13న మా సినిమా రాబోతుంది అందరూ చూడండని అన్నారు. నిర్మాత పృథ్వీ మాట్లాడుతూ, కళింగ సినిమాకు పనిచేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. విష్ణుశేఖర్ ఇచ్చిన ఆర్ఆర్‌తో సినిమా వేరే లెవల్‌కి వెళ్లింది. ధ్రువ ఈచిత్రానికి మెయిన్‌పిల్లర్ సెప్టెంబర్13న మా చిత్రాన్ని చూడండనిఅన్నారు. ప్రగ్యా నయన్ మాట్లాడుతూ. కళింగ రిలీజ్ కోసం చాలా ఎదురు చూస్తు న్నాం.

# అందరికీ నచ్చే మూవీ 'భలే ఉన్నాడే'

యంగ్ హీరో రాజ్‌తరుణ్ న్యూ ఏజ్ ఎంటర్ టైనర్ 'భలే ఉన్నాడే'. రవి కిరణ్ ఆర్ట్స్ బ్యానర్‌పై ఎన్‌వి కిరణ్‌కుమార్ నిర్మిస్తున్న ఈ సినిమా చిత్రానికి జె శివసాయి వర్ధన్ డైరెక్టర్. బ్లాక్ బస్టర్‌మేకర్ మారుతి ఈ చిత్రానికి ప్రజెంట్ చేస్తున్నారు. మనీషా కంద్కూర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు.ఈ చిత్రంలో సీనియర్ హీరోయిన్ అభిరామి కీలక పాత్రలో కనిపిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ టీజర్, ట్రైలర్‌సాంగ్స్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. సెప్టెంబర్ 13న ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా యాక్ట్రెస్ అభిరామి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలను పంచుకున్నారు. **మీ బిగినింగ్ నుంచి ఇప్పటి వరకు మీ జర్నీ గురించి చెప్పాలంటే?**

- రెండు పదాలతో చెప్పాలంటే హ్యాపీ యాక్సిడెంట్.నేను ఏదీ ఈప్లాన్ చేసిన రాలేదు. ఎలాంటి సినీ నేపథ్యం లేదు. అమ్మనాన్న బ్యాంక్ ఉద్యోగులు. మిడిల్‌క్లాస్ అమ్మాయిని టీవీలో యాంకర్‌గా చేశాను. తర్వాత పిల్మ్ ఆఫర్ వచ్చాయి. ఇదొక వండర్‌ఫుల్ జర్నీ. నచ్చిన వృత్తిలో వున్నాను. నేను చాలా లక్కీ. **భలే ఉన్నాడే మూవీలోకి ఎలా వచ్చారు?** మారుతికాల్ చేసి ఈ సినిమా, క్యారెక్టర్ గురించి చెప్పారు. డైరెక్టర్ శివసాయి, వర్ధన్‌కథ క్యారెక్టర్ చెప్పినప్పుడు నచ్చి ఇమిడియట్‌గా చేయాలని డిసైడయ్యాను. **మీ క్యారెక్టర్‌ఎలా వుండబోతోంది?** ఇందులో నా క్యారెక్టర్ పేరు గౌరి. తను బ్యాంక్ ఎంప్లాయ్. అమ్మానాన్న బ్యాంక్ ఉద్యోగులే కావడం ఇదిపర్సన్‌గా కనెక్ట్‌అయ్యే క్యారెక్టర్. సింగిల్ మదర్, స్ట్రాంగ్ ప్రిన్సిపల్ వున్న విమెన్ క్యారెక్టర్ నాది. మదర్‌తోపాటు ఒక సిస్టర్‌లా కనిపించేలా క్యారెక్టర్‌ని తీర్చి దిద్దారు. **డైరెక్టర్ శివసాయి వర్ధన్ గురించి?** శివసాయి వర్ధన్ ఫస్ట్‌టైం డైరెక్టర్‌లా అనిపించలేదు. తనక చాలా క్లారిటీ వుంది. క్లియర్ విజన్‌తో వుంటారు. ఎంతకావాలో ఏమి కావాలో తెలుసు. **మూవీ ప్రొడ్యూస్ గురించి?** నిర్మాతలు చాలా కంఫర్డ్‌బుల్‌గా చూసుకున్నారు. వారితో వర్క్ చేయడం మంచి ఎక్స్‌పీరియన్స్ మారుతి గ్రేట్ ప్రొడ్యూసర్, డైరెక్టర్ తనకి ఎలాంటి కథ ఎంచుకోవాలో అన్నీ తెలుసు. **యాక్టింగ్ విషయంలో రాజ్‌తరుణ్‌కి ఏమైనా సజెన్స్ ఇచ్చారా?** రాజ్ తరుణ్ గుడ్ యాక్టర్. సజెన్స్ ఏమీ ఇవ్వలేదే. తనది శారీ డ్రాపర్ క్యారె క్టర్. శారీని ఎలా ట్రై చేస్తారో కొంచెం గైడ్ చేశాను.రీ ఎంట్రీలో మహరాజ, సరిపోదా శనివారం లాంటి సూపర్‌హిట్స్ చేశారు. **'భలే ఉన్నాడే'లో మిమ్మల్ని ఆకట్టుకున్న ఎలిమెంట్స్ ఏమిటి?**

-నిజానికి నేను ఒప్పు కున్న మొదటి సినిమా ఇదే. తర్వాతే మహరాజా, సరిపోదా శనివారం వచ్చాయి. ఆ రెండు ముందుగా రిలీజ్ అయ్యాయి. నేను ఎప్పుడూ కథను చూస్తాను. భలేఉన్నాడే చేయడానికి కారణం ఇదే. కథ, క్యారెక్టర్ నచ్చితే చేస్తాను. **చెప్పవే చిరుగాలి తర్వాత తెలుగులో సినిమాలు చేయకపోవడానికి కారణం?** నేను ఆ సినిమా సమయంలో డిగ్రీ చేయడానికి యుఎస్ వెళ్లాను. ఆ సినిమా చాలా మంచి విజయం సాధించింది. నేను యూఎస్‌లోవుండడం వలన కుదరలేదు. **రీ ఎంట్రీ ఎలా జరిగింది?** పదేళ్ల క్రితం రీఎంట్రీ జరిగింది. కమల్‌హాసన్‌తో విశ్వరూపం సినిమాలో హీరోయిన్ క్యారెక్టర్‌కి డబ్బింగ్ చెప్పడానికి యూఎస్‌నుంచి వచ్చాను అప్పటి నుంచి చాలామంది క్యారెక్టర్‌కోసం అప్రోచ్ అయ్యారు. నన్ను మాత్రం సెలక్టివ్‌గా చేస్తున్నారు. **గత రెండేళ్లలో కొత్తగా చేస్తున్న సినిమాలు?** రెండు తెలుగు కథలు విన్నాను. తర్వాత వాటి గురించి చెప్తాను. ఇంట్రస్టింగ్ రోల్స్ చేయాలని వుంది. తమిళ్‌లో లీడ్‌రోల్‌లో రెండు సినిమాలు చేస్తునాఢ్నను. కమల్‌హాసన్, మణిరత్నం సినిమాని ఇటివలే నా పోర్షన్ పూర్తి చేశాను.



# 'మనుషుల్లో దేవుడు చంద్రన్న' పాట ఆవిష్కరణ

విజయవాడ నగరంలో వరద సృష్టించిన విధ్వంసంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందించిన నిరుపమాన సేవలు యావత్ దేశాన్ని ఆశ్చర్యపరిచాయి. చంద్రబాబు నాయుడు అవిరళ కృషి, అసమాన పట్టుదల చూసి ఒక స్ఫూర్తివంతమైనపాటను రచించానని గుమ్మడి గోపాల కృష్ణ తెలిపాడు. 'మనుషుల్లో దేవుడు చంద్రన్న' అన్న ఈ పాటను నిర్మాత కె. ఎస్. రామారావు ఆవిష్కరించారు. మాదాపూర్లో జరిగిన ఒక కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవిశ్రాంత యోధుడు, ప్రజల కోసం పనిచేసే నాయకుడు, విజయవాడ ప్రజల ఇక్కట్లును, కన్నీటి గాథలను స్వయంగా చూసి, వయసును కూడా మర్చిపోయి రాత్రి, పగలు సేవలు అందించారు. ఈ సేవలకు స్పందించిన గుమ్మడి గోపాలకృష్ణ రాసి, గానం చేసి స్వరపరిచిన ఈ పాట ఎంతో స్ఫూర్తిదాయకంగా వుంది అన్నారు. నిర్మాత రామారావు మాట్లాడుతూ, గుమ్మడి గోపాలకృష్ణ తయారు చేసిన ఈ పాట ఎంతో అర్థవంతంగా, సహజంగా వుంది. చంద్రబాబు నాయుడు లాంటి ముఖ్యమంత్రి మన రాష్ట్రానికి ఉండడం అదృష్టం. ఆయన సేవలతో విజయవాడ నగరం త్వరగా తేరుకుంది అని చెప్పారు. గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడంటే నాకు ఎంతో అభిమానం, ఆయన అధికారంలోకి రావాలని ప్రజలను చైతన్యపరుస్తూ ఎన్నో



పాటలను గానం చేశాను. ఇప్పుడు ముఖ్యమంత్రి అయిన తరువాత ఆయన ప్రజలకోసం నిరంతరం శ్రమిస్తూ చేస్తూన్న సేవలకు అందరికీ తెలియానే ఉద్దేశంతో 'మనుషుల్లో దేవుడు' పాటను రూపొందించానని చెప్పారు.

# 42 వేలమంది..మహా హారతి !



గణపతి బప్పా మోరియా.. ఇప్పుడు ఊరూ వాడా ఎక్కడా చూసినా వినిపించే మంత్రమే ఇది. విన్నవారిలో ఒకలాంటి ఉత్సాహం, భక్తి భావనా ఉప్పొంగుతాయి. అలాంటిది నలభై రెండు వేలమంది ఒకచోట చేరి కీర్తిస్తుంటే రాగయుక్తంగా భజనలు పాడుతోంటే..ఎలా ఉంటుంది? రోమాలు నిక్కపొడుచుకోవడం ఖాయమే కదూ! ఇందుకు వేదికైంది పుణెలోని ఓ గణపతి దేవాలయం. సాధారణంగా విఘ్నేశ్వరాలయం, లక్ష్మీగణపతి ఆలయం..కొన్నిసార్లు ప్రాంతం పేరుతో గుళ్లు ఉండటం వినే ఉంటాం. కానీ వ్యక్తి పేరుతో ఉండటం ఇక్కడ ప్రత్యేకత. ఈ గుడికి శ్రీమంత్ దగ్‌డూశేఠ్ హల్వాయీ గణపతి ఆలయమని పేరు, దీన్ని దగ్‌డూశేఠ్ హల్వాయీ, అతని భార్య లక్ష్మీబాయి నిర్మించారు. కర్ణాటకకు చెందిన వీళ్లు పుణెకి వలస వచ్చారు. మిఠాయిల తయారీలో పేరు తెచ్చుకోవడమే కాదు.. ఆర్థికంగానూ స్థిరపడ్డారు. అయితే అప్పట్లో మహారాష్ట్ర వ్యాప్తంగా ప్లేగు విజృంభించింది. దానికి ఈ దంపతుల కొడుకు బలయ్యాడు. అతని జ్ఞాపకార్థం వాళ్లు ఈ గుడిని నిర్మించారు. ఒక ట్రస్టునీ నెలకొల్పారు. ఆలయానికి వచ్చిన ఆదాయాన్ని సమాజసేవకి వనియోగిస్తుంటారు. 132 ఏళ్ల చరిత్ర ఉన్న ఈ గుడిలోకి వెళ్లి మనసులోని కోరిక బయటపెడితే తప్పక నెరవేరుతుందని భక్తుల నమ్మకం. అందుకే రోజుకి వేలకొద్దీ భక్తులు ఈ గణపయ్యను దర్శించుకుంటారు. వినాయక నవరాత్రుల్లో దేశ నాలుమూలల నుంచీ వస్తాయి. ఉదయం పూట నిర్వహించే మహా హారతికి మహిళలు పోటెత్తుతారు. అయితే ఈసారి ఆ సంఖ్య 42 వేలకు చేరింది గుడి దగ్గరుననంచి కొన్ని కిలోమీటర్లు భక్తులు బారులు తీరి మరీ భజనలు చేశారు. దీన్నో రికార్డుగానూ పరిశీలిస్తున్నారు. ఇంతమంది మహిళలు..ఎలాంటి ఇబ్బంది లేకుండా తోపులాటలకు తావ్వికుండా ప్రశాంతంగా పూజ పూర్తిచేసుకున్నారు. ఇది వారిలోని క్రమశిక్షణ, సంఘటిత శక్తికి నిదర్శనమంటున్నారంతా. □

# లక్షల మందిలో ఆరోగ్య స్పృహ కల్పిస్తూ..



ఆరోగ్యం గురించి అందరూ మాట్లాడతారు. కానీ ఆ సూత్రాల్ని నలుగురితో అనుసరింపజేసే వాళ్లు కొందరే ఉంటారు. సుభా సరాఫ్ ఇదే కోవకు చెందుతుంది. చిన్నతనంలో స్థూలకాయంతో ఎన్నో అనారోగ్యాల్ని ఎదుర్కొందామె. ఎన్నో మందులు వాడింది.. అయినా ఫలితం కనిపించలేదు. దాంతో ఒకానొక సమయంలో సాత్వికాహారాన్ని తన జీవనశైలిలో భాగం చేసుకున్న ఆమె జీవితం ఇక్కడే మలుపు తిరిగింది. తనకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించిన ఈ లైఫ్‌స్టైల్‌పై తన చుట్టూ ఉన్న వారిలో అవగాహన పెంచాలనుకుంది. ఈ ఆలోచనతోనే ఓ యూట్యూబ్ ఛానల్‌ను ప్రారంభించింది సుభా. ప్రస్తుతం 70 లక్షల వీక్షణలతో దేశంలోనే ఎక్కువ మంది ఫాలో అవుతోన్న యూట్యూబ్ ఛానల్స్‌లో ఒకటిగా ఇది గుర్తింపు పొందింది. మరి, ఈ వేదికగా లక్షలాది మందిలో ఆరోగ్య స్పృహ పెంచుతోన్న ఈ సోషల్ ఇన్‌ఫ్లుయెన్సర్ గూర్తి తెలుసుకుందాం..

**ఏడు మాత్రలు మింగేదాన్ని...** ఢిల్లీకి చెందిన సుభా చిన్నతనం నుంచి బొద్దుగా ఉండేది. ఈ అధిక బరువు రాన్రానూ స్థూలకాయంగా పరిణమించడంతో పలు ఆరోగ్య సమస్యలు ఆమె చుట్టుముట్టాయి. ఈ క్రమంలో 13 ఏళ్ల వయసులో థైరాయిడ్ బారిన పడింది. ఏళ్లు గడిచే కొద్దీ నెలసరి సమస్యలు కూడా తలెత్తడంతో ఆమెకు పిసిఓఎస్ ఉన్నట్లు వైద్యులు నిర్ధరించారు. వీటికి తోడు జుట్టు కూడా బాగా రాలిపోయేదంటోంది సుభా. అందరూ అల్పాహారంతో రోజు ప్రారంభిస్తే.. నేను మాత్రం ఏడు రకాల మాత్రలతో రోజు ప్రారంభించేదాన్ని. ఇన్నీ జీవనశైలి వ్యాధులని, చాలామందిలో ఇవి సహజమేనని డాక్టర్లు చెప్పారు. అయినా మనసులో ఏదో తెలియని భయం. బాల్యమంతా ఇలా మందులు, చికిత్సలతోనే గడిచిపోయింది. ఈ అనారోగ్యాలతో శరీరం పైనే కాదు.. మనసు పైనా ప్రతికూల ప్రభావం పడింది. నాకు కలిగే బాధను, ప్రతికూల ఆలోచనల్ని ఎవరితోనూ పంచుకోలేకపోయా.. అంటోంది హెల్త్ వారియర్.

**కాలేజ్ లైఫ్.. టర్నింగ్ పాయింట్..** ఇలా స్కూలింగ్ దశలో పలు అనారోగ్యాల్ని ఎదుర్కొన్న ఆమె.. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలని, తద్వారా ఆరోగ్య సమస్యల నుంచి బయటపడాలని అనుకుంది. కానీ అదెలాగో ఆమెకు అర్థం కాలేదు. ఈ ఆలోచనలతోనే కాలేజీలో చేరిన ఆమెకు అక్కడి మెంటర్లు పలు సూచనలు చేశారు. నీకున్న అనారోగ్యాలకు మందులు పరిష్కారం కాదు. ప్రకృతితో మమేకమవుతూనే.. సాత్వికాహారం నీ జీవనశైలిగా మార్చుకోవాలి. అప్పుడే ఫలితం ఉంటుందని మా కాలేజీలో కొందరు లెక్చరర్లు సలహాలిచ్చారు. నేను చదివింది కూడా ఆరోగ్యానికి సంబంధించిన కోర్సే కాబట్టి.. నేను నేర్చుకున్న విషయాల్నే ఆచరణలో పెట్టడం ప్రారంభించా. సాత్వికాహారం యనీ జీవనశైలిగా మార్చుకోవాలి. అప్పుడే ఫలితం ఉంటుందని మా కాలేజీలో సాత్వికాహారం అంటే సహజసిద్ధంగా పండించి తీసుకునే శాకాహారం. ఈ పద్ధతిలో పచ్చి పదార్థాలే ఎక్కువగా తీసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా ఆయా కాలాల్లో దొరికే పండ్లు, కాయగూరలు, ధాన్యాలు, పప్పులు, న డ్రైఫ్రూట్స్.. వంటివి ఆహారంలో చేర్చుకోవాలి. ఈ ఆహార పద్ధతిని క్రమం తప్పకుండా నెలల పాటు పాటించా. కేవలం నాలుగు నెలల్లోనే నా బ్లడ్ టెస్ట్ రిపోర్టులు నార్మల్‌గా వచ్చాయి. థైరాయిడ్ కూడా అదుపులోకొచ్చింది. ఏళ్ల తరబడి మందులు వాడుతున్నా అదుపులోకి రాని అనారోగ్యాలన్నీ కేవలం ఆహారం, జీవనశైలి మార్పుల వల్ల కంట్రోల్ అవడంతో ఆశ్చర్యపోయా. దాంతో సాత్వికాహారంపై మరింత ఇష్టం పెరిగింది. ఇదే నేను హెల్త్ ఎడ్యుకేటర్‌గా మారేలా ప్రోత్సహించింది. అంటోంది సుభా.

**ఇద్దరి గమ్యం ఒక్కటే! ....** సాత్వికాహారంతో తన జీవితం పూర్తి ఆరోగ్యకరంగా మారడంతో.. ఇదే జీవనశైలిని అందరితోనూ ఆచరించేలా చేయాలనుకుంది సుభా. ఈ ఆలోచనతోనే 2017లో సాత్విక్ మూవ్‌మెంట్ పేరుతో ఓ యూట్యూబ్ ఛానల్‌ను ప్రారంభించిందామె. ఈ వేదికగా సాత్వికాహారం, ఆరోగ్యానికి సంబంధించిన చిట్కాలు అందిస్తూనే.. ఆరోగ్య స్పృహ పెంచడానికి దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వర్క్‌షాప్స్ కూడా నిర్వహించేదామె. 2019లో ముంబయిలో ఓ వర్క్‌షాప్ ఏర్పాటుచేశాను. అక్కడే



హర్ష్ (హర్షవర్ధన్) నాకు పరిచయమయ్యాడు. అతడిదీ నాలాంటి కథే! తనూ గతంలో సోరియాసిస్, సైనసైటిస్.. వంటి దీర్ఘ కాలిక సమస్యల్ని ఎదుర్కొని సాత్వికాహారంతో ఈ సమస్యల నుంచి బయటపడ్డట్లు తెలుసుకున్నా. మా మనసులు కలిశాయి.. ఆశయాలూ ఒక్కటి కావడంతో పెళ్లి చేసుకోవాలనుకున్నాం. ఇక వివాహం తర్వాత ఇద్దరం కలిసి మా యూట్యూబ్ ఛానల్ ద్వారా అందరిలో ఆరోగ్యం పట్ల అవగాహన పెంచడం మొదలుపెట్టాం. మాలాంటి అనారోగ్యాలు మరెవరూ ఎదుర్కోకుండా చేయాలనే ఆ దేవుడు మమ్మల్ని ఇలా కలిపాడేమో అనిపిస్తుంటుంది. అంటోంది హెల్త్ వారియర్.

**ఇద్దరి గమ్యం ఒక్కటే....** సాత్వికాహారంతో తన జీవితం పూర్తి ఆరోగ్యకరంగా మారడంతో.. ఇవ జీవనశైలిని అందరితోనూ ఆచరించేలా చేయాలనుకుంది సుభా. ఈ ఆలోచనతోనే 2017లో సాత్విక్ మూవ్‌మెంట్ పేరుతో ఓ యూట్యూబ్ ఛానల్‌ను ప్రారంభించిందామె. ఈ వేదికగా సాత్వికాహారం, ఆరోగ్యానికి సంబంధించిన చిట్కాలు అందిస్తూనే.. ఆరోగ్య స్పృహ పెంచడానికి దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వర్క్‌షాప్స్ కూడా నిర్వహించేదామె. 2019లో ముంబయిలో ఓ వర్క్‌షాప్ ఏర్పాటుచేశాను. అక్కడే హర్ష్ (హర్షవర్ధన్) నాకు పరిచయమయ్యాడు. అతడిదీ నాలాంటి కథే! తనూ గతంలో సోరియా సిస్, సైనసైటిస్.. వంటి దీర్ఘకాలిక సమస్యల్ని ఎదుర్కొని సాత్వికాహారంతో ఈ సమస్యల నుంచి బయటపడ్డట్లు తెలుసుకున్నా. మా మనసులు కలిశాయి. ఆశయాలూ ఒక్కటి కావడంతో పెళ్లి చేసుకోవాలనుకున్నాం. ఇక వివాహం తర్వాత ఇద్దరం కలిసి మా యూట్యూబ్ ఛానల్ ద్వారా అందరిలో ఆరోగ్యం పట్ల అవగాహన పెంచడం మొదలు పెట్టాం. మాలాంటి అనారోగ్యాలు మరెవరూ ఎదుర్కోకుండా చేయాలనే ఆ దేవుడు మమ్మల్ని ఇలా కలిపాడేమో అనిపిస్తుంటుంది..అంటోంది హెల్త్ వారియర్.

**70 లక్షల వ్యూయర్‌షిప్:** ఇక పెళ్లి తర్వాత తన యూట్యూబ్ ఛానల్‌ని మరింత ముందుకు తీసుకెళ్లడం ప్రారంభించింది సుభా. ఈ క్రమంలోనే ఆరోగ్యానికి సంబంధించిన, దీర్ఘకాలిక వ్యాధుల నుంచి బయటపడేందుకు పాలించాల్సిన ఆహార నియమాలు, సాత్వికాహార పద్ధతులు, పచ్చటి ప్రకృతిలో సమయం గడపడం వల్ల కలిగే ప్రయోజనాలు, వ్యాయామాలు, యోగా, ధ్యానం వంటి అంశాలకు సంబంధించిన కంటెంట్‌ని వీడియోల రూపంలో పోస్ట్ చేస్తున్నారు సుభా హర్ష్. □

# ఆధునిక సప్తపది !



మూడు ముళ్లు.. ఏడడుగులతో ఒకనకలువుతుంది జంట. ఆ బంధం నూరేళ్లూ ఆనందంగా సాగాలంటే.. ఆ సప్తపదిలో దాగున్న సూత్రాలను తప్పక ఆచరించాల్సిందే అంటున్నారు నేటి ఫ్యామిలీ కౌన్సెలింగ్ నిపుణులు.

- లవ్ మ్యాప్ తయారు చేసుకోవాలి. ఇందులో అవతలివారి మనసుకు నచ్చిన, నచ్చని వాటి వివరాలుండాలి. పరస్పర అభిప్రాయాలున్న ఈ మ్యాప్‌ను ఇద్దరూ గౌరవించాలి.
- భాగస్వామిలో స్నేహబంధాన్ని పెంచుకోవాలి. ప్రతికూల అంశాలనేకాదు వారిలోని సానుకూలతలనూ గుర్తించాలి. దీనివల్ల చాలారకాల సమస్యలు ఆదిలోనే ఆవిరి అవుతాయి.
- దంపతులిద్దరూ తమకోసం ప్రత్యేకంగా సమయాన్ని కేటాయించుకోవాలి. అప్పుడే ఒకరికొకరు మరింత దగ్గరవుతారు.
- ఒకరి నిర్ణయాలను మరొకరు గౌరవించాలి. ప్రశంసించాలి. అది మీపట్ల మరింత గౌరవాన్ని పెంచేలా చేస్తుంది.
- కృతజ్ఞతలు చెప్పడానికీ, క్షమాపణలు అడగడానికీ వెనకాడొద్దు. అప్పుడే ఎంత పెద్ద సమస్యైనా.. ఇరువురి మధ్య ఎక్కువకాలం నిలబడదు.
- అహాన్ని విడిచిపెట్టాలి. కారణమేదైనా అలక లేదా కోపం వచ్చినపుడు బిగదీసుకుని కూర్చోవద్దు చర్చించుకుని పరిష్కరించుకుంటే మంచిది.
- పిల్లల పెంపకం, ఇంటి పనులు వంటివాటిని ఇద్దరూ సమంగా పంచుకుని చేసుకుంటే గొడవలకు ఆస్కారం ఉండదు.

అప్పుడే ఆ బంధం కలకాలం హాయిగా ఆనందంగా సాగుతుంది. □

# కురులకు బిర్యానీ ఆకు

పావు కప్పు కొబ్బరినూనెలో రెండు బిర్యానీ ఆకులు వేసి వేడి చేయండి. తరవాత దించి, గోరువెచ్చగా అయ్యాక తలంతా పట్టించి, మృదువుగా మర్దన చేయాలి. ఓ గంటయ్యాక తలస్నానం చేస్తే సరి. దీనిలోని యాంటీ ఆక్సిడెంట్లు మాడుమీద నూనెలు అతిగా విడుదలవ్వకుండా చేస్తాయి. యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు చుండ్రును దరిచేరనీయవు. దురద, యాక్నేలను తగ్గించడంతోపాటు వాటి కారణంగా వచ్చే దుర్వాసనకీ చెక్ పెడతాయి. అంతేకాదు బిర్యానీ ఆకులోని విటమిన్లు, ఎసెన్షియల్ ఆయిల్ హెయిర్ ఫాలికల్స్ మీద ప్రభావం చూపి, కురులు వేగంగా ఎదిగేలా చేస్తాయి. వర్షంలో తడిచాక జుట్టు గడ్డిలా తయారవుతుంది. షాంపూల్లోని రసాయనాలు,కాలుష్యం, హెయిర్ స్టైలింగ్ ఉత్పత్తులూ ఇందుకు కొంత కారణమే. ఈ సమస్యకీ బిర్యానీ ఆకు మంచి మందు. □



# పిల్లలు అలర్జీలకు దూరంగా..

వర్షాకాలంలో జ్వరాలతోపాటు పిల్లలకు అలర్జీల ప్రమాదం పొంచి ఉంటుంది. వాతావరణ, పరిసరాల ప్రభావం తోపాటు ఆహారం కూడా కొన్నిసార్లు అలర్జీకి దారి తీస్తుంది. దీన్ని నిరోధించకాలంటే జాగ్రత్తలేంటో తెలుసుకుందాం..

సురక్షితమైన ఆహారానికే పెద్దపీట వేయాలి. ముందుగా పిల్లలకు అలర్జీ ఏ ఆహారం తీసుకుంటున్నప్పుడు వస్తుందో గుర్తించాలి. సాధారణంగా గుడ్లు, గింజలు, పాల ఉత్పత్తులు, గోధుమలు, సోయా వంటివి అలర్జీలకు దారి తీస్తాయి. పండ్లు, కూర గాయలు, బియ్యం వంటివాటివల్ల ప్రమాదం తక్కువ ఉంటుంది. అలాగే ప్యాక్డ్ ఫుడ్స్ కొనేటప్పుడు వాటి లేబుల్స్‌ను క్షుణ్ణంగా చూసి అలర్జీకారకాల్లేని, గడువు తేదీ దాటని వాటిని పరిశీలిచుకుని మరీ ఎంచుకోవాలి. తాజాగా అప్పటికప్పుడు వండిన ఆహారాన్ని అందించాలి. ఇంట్లో తయారుచేసే కూరగాయల సూప్స్, బాగా ఉడికించిన కూరలతో భోజనం ఏర్పాటు చేయాలి. తాజా పండ్ల సలాడ్ ఇవ్వడం మంచిది.



**ప్రత్యామ్నాయాలు..** పాలవల్ల అలర్జీ సోకుతుందని గుర్తిస్తే వాటికి ప్రత్యామ్నాయంగా ప్రస్తుతం అందుబాటులో ఉన్న బాదం, ఓట్ మిల్క్‌కని అందించాలి. గుడ్డుకు బదులుగా చియా గింజలు ఇవ్వొచ్చు. పిల్లలకు కావాల్సి ప్రొటీన్లు అందుతాయి. అలాగే బీన్స్, చిక్కుళ్లు వంటివన్నీ చేర్చి విటమిన్లు, ఖనిజలవణాలనీనన కలిసేలా సమతుల ఆహారాన్నివ్వాలి. భోజనానికి సమయపాలన పాటించడం, ఆహారపు విలువలపై అవగాహన కలిగించడం మంచిది. అలాగేన నిల్వ ఉంచిన ఆహారానికి దూరంగా ఉంచడం శ్రేయస్కరం. □

# మంత్రం.. యంత్రం.. తంత్రం !

ఆధ్యాత్మికం

మంత్రం దేవతా శబ్దరూపం. దైవానుగ్రహం పొందటానికీ, ఆధ్యాత్మిక ఉన్నతికీ మంత్రాలను జరిపించటం వేదకాలం నుంచి వస్తున్న సంప్రదాయం. మంత్రాల్లో కొన్నిఉపకారం చేసేందుకు ఉద్దేశించినవి. కొన్ని విధ్వంససాధనాలుగా, ఆయుధాలుగా ఉపయోగపడేవి. అక్షరాల సంఖ్యను బట్టి మంత్రాలకు పేర్లున్నాయి. 6 అక్షరాలంటే బాల, 12 వర్ణాలుంటే కౌమారి, 15 అక్షరాల మంత్రాన్ని యౌవని, 24 అక్షరాలుంటే వృద్ధ అంటారు. అక్షరాల పరిమితి లేకుంటే అది మాలామంత్రం. మంత్రానికి రేఖారూపామైన చిహ్నం యంత్రం. ఇది దేవతను ఆవహించి ఆరాధించే కేంద్రం, ఆలంబన, బీజాక్షరాలతో కూడిన చక్రం. సరళరేఖలు, త్రిభుజాలు, బహు భుజాలు, వృత్తాలు, కోణాలతో రూపొందిన యంత్రంలో ఆయా దేవతాశక్తుల బీజాక్షరాలుంటాయి. ఇవి రాగిరేకులపై లిఖించి ఉంటాయి. ఆలయాల్లో విగ్రహాన్ని ప్రతిష్ఠించేటప్పుడు పీఠం దిగువన విధిగా యంత్రం ఉంటుంది. అందులో ఆ దేవతకు సంబంధించిన బీజాక్షరాలుంటాయి. మంత్ర, యంత్ర రెండింటి శక్తి కలిగింది విగ్రహం. ఇక ఆరాధన, ఉపాసనా ప్రక్రియ, విశేషాలను తెలియజేసేది తంత్రం. అంటే మంత్ర, యంత్ర ఉపాసనా జ్ఞానమే తంత్రం. ఒక్కమాటలో చెప్పాలంటే దేవతలూ, ప్రకృతి శక్తులను వశం చేసుకోవడానికి ఉద్దేశించిన మంత్రాలు, చక్రాలు తదితర అంశాల వివరణే తంత్రం. ఇవన్నీ శాస్త్రీయ నిరూపణలతో కూడిన పదాలు. మన మహర్షులు సాధనతో వీటిని ఆవిష్కరించారు. □



# పెరుగు మిగిలితే..



కూరల్లాగే పెరుగు మిగిలిపోయినా మరుసటి రోజు తినడానికి కొంతమంది ఇష్టపడరు. అలాంటప్పుడు దాన్ని బయటపడేయడం కాకుండా.. వంటింట్లో కొన్ని వంటకాలు, ఇతర పనుల కోసం వాడుకోవచ్చంటున్నారు నిపుణులు. తద్వారా వాటి రుచి పెరగడంతో పాటు ఆరోగ్యాన్నీ సొంతం చేసుకోవచ్చంటున్నారు. అదెలాగో తెలుసుకుందాం..

- మిగిలిపోయిన పెరుగును అలాగే తినడానికి ఇష్టపడని వారు దాన్ని పండ్ల రసాలు, స్మూతీస్ తయారీలోనూ వాడచ్చు. ఈ క్రమంలో స్మూతీస్ చేసే క్రమంలోనే బ్లెండర్‌లో పండ్లు, తేనె, కొన్ని ఐస్‌ముక్కలతో పాటు కొద్దిగా పెరుగు వేసి.. బ్లెండ్ చేస్తే దాన్ని రుచి పెరుగుతుంది.
- మాంసాహారం వండే ముందు వాటిని మ్యారినేట్ చేయడం మనకు తెలిసిందే. అయితే ఈ క్రమంలో పెరుగును కూడా కలిపితే.. మాంసం ముక్కలు మరింత మృదువుగా మారి త్వరగా ఉడుకుతాయి. అలాగే కూర రుచి కూడా పెరుగుతుంది.
- సలాడ్ గార్నిష్/డ్రెస్సింగ్ కోసం కొత్తిమీర/పుదీనాన వంటి ఆకులు, నిమ్మరసం, వెల్లుల్లి ముక్కలు, ఆలివ్ నూనె.. వంటివి వాడుతుంటాం. అయితే క్రీమీగా చిలికిన పెరుగును వాటి పైనుంచి సన్ననటి తీగలాగా పోస్తే.. సలాడ్ నోరూరిస్తుంది. తింటుంటే మధ్యమధ్యలో పుల్లపుల్లగా నోటికి తగులుతుంటుంది.
- . చిప్స్, క్రాకర్స్, కాల్చిన కాయగూర ముక్కలు, ఫ్రెంచ్ ఫ్రైస్.. వంటి వాటిని వివిధ రకాల పదార్థాలతో తయారుచేసిన డిప్పింగ్ సాస్‌లో ముంచుకొని తింటుంటాం. అయితే ఈడిప్స్ తయారీలో కొద్దిగా పెరుగును ఉపయోగిస్తే.. వాటి రుచి, చిక్కదనం పెరుగుతుంది.



- . అంతేకాదు.. పెరుగుతోనూ రుచకరమైన డిప్ తయారుచేసుకోవచ్చు. పెరుగును ఒక క్లాత్‌లో వేసి అందులోని నీటిని తీసేయాలి. ఇప్పుడు దీన్ని బాగా చిలికితే క్రీమీగా తయారవుతుంది. ఇందులో మీ రుచికి తగినట్లుగా చిల్లీ ఫ్లేక్స్, మిరియాల పొడి కలుపుకోవచ్చు. కావాలంటే సన్నగా తరిగిన ఉల్లిపాయ ముక్కలు, స్వీట్‌కార్న్.. వంటివి జత చేసుకుంటే మరింత రుచిగా ఉంటుంది.
- . మిగిలిపోయిన పెరుగుతో రైతా, మజ్జిగ చారు వంటివి తయారుచేసుకోవచ్చు. అలాగే ఈ పెరుగుకు నీళ్లు, చక్కెర, రోజ్‌వాటర్.. వంటి పదార్థాల్ని కలుపుకొని రుచికరమైన లస్సీ కూడా తయారుచేసుకోవచ్చు.



- . కేక్స్, మఫిన్స్, ప్యాన్‌కేక్స్.. వంటి బేకింగ్ వంటకాల్లో పెరుగు లేదంటే దాన్నే కాస్త చిలికి క్రీమీగా మారాక ఉపయోగించచ్చు. దీనివల్ల బేక్ చేశాక అవి మరింత మృదువుగా వస్తాయి. వాటి రుచీ ఇనుమడిస్తుంది.
- క్రీమీగా చిలికిన పెరుగును చిక్కీలు, గ్రానోలా బార్స్‌పై తీగలా గార్నిష్ చేసి తీసుకుంటే.. తియ్యతియ్యగా, పుల్లపుల్లగా రుచి భలే ఉంటుంది. ఆరోగ్యానికి ఆరోగ్యం కూడా.
- . మిగిలిపోయిన పెరుగు, పండ్ల ముక్కలు,కాస్త తేనె.. ఈ మూడింటినీ పాప్సికల్ మౌల్డ్స్‌లో వేసి కొన్ని గంటల పాటు డీప్ ఫ్రిజ్‌లో పెట్టేయండి. తద్వారా ఐస్‌క్రీమ్ తయారవుతుంది. ఇది రుచిగా ఉండడమే కాదు. ఆరోగ్యానికీ మంచిది. పిల్లలకిస్తే యమ్మీగా లాగించేస్తారు. 10. కొన్ని రకాల మసాలా వంటకాల్లో పెరుగు ఉపయోగించడం తెలిసిందే! అయితే దీంతో పాటు టీస్పూన్ వెనిగర్, కాస్త నిమ్మరసం కూడా కలిపితే..కూరకు అదనపు రుచిని జోడించచ్చు. □

# చకచకా చేసేయొచ్చు !

బరువు తగ్గడానికో.. మధుమేహంవల్లో లేదా ఇతర కారణాల మూలంగానో చపాతీలు తినేవాళ్లు ఎందరో ఉంటారు. ఇవి తినడానికి ఎంతో రుచిగా ఉంటాయి.కానీ పిండి కలపాలంటేనేకాస్త విసుగ్గా ఉంటుంది. ఆ పనిని సులువు చేసేందుకు వచ్చిందే సిలికాన్ నీడింగ్ అండ్ రోలింగ్ మ్యాట్ గిన్నెలో పిండి కలుపుతుంటే రొట్టెల పీట మీద చపాతీ చేస్తున్నప్పుడూ చేతులతోపాటు, పీటకూ పిండి అతుక్కుపోతుంటుంది. కానీ ఈ సిలికాన్ మ్యాట్ మీ దగ్గర ఉంటే ఇక అలాంటి సమస్యే ఉండదు. పిండి కలపడం, రొట్టె చేయడం కూడా చకచకా అయిపోతాయి. చాలా సౌలభ్యంగా ఉండే ఈ మ్యాట్ నచ్చితే మీరూ ఒకటి కొనుక్కోండి. పైగా దీన్నీ శుభ్రం చేయడం కూడా చాలా తేలిక. □





# ఇక నోయిడాలో అడుగుపెట్టం

## 4వ రోజూ మ్యాచ్ రద్దుతో అఫ్ఘానిస్థాన్ అసంతృప్తి






**ఢిల్లీ:** భారత్‌లోని నోయిడా స్టేడియం పరిస్థితులపై ఆఫ్గనిస్థాన్ క్రికెట్ బోర్డు అధికారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తాము ఇంకెప్పుడూ నోయిడాకు రాబోమంటూ ఆ దేశ క్రికెటర్లు స్పష్టం చేశారు. నాలుగు రోజులుగా మ్యాచ్‌లు జరగక, హోటళ్లలోనే ఉండిపోవాల్సి వచ్చిందని, చివరకు నోయిడా స్టేడియంలో న్యూజిలాండ్, తమకు మధ్య ఇక 5 రోజుల టెస్ట్ మ్యాచ్‌లు జరిగే అవకాశం కనిపించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వర్షం కారణంగా గ్రేటర్ నోయిడా వేదికగా న్యూజిలాండ్-ఆఫ్గనిస్థాన్ మధ్య జరగాల్సిన ఏకైక టెస్టు మ్యాచ్ రద్దు అయ్యే దిశగా సాగుతోంది. వర్షం కారణంగా నాలుగో రోజు గురువారం నాటి మ్యాచ్ సైతం రద్దయింది. బుధవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి నోయిడాలోని షాహీద్ విజయ్ సింగ్ పాథిక్ స్పోర్ట్స్ స్టేడియంలోని ఔట్ ఫీల్డ్ చిత్తడిగా మారింది. అంతేకాకుండా ప్రస్తుతం నోయిడాలో తేలికపాటి జల్లులు పడుతున్నాయి. మైదానం మొత్తాన్ని గ్రాండ్ స్టాఫ్ కవర్లతో కప్పి ఉంచారు. ఈ క్రమంలోనే గురువారం జరగాల్సిన నాలుగో రోజు ఆటను కూడా అంపైర్లు రద్దు చేశారు. అయితే ఆఖరి రోజైన శుక్రవారం కూడా భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ ప్రకటించింది. దీంతో టెస్ట్ మ్యాచ్ మొత్తం తుడిచిపెట్టుకుపోయే సూచనలు కన్పిస్తున్నాయి. కాగా వాస్తవానికి ఈ చారిత్రత్మక టెస్టు మ్యాచ్ ఈ నెల 9వ తేదీ నుండి ప్రారంభం కావాల్సి ఉంది. కానీ మ్యాచ్ కంటే ముందు కురిసిన కుండపోత వర్షాల వల్ల మైదానం చిత్తడిగా మారింది. గ్రేటర్ నోయిడా స్పోర్ట్స్ కాంప్లెక్స్ గ్రౌండ్‌లో వర్షంతో కురిసిన నీరు బయటకు వెళ్లేందుకు అసలు డ్రైనేజీ వ్యవస్థ, మైదానాన్ని సన్నద్ధం చేసే పరికరాలు అందుబాటులో లేదు. దీంతో మైదానం రెడీ చేసేందుకు గ్రౌండ్ స్టాఫ్ తీవ్రంగాశ్రమించారు. అయితే 9వ తేదీ రాత్రి భారీ వర్షం కురవడంతో న్యూజిలాండ్, ఆఫ్గనిస్థాన్ జట్ల మధ్య తొలి రోజు మ్యాచ్ రద్దయింది. దీన్ని అధిగమించేందుకు మర్నాడు 10వ తేదీన జరిగే మ్యాచ్‌కు మరో అర్థగంట అదనంగా సమయం ఉంటుందని అంపైర్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో 10వ తేదీన జరగాల్సిన రెండో రోజు మ్యాచ్ కోసం మైదానంలో పదుల సంఖ్యలో గ్రౌండ్ సిబ్బంది పనిచేశారు. ల్యాండ్ స్కేప్‌గడ్డి గడుల్నితెచ్చి మైదానమంతా పరిచే పనిలో పడ్డారు. ఫ్యాన్‌లు అమర్చి మైదానం ఆరేలా కృషి చేశారు. కానీ ఔట్ ఫీల్డ్ మాత్రం చిత్తడిగా ఉండటంతో ఆటగాళ్ల భద్రత దృష్ట్యా అంపైర్లు రెండో రోజు ఆటనూ రద్దు చేశారు. మూడో రోజు 11వ తేదీన కూడా తడితో మైదానం సిద్ధం కాలేదు. దీంతో మూడోరోజు కూడా టాస్ పడకుండానే రద్దయింది. అయితేఎలాగైనా మైదానాన్ని సిద్ధం చేసి నాలుగో రోజు 98 ఓవర్లు పాటు, ఆటను నిర్వహించాలని అంపైర్లు భావించారు. కానీ మళ్లీ నోయిడాలో వర్షం రావడం, మైదానం ఔట్ ఫీల్డ్ తడిగా మారడంతో 12వ తేదీ గురువారం నాడు జరగాల్సి నాలుగో రోజు ఆడను కూడా రద్దు చేశారు. దీంతో అటు ఆఫ్గన్ తోపాటు, న్యూజిలాండ్ ప్లేయర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నోయిడా గ్రౌండ్‌తో సమయం అంతా వృథా అయిందని అసహనానికి లోనయ్యారు.



## స్విమ్మింగ్‌లో తెలంగాణ యువతి వ్రితికి స్వర్ణం

**ఢిల్లీ:** జాతీయ స్విమ్మింగ్‌లో తెలంగాణ యువతి వ్రితి స్వర్ణం సాధించింది. మంగుళూరు వేదికగా జరుగుతున్న 77వ జాతీయసీనియర్ ఆక్వాటిక్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌లో రాష్ట్రయువతి స్విమ్మర్ వ్రితి పతక జోరుదిగ్విజయంగా కొనసాగుతోంది. ఈత కొలనులో తనకు తిరుగులేదని మరోసారి చాటి చెబుతూ వ్రితి సత్తాచాటింది. మహిళల 100 మీటర్ల ఫ్రీస్టయిల్ విభాగంలో వ్రితి పసిడి పతకంతో మెరిసింది. ప్రత్యర్థులకు ధీటైన పోటీనిస్తూ ముందుకు సాగిన వ్రితి 17:45:63 సెకన్ల టైమింగ్‌తో అగ్రస్థానంలో నిలిచింది. ఇకకర్నాటకు చెందినశిరిన్ 17:50:61 సెకన్లలో, ఢిల్లీకి చెందిన భవ్యసచ్‌దేవ్ 18:00:28 సెకన్ల టైమింగ్‌లో వరుసగా రజత, కాంస్య పతకాలు సాధించుకున్నారు.

## చెస్ ఒలింపియాడ్‌లో భారత్ శుభారంభం

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక చెస్ ఒలింపియాడ్‌లో భారత్ మహిళల, పురుషుల జట్లు అలవోక విజయాలతో శుభారంభం చేశాయి. హంగేరిలోని బుడాపెస్ట్‌లో ప్రారంభమైన ఈ మెగా టోర్నీలో జమైకా జట్టుతో జరిగిన తొలి రౌండ్ మ్యాచ్‌లో భారత్ మహిళల జట్టు 3.5-0.5తో గెలుపొందింది. భారత్ జట్టులోని వైశాలి 29 ఎత్తుల్లో క్లార్క్ అడానిపై, తానియా సచ్‌దేవ్ 41 ఎత్తుల్లో గాబ్రియేలా వాట్సన్‌పై, దివ్య దేశ్‌ముఖ్ 76 ఎత్తుల్లో రాచెల్ మిల్లర్‌పై విజయం సాధించగా, రెహానా బ్రౌన్‌తో జరిగిన గేమ్‌ను వంతిక అగర్వాల్ 53 ఎత్తుల్లో డ్రా గా ముగించింది. భారత్ స్టార్ ద్రోణవల్లి హారికకు ఈ మ్యాచ్‌లో విశ్రాంతి ఇచ్చారు. మరోవైపు ఈ మెగా టోర్నీలో మొరాకోతో జరిగిన పురుషుల తొలి రౌండ్ మ్యాచ్‌లో భారత్ జట్టు 4-0తో గెలుపొందింది. తొలి రౌండ్ గేముల్లో ప్రజ్ఞానంద 30 ఎత్తుల్లో మొహమ్మద్ తిసిర్‌పై, అర్జున్ 40 ఎత్తుల్లో ఎల్బియా జాక్వెన్‌పై, విదిత్ 128 ఎత్తుల్లో మెహదీ పియరీపై, హరికృష్ణ 33 ఎత్తుల్లో అనస్ మొయాద్‌పై విజయం సాధించారు. మొరాకో బలహీన ప్రత్యర్థి కావడంతో భారత్ గ్రాండ్ మాస్టర్ గుకేశ్‌కు విశ్రాంతినిచ్చింది. కాగా రెండేళ్ల క్రితం చెన్నై ఆతిధ్య మిచ్చిన చెస్ ఒలింపియాడ్‌లో భారత్ మహాళల, పురుషుల జట్టు కాంస్య పతకాలు సాధించాయి.

## ఛాంపియన్స్ ట్రోఫీలో తిరుగులేని భారత్

### నాలుగో విజయంతో సెమీస్



**ఢిల్లీ:** ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ-2024లో భారత్ హాకీ జట్టు తిరుగులేని విజయాలను నమోదు చేస్తోంది. ఇప్పటికే హ్యాట్రిక్ విజయాలతో జోరు మీదు ఉన్న భారత్, అదే ఊపుతో వరుసగా నాలుగో విజయంతో టోర్నీలో సెమీస్ బెర్తు దక్కించుకున్న తొలి జట్టుగా నిలిచింది. ఇప్పటి వరకూ జరిగిన ఈ టోర్నీలో వరుసగా మూడు మ్యాచ్‌లు నెగ్గగా, దక్షిణ కొరియాతో గురువారం జరిగిన మ్యాచ్‌లో భారత్ హాకీ జట్టు 3-1 తేడాతో విక్టరీ కొట్టింది. దీంతో టోర్నమెంట్‌లో సెమీస్‌కు చేరిన తొలి జట్టుగా భరత్ హాకీ టీమ్ ఘనత సాధించింది. టీమిండియాలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ 9వ నిముషం, 43వ నిముషంలో రెండు గోల్స్‌తో అదరగొట్టగా, అరైజీత్ సింగ్ 8వ నిముషంలో ఒక గోల్ సాధించాడు. అటు ప్రత్యర్థి దక్షిణ కొరియా జట్టు నుండి గోల్‌ను జిహున్ యాంగ్ 30వ నిముషంలో ఒక్కడే గోల్ సాధించాడు. ఇక ఈ టోర్నీలో భాగంగా ఈ నెల 14వ తేదీన హై ఓల్టేజ్ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్‌తో భారత్ తలపడనుంది.



## టీమిండియాకు ఆస్ట్రేలియా చెక్

### బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి మాస్టర్ ప్లాన్

**ఢిల్లీ:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి ఆటగాళ్ల ఎంపికపై వివిధ జట్లు కసరత్తు చేస్తున్నాయి. ఈ గవాస్కర్ ట్రోఫీకి ముందు ఆస్ట్రేలియా తన తప్పులను సరిదిద్దుకునే పనిలో పడింది. ఇందులో భాగంగా ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు టీమిండియాకు చెక్ పెట్టే దిశగా జట్టు కూర్పు చేస్తోంది. ఇప్పటి వరకూ జరిగిన మ్యాచ్‌ల్లో ఓపెనర్‌గా బరిలోకి దిగుతున్న టెస్ట్ స్పెషలిస్ట్ స్టీవ్ స్మిత్‌ను టీమిండియాతో జరగబోయే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో 4వ స్థానంలో ఆడేలా మర్పు చేసింది. వాస్తవానికి డేవిడ్ వార్నర్ రిటైర్మెంట్ తర్వాత, టెస్టుల్లో ఓపెనర్‌గా స్టీవ్ స్మిత్ రంగంలోకి దిగాడు. ఉస్మాన్ ఖవాజాతో పలు మ్యాచ్‌లలో ఓపెనర్‌గా ఆడిన స్మిత్ వాటిల్లో రాణించాడు. అయితే గత కొద్ది నెలుగా ట్రావిస్ హెడ్ ప్రతీ ఫార్మటులోనూ రాణిస్తుండటంతో, డిసెంబరులో టీమిండియాతో జరిగే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో స్మిత్ నాలుగో స్థానంలో, హెడ్ ఓపెనర్‌గాను బరిలోకి దించేందుకు ప్లాన్ చేసింది. స్టివ్ స్మిత్ ఇప్పటి వరకూ 109 టెస్టులు ఆడాడు. ఇందులో అతను 56.97 సగటుతో 9,685 పరుగులు చేశాడు. ఇక స్మిత్ ఓపెనర్‌గా 4 టెస్టులు ఆడాడు. ఈ సమయంలో అతడు 28.50 సగటుతో 171 పరుగులు చేశాడు. అలాగే బోర్డర్ గవ్కార్ ట్రోఫీలో ఉస్మాన్ ఖావాజాతో ట్రావిస్ హెడ్ ఓపెనింగ్ జోడీగా బరిలోకి దిగుతాడు. దీంతో టాప్ 4 స్థానాల్లో ఉస్మాన్ ఖవాజా, ట్రావిస్ హెడ్, మార్నస్ లబూషేన్, స్టీవ్ స్మిత్ బ్యాటింగ్ చేయనున్నారు. ఆస్ట్రేలియాకు ఇది ది బెస్ట్ టాప్ 4గా చెప్పవచ్చు. కాగా భారత్, ఆస్ట్రేలియా మధ్య బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ నవంబరు నెల నుండి ప్రారంభమవుతుంది. ఈ రెండు జట్లు 5 టెస్టు మ్యాచ్‌లు ఆడనున్నాయి. ఈ టెస్టు సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్ నవంబరులో పెర్త్‌లో జరగనుంది. చివరి మ్యాచ్ 2025 జనవరి 3వ తేదీ నుండి సిడ్నీలో జరుగుతుంది.

## పెట్రో-డీజిల్ ధరలు తగ్గే ఛాన్స్..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12:** అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు భారీగా పడిపోయాయి. కొన్ని వారాల క్రితం బ్యారెల్ చమురు ధర 80 డాలర్లకుపైగా ఉండగా, ప్రస్తుతం క్రూడాయిల్ ధర 70-72డాలర్ల స్థాయిలో ట్రేడయింది. మరికొన్ని రోజుల పాటు ఇదే పరిస్థితి కొనసాగితే భారత పౌరులకు త్వరలోనే పెట్రోల్, డీజిల్ ధరల భారం నుంచి ఊరట లభించే అవకాశం ఉంది. ఇదే విషయన్ని పెట్రోలియం శాఖ కార్యదర్శి పంకజ్ జైన్ సూచనప్రాయంగా వెల్లడించారు. అంతర్జాతీయంగా ధరలు ఇదే స్థాయిలో కొనసాగితే, ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించే అవకాశం ఉందని పేర్కొన్నారు. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధర మూడేళ్ల కనిష్టానికి చేరింది. 2021 డిసెంబర్ తర్వాత బ్యారెల్ చమురు ధర 70 డాలర్ల దిగువకు చేరింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో మందగమనం కొనసాగుతుండడమే దీనికి కారణం. క్రూడాయిల్ ధరలు తగ్గిన వేళ చమురు ఉత్పత్తిని తగ్గించాలని ఒపెక్‌ప్లస్ దేశాలు భావిస్తుండగా, ఉత్పత్తిని పెంచాలని భారత్ కోరుతోంది. మరోవైపు తక్కువ ధరకు లభిస్తున్న రష్యన్ ఆయిల్‌ను వీలైనంత ఎక్కువగా దిగుమతి చేసుకునేందుకు చమురు కంపెనీలు చూస్తున్నాయని పెట్రోలియం శాఖ కార్యదర్శి పేర్కొన్నారు. దేశంలో సార్వత్రిక ఎన్నికలకు ముందు యేడాది మార్చిలో పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలను లీటరుకు రూ.2 చొప్పున ప్రభుత్వం తగ్గించింది. జమ్ము-కశ్మీర్, హరియాణ రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర వంటి కీలక రాష్ట్రాల ఎన్నికలు కూడా ఉండడంతో మరోసారి పెట్రో ధరల కోతకు అవకాశం ఉందనది మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.




## తొలిసారి 83వేల పైకి సెన్సెక్స్..

**ముంబై, సెప్టెంబరు 12:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం సరికొత్త రికార్డులను నమోదు చేశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో సూచీలు పరుగులు పెట్టాయి. ముఖ్యంగా రిలయన్స్, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఇన్ఫోసిస్ వంటి షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. దీంతో సెన్సెక్స్ 83వేల స్థాయికి చేరింది. తర్వాత స్వల్పంగా క్షీణించింది. నిఫ్టీ కూడా 450కిపైగా పాయింట్లు లాభపడింది. ఇన్వెస్టర్ల సంపద రూ.7 లక్షల కోట్లు పెరిగి రూ.466 లక్షల కోట్లకు చేరింది. చివరికి సెన్సెక్స్ 1439.55 పాయింట్లు పెరిగి 82,962.71 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 470.45 పాయింట్లు పెరిగి 25,388.90 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.97 డాలర్లుగా ఉంది. నెస్లే ఇండియా, మినహా అన్ని షేర్లూ లాభాల్లో ముగిసాయి. ఎన్‌టిపిసి, భారతీఎయిర్‌టెల్, మహీంద్రా అండ్ మహీంద్రా, జెఎస్‌డబ్ల్యూస్టీల్, అదానీ పోర్ట్స్ వంటి షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఆగస్టు నెలకు సంబంధించి ద్రవ్యోల్బణం స్వల్పంగా 0.28శాతం మేర పెరిగింది. అయినప్పటికీ, ఫెడరల్ రిజర్వ్ 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తుందన్న అంచనాలు మరింత బలపడ్డాయి. ప్రపంచ మార్కెట్లకు ఇది పాజిటివ్‌గా మారింది. అంతర్జాతీయ విపణిలో బ్యారెల్ చమురు ధర 72 డాలర్ల వద్ద ట్రేడయింది. చైనా నుంచి డిమాండ్ తగ్గడమే దీనికి కారణం. అయితే చమురు దిగుమతులపై ఆధారపడే మన దేశానికి ఇది పాజిటివ్ అంశం కావడంతో మార్కెట్ల పెరుగుదలకు దోహదం చేసింది.




## బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ లిస్టింగ్ అదుర్స్..




**ముంబై, సెప్టెంబరు 12:** దేశంలోని అతిపెద్ద ఐపిఒల్లో ఒకటిగా వస్తున్న బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ షేర్లు అరంగేట్రానికి ముందే రికార్డులను సొంతం చేసుకుంది. ఇప్పటికే చాలా మంది పెట్టుబడిదారులు ఐపిఒల్లో షేర్ల కోసం బెట్టింగ్ వేశారు. ఈక్రమంలో ఇన్వెస్టర్లలో ఉత్కంఠ కొనసాగుతోంది. రిటైల్ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం సోమవారం ప్రారంభమైన కొద్ది గంటల్లోనే అది పూర్తైంది. ఇష్యూ తెరవకముందే కంపెనీ శుక్రవారం యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.1,758 కోట్లను సమీకరించింది. బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ ఐపిఒ కోసం ఒక్కో షేరు ధర రూ.66-70గా నిర్ణయించిన విషయం విదితమే. మొత్తం రూ.6,560 కోట్ల విలువైన ఐపిఒలో రూ.3వేల కోట్లకు ఆఫర్‌ఫర్ సేల్ కూడా ఉందని కంపెనీవెల్లడించింది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నిబంధనలకు అనుగుణంగా తాజా ఐపిఒ తీసుకురాబడింది. ప్రముఖ అప్పర్ లేయర్ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు సెప్టెంబరు 2025 నాటికి స్టాక్ ఎక్స్ఛేంజీలలో జాబిత చేయబడాలని సెంట్రల్ బ్యాంకు సూచించిన విషయం విదితమే. సెప్టెంబర్ 16న స్టాక్ మార్కెట్లలో జాబితా కానున్నాయి.

## వాణిజ్యం

### స్పామ్ కాల్స్‌పై పోరు..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12:** టెలికం యూజర్లను తీవ్రంగా వేధిస్తున్న అవాంఛిత కాల్స్, మెసేజ్‌ల సమస్యకు చెక్ పెట్టేందుకు టెలికం కంపెనీలు సిద్ధమయ్యాయి. తమ మధ్య పోటీని పక్కన పెట్టి, ఈ సమస్యకు పరిష్కారం చూపే దిశగా ముందడుగు వేశాయి. ఈ విషయంలో భారతీ ఎయిర్‌టెల్ చొరవ చూపింది. కమర్షియల్ కాల్స్ కోసం వినియోగించే కార్పొరేట్ కనెక్షన్ల వివరాలు పంచుకోవాలని, వీటిపై పర్యవేక్షణ కోసం ఏకీకృత విధానం ఉండాలని ప్రతిపాదించింది. ఈ మేరకు కంపెనీ సిఇఒ గోపాల్ విఠల్, రిలయన్స్ జియో వొడాఫోన్ ఐడియా, బిఎస్‌ఎన్‌ఎల్, టాటా టెలీ సర్వీసెస్‌కు లేఖ రాసినట్లు ఒక కథనం పేర్కొంది. రోజూ లక్షల మంది ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం చూపాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొంది. స్పామ్ కాల్స్ విషయంలో టెలికం విభాగం, ట్రాయ్ ఇటీవల కాలంలో పలు చర్యలు తీసుకుంటున్న విషయం విదితమే. ఇందులో భాగంగా స్పామ్, ఫిషింగ్ యాక్టివిటీని అడ్డుకునేందుకు పరిశ్రమ వర్గాల మధ్య సహకారం కూడా అవసరమని పేర్కొంది. ఈ నేపథ్యంలో గోపాల్ విఠల్, ఇతర టెలకం కంపెనీలకు లేఖ రాశారు. కార్పొరేట్ కనెక్షన్ల పేర్లు, యాక్టివ్ నంబర్లను నెలవారీ పంచుకోవాలని పేర్కొన్నారు. తాము అందుకు సిద్ధంగా ఉన్నామని, ఇతర కంపెనీలు కూడా కలిసి రావాలని సూచించారు. తమ ఎంటర్‌ప్రైజెస్ కస్టమర్ డేటాను పంచుకోవడం వల్ల తమ ఆదాయంపై ప్రభావం పడుతుందని ఇన్నాళ్లూ ఈ తరహా కీలక డేటాను పంచుకోవడంలో కంపెనీలు వెనకడుగు వేసేవి. స్పామ్ కాల్స్ పరిస్థితి తీవ్రరూపం దాల్చడంతో అటు వినియోగదారులకు, పరిశ్రమకు కూడా శరాఘాతంగా మారిన వేళ టెల్కోలు డేటా బదిలీకి ముందుకు రావడం శుభపరిణామం అని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. దేశంలో కమర్షియల్ సందేశాలు వెల్లువెత్తుతున్నాయి. రోజూ 150 నుంచి 170 కోట్ల సందేశాలు వినియోగదారులకు వెళుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి.నెలవారీగాచూస్తే 550కోట్ల పైమాటే.



## తగ్గిన పామాయిల్ దిగుమతులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** దేశీయంగా తగినంత స్టాక్ ఉండడం, ప్రతికూల మార్జిన్ల కారణంగా ఆగస్టులో భారతదేశ పామాయిల్ దిగుమతులు తగ్గినట్లు సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా పేర్కొంది. ప్రపంచంలోని అతిపెద్ద పామాయిల్ దిగుమతిదారు అయిన భారత్, కీలక ఉత్పత్తిదారులైన ఇండోనేషియా, మలేషియా నుంచి తక్కువ కొనుగోళ్లను జరపడంతో ఆయా దేశాల్లో అధిక స్థాయిలో నిల్వలు పేరుకుపోయాయి. మొత్తం పామాయిల్ దిగుమతులు జులై నుంచి ఆగస్టులో 26శాతం పడిపోయి 797,482 మెట్రిక్ టన్నులకు చేరుకున్నాయని ఎస్ఇఎ ఒక ప్రకటనలో తెలిపింది. ఇదే సమయంలో సోయాయిల్ దిగుమతులు 16శాతం పెరిగి 4,54,639 టన్నులకు చేరు కోగా, సన్‌ఫ్లవర్ ఆయిల్ దిగుమతులు 22.5 శాతం తగ్గి 2,84,108 టన్నులకు చేరుకున్నాయి. పామ్, సన్‌ఫ్లవర్ ఆయిల్‌ల దిగుమతులు తగ్గడం వల్ల దేశం మొత్తం ఎడిబుల్ ఆయిల్ దిగుమతులు 17శాతం తగ్గి 1.53 మిలియన్ టన్నులకు చేరుకున్నాయి. పామాయిల్ ధర సోయాయిల్‌తో పోలిస్తే ఎక్కువగా ఉండడం కారణంగా రిఫైనర్లు పామా యిల్ నుంచి సోయాయిల్‌కి మారుతు న్నారు. సెప్టెంబరులో సోయాయిల్, సన్ ఫ్లవర్ ఆయిల్‌ను తక్కువ కొనుగోలు చేయడం వల్ల ఎడిబుల్ ఆయిల్ దిగుమతులు తగ్గవచ్చని సిసిఎన్ రీసెర్చ్ మేనేజింగ్ పార్ట్‌నర్ రాజేష్ పటేల్ అంచనా వేశారు. అదే సమయంలో పామాయిల్ దిగుమతులు స్వల్పంగా 8,00,000 టన్నులకు పెరగవచ్చని అన్నారు. భారత్ ప్రధానంగా ఇండోనేషియా, మలేషియా, థాయిలాండ్ నుంచి పామాయిల్ కొనుగోలు చేస్తుంది. అర్జెంటీనా, బ్రెజిల్, రష్యా, ఉక్రెయిన్ నుంచి సోయాయిల్, సన్‌ఫ్లవర్ నూనెను దిగుమతి చేసుకుంటుంది.



## మారుతి నుంచి కొత్త సిఎన్‌జి కారు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** ప్రముఖ వాహన తయారీ కంపెనీ మారుతి సుజుకి ఇండియా మార్కెట్లోకి సిఎన్‌జి కొత్త మోడల్‌ను విడుదల చేసింది. ఇప్పటికే అందుబాటులో ఉన్న స్విఫ్ట్ వేరియంట్‌లోనే అధిక ఇంధన సామర్థ్యంతో ఎస్-సిఎన్‌జిను తీసుకొచ్చింది. దీని ప్రారంభ ధర రూ.8.19 లక్షలు. ముఖ్యంగా ఈ కారు కిలో సిఎన్‌జితో 32.85 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుందని కంపెనీ లాంచ్‌లో భాగంగా ప్రకటించింది. కొత్త లాంచ్‌తో కంపెనీ తన సెగ్మెంట్‌లో దేశీయఅత్యంత ఇంధన-సమర్థవంతమైన ప్రీమియం హ్యాచ్‌బ్యాక్‌గా తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవాలని భావిస్తోంది. కంపెనీ ఇప్పటికే దాని పోర్ట్‌ఫోలియోలో 14 సిఎన్‌జి మోడల్‌లను కలిగి ఉంది. మారుతి సుజుకి స్విఫ్ట్ పెట్రోల్‌ను విడుదల చేసిన నాలుగు నెలల తర్వాత ఈ కొత్త వేరియంట్‌ను మార్కెట్లోకి తెచ్చింది. కొత్త స్విఫ్ట్ సిఎన్‌జి 1.2-లీటర్ జెడ్-సిరీస్ డ్యూయల్ వివిటి ఇంజిన్‌ను కలిగి ఉంది. ఇది గరిష్టంగా 69.75 పిఎస్ పవర్, 101.8 ఎన్ఎం పీక్ ట్విస్టింగ్ ఫోర్స్‌ను అందిస్తుంది. కారు లోపల 7 అంగుళాల స్మార్ట్ ప్లే ప్రో ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్, వైర్‌లెస్ చార్జర్, సుజుకి కనెక్ట్ సూట్, వెనక ఏసి వెంట్‌లు, 60:40 స్ప్లిట్ రియర్ సీట్లు, భద్రత కోసం ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్ ప్లస్, హిల్ హోల్డ్ వంటి ఫీచర్లను కలిగి ఉంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.